# తెలంగాణ ఉద్యమకారుడు మోరె భాస్కర్ మృతి

ఘనంగా నివాళులర్పించిన వనమా, రేగా



3లో


# సూర్య

www.suryaa.com

18వ వసంతంలోకి...




గురువారం 5, డిసెంబర్ 2024 8 పేజీలు


# కార్మికవర్గం తిరగబడితే పాలకులు మెడలు వంచక తప్పదు



- పనిభద్రత, కనీస వేతనాల అమలు ప్రభుత్వాల బాధ్యత
- సమిష్టి ఉద్యమాలతో హక్కులు సాధించుకోవాలి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని

పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్) - పట్టణపరిధిలో రాష్ట్ర స్థాయి బిల్డింగ్ వర్కర్స్ యూనియన్, రాజకీయ సైతాంతిక శిక్షణ తరగతులు డిసెంబర్ 4-5 తేది లో జరగనున్నాయి.ఈ క్రమంలో రెండు రోజులపాటు జరిగే ప్రారంభ సభ లో ముఖ్యఅతిథిగా సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు పాల్గొని మాట్లాడుతూ పనిభద్రత, కనీస వేతనాలు అమలు చేయడం పాలకులు, యాజమాన్యాల భాద్యత అని, ఈ భాధ్యతను విస్మరించి పాలనా సాగిస్తున్నారన్నారు. కార్మిక వర్గం ఎన్నో పోరాటాలు, ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా విభజించి కార్మికుల సంక్షేమాన్ని యాజమాన్యాలకు, పారిశ్రామిక వేత్తలకు తాకట్టు పెడుతోందని విమర్శించారు. 2వ పేజీలో...



## చింతకాని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఆర్కే ఎన్నిక

732 ఓట్ల ఆదిక్యంతో గెలుపు

5లో



## మధిర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా పర్సగాని వేణు ఎన్నిక

5లో



## శారీరక, మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడతాయి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ప్రభుత్వ పాఠశాలల్లోనే క్రీడలకు ప్రాధాన్యత ఉంది
- విద్యార్థులు క్రీడల్లో రాణించాలి.. పతకాలు సాధించాలి
- బీసీ వసతి గృహ విద్యార్థుల జిల్లా స్థాయి క్రీడా పోటీల విజేతలకు బహుమతులు అందించిన కలెక్టర్



2లో

ఖమ్మం, డిసెంబర్- 4 : క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడాస్ఫూర్తితో ఆడిన వారే భవిష్యత్‌లో రాణిస్తారని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో వసతిగృహాల విద్యార్థిని, విద్యార్థులకు జిల్లా స్థాయిలో నిర్వహించిన క్రీడల్లో విజేతలకు బహుమతుల ప్రదానంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, విజేతలకు, జ్ఞాపికలు బహుమతులను ప్రదానం చేసి విద్యార్థులను అభినందించారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల జాబితాను నోటీసు బోర్డులో ప్రదర్శించాలి

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)- డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారుల జాబితాను గురువారం సాయంత్రంలోగా జిల్లాలోని అన్ని తాసిల్దార్, గ్రామపంచాయతీ కార్యాలయాల నోటీస్ బోర్డ్ లో ప్రదర్శించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తాహసిల్దారులను ఆదేశించారు. బుధవారం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులు ఎంపిక, సమగ్ర ఇంటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియపై అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తో కలిసి జిల్లాలోని ఆర్డీవోలు, జిల్లా అధికారులు తాహసిల్దారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. 2వ పేజీలో...

## టేకు చెట్లను నరికి మాయం చేస్తున్నారా..?

స్థానికుల ఆరోపణలు



లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)- మండలం లోని శ్రీరామచంద్ర ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో పర్యటనకు వచ్చిన సందర్భంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ క్రీడల అభివృద్ధికి కొన్ని ప్రత్యేక నిధులు కేటాయించడంతో అభివృద్ధి పనులలో భాగంగా కాలేజీలో ఉన్న కొన్ని చెట్లను మిషన్ తో కట్ చేయించారు.

2లో



2లో

## నూతన అక్రిడిటేషన్‌లను వెంటనే జారీ చేయండి

ఐ అండ్ పి ఆర్ కమీషనర్ కు టీయూ డబ్ల్యూ జే వినతి

# కార్మికవర్గం తిరగబడితే పాలకులు మెడలు వంచక తప్పదు

మొదటి పేజీ తరువాయి



ఆదాని, అంబానీ లాంటి పెట్టుబడిదారులకు కేంద్రంలోని మోడీ సర్కార్ ఊడిగం చేయడం మినహాఈ దేశ ప్రజలకు, కార్మికవర్గానికి చేసింది శూన్యమన్నారు. చట్టాల, హక్కుల అమలుకోసం కార్మికులు తిరగబడాలని, కార్మికవర్గం తిరగబడితే పాలకులు మేడలువంచక తప్పదన్నారు. కార్మికులు సమిష్టి ఉద్యమాలు, పోరాటాలతో తమ హక్కులను కాపాడుకోవాలని, నూతన హక్కులు సాధించుకోవాలని, కార్మికులు చైతన్యవంతులు కావాలని, వేలు ముద్ర ద్వారా లేబర్ కార్డు ఇంప్లేషన్ తొలగించాలని, పాత పద్ధతిలో నిర్మాణ కార్మికులకు కార్డులు ఇవ్వాలన్నారు. తెలంగాణ స్టేట్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) కు సంక్షేమ బోర్డులో ప్రాతినిధ్యం కల్పించాలని, ఒక శాతం ఉన్న సెస్ ను 2 శాతానికి పెంచాలని,2019వరకు ఆఫ్ లైన్ లో ఉండటంవల్ల చాలా కేసులు పెండింగ్లో ఉన్నాయని,వాటన్నిటినీ క్లియర్ చేయాలని,కార్మికుల సహాయం కోసంపెట్టుకున్న క్లైమ్ లు పరిష్కరించకుండా నెలల తరబడి పెండింగ్లో ఉన్నాయని, వీటన్నిటిని తరతగతిని పరిష్కరించి సహాయం అందించాలన్నారు. ప్రమాద వశాత్తు మరణించిన కార్మికుల కుటుంబానికి రూ 10 లక్షలు ఎక్స్గ్రేషియా ప్రకటించాలని, 60 సంవత్సరాలు దాటిన కార్మికులకు వృద్ధాప్యం పెన్షన్ రూ 3000 ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ కే సాబీర్ పాషా, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు గాన్నారపు రమేష్, ప్రధాన కార్యదర్శి మరగాని ప్రవీణ్ కుమార్, ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి సింగు నరసింహారావు, ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు కంచర్ల జమలయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి నరటి ప్రసాద్,సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబు బి కే ఎం యూ జిల్లా అధ్యక్షుడు విశంపెట్టి పూర్ణ చందర్ రావు యూనియన్ జిల్లా అధ్యక్షుడు వేల్పుల మల్లికార్జున్, వర్కింగ్ ప్రెసిడెంట్ కోరే కృష్ణ, నాయకులు అన్నారాపు వెంకటేశ్వర్లు, ఇట్టి వెంకట్రావ్, పున్నారావు, కదారి రాములు, జడి పోశం, నూనె వెంకటస్వామి, మల్లేష్, లావణ్య, గోపీ, కసర్ల రమరావు, రఘు బాబు, రమేష్, సీతారాములు, రమణయ్య, అనిల్, వినోద్, కుమార్, పాల్గొన్నారు.

# శారీరక, మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడతాయి







మొదటి పేజీ తరువాయి

అనంతరం విద్యార్థిని, విద్యార్థులతో కలెక్టర్ ముఖాముఖీ ముచ్చటించారు.. మీ అందరికీ అన్నగా చెప్పుతున్న అంటూ కలెక్టర్ మాట్లాడారు.. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు క్రీడల్లో రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలన్నారు. విద్యార్థులను పోటీ ప్రపంచంలో పోటీపడేలా ఉపాధ్యాయులు చదువుతోపాటు క్రీడల్లో రాణించేలా ప్రోత్సహించాలని సూచించారు. బాల బాలికలు ఆత్మవిశ్వాసంతో చదువు పైన శ్రద్ధ పెట్టి లక్ష్యం లో విజయం సాధించాలన్నారు. నేటి తరం విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా ముఖ్యమేనన్నారు. పాఠశాల స్థాయిలోనే బాలికలు ఖోఖో, వాలీబాల్, కబడ్డీ తదితర క్రీడల్లో రాణించడం అభినందనీయమన్నారు. క్రీడా ప్రతిభను బయటి ప్రపంచానికి పరిచయం చేసేందుకు క్రీడా పోటీలను నిర్వహించి ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. కేవలం ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మాత్రమే క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, నాకు కూడా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులంటే మక్కువ ఎక్కువని తెలిపారు. క్రీడల ప్రాముఖ్యత ఎలా ఉంటుందో తనకు తెలుసునని కలెక్టర్ అన్నారు. క్రీడలు ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. విజేతలకు పతకాలు అందజేసి, జ్ఞాపికలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, జిల్లా క్రీడలు, యువజన సర్వీసుల అధికారి సునీల్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన అక్రిడిటేషన్లను వెంటనే జారీ చేయండి



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, సూర్య (మేజర్ న్యూస్ )–** కాలపరిమితి ముగిసి రెండు సార్లు పొడిగించి ఇచ్చిన జర్నలిస్టుల అక్రిడిటేషన్స్ స్థానంలో నూతన అక్రిడిటేషన్స్ ను వెంటనే జారీ చేయాలని సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమీషనర్ హరీష్ ను తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం నాయకులు సచివాలయంలో కలిసి వినతి పత్రం ఇచ్చారు. యూనియన్ అధ్యక్షులు అల్లం నారాయణ సూచన మేరకు రాష్ట్ర కమిటీ నాయకులు కమిషనర్ ను కలిసి ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి విధిగా జారీ చేసే అక్రిడిటేషన్ కార్డుల జారీ విషయంలో గత ఆరు నెలలుగా జరుగుతున్న జాప్యాన్ని కమిషనర్ దృష్టికి ఈ సందర్భంగా తీసుకొచ్చారు. నిజానికి ఆరు మాసాల క్రితమే గతంలో జారీచేసిన కార్డుల పరిమితి ముగిసిన నేపథ్యంలో నూతన కార్డులను జారీ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని. కానీ వివిధ కారణాల రీత్యా దానిని ఇప్పటికే రెండు దఫాలుగా వాయిదా వేసి పొడిగించడం జరిగిందని వివరించారు. తద్వారా ప్రతి మూడు మాసాలకు ఒకసారి బస్సు పాస్ రెన్యువల్ చేసుకోవటం, కార్డులపై స్టిక్కర్ అంటించుకోవడం జర్నలిస్టులకు ఒక ప్రహసనంగా మారిందని కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ మధ్యకాలంలో 239 జీవో కు సంబంధించి, నూతన మార్గదర్శకాలను రూపొందించడానికి గాను ఒక కమిటీని వేశారు కాబట్టి. ఈ కమిటీ నివేదికను సత్వరమే ఇవ్వాలని కోరారు. సంబంధిత శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర, జిల్లాస్థాయిలో నూతన అక్రిడిటేషన్ కమిటీలను ఏర్పాటు చేయాలని, తద్వారా నూతన కార్డులను జారీచేయాలని ఐ అండ్ పి ఆర్ కమీషనర్ ను తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు సంఘంగా కోరడం జరిగింది. త్వరలోనే విధి విధానాల కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేసి నూతన కార్డులను జారీ చేస్తామని ఈ సందర్భంగా కమిషనర్ తెలిపారు.కమిషనర్ ను కలిసిన వారిలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్,ఉపాధ్యక్షులు రమేష్ హజారీ, టెంజు ప్రధాన కార్యదర్శి ఎ.రమణ కుమార్, కోశాధికారి పి. యోగానంద్, ఐ జే యు జాతీయ కార్యవర్గ సభ్యుడు అవ్వారి భాస్కర్ లు ఉన్నారు.

## దమ్మపేటలో భూమి ప్రకంపనలు

### నేలకొరిగిన పామాయిల్ చెట్టు



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) – రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం పలు జిల్లాల్లో భూమి ప్రకంపించి ప్రజలను ఆందోళనకు గురి చేసిన సంగతి తెలిసిందే కాగా బుధవారం ఉదయం ఏడు గంటల 29 నిమిషాల సమయంలో నాలుగు సెకన్ల పాటు భూమి ప్రకంపించి మండల వాసులను భయభ్రాంతులకు గురిచేసింది. ఆ సమయంలో ఏమి జరుగుతుందో తెలియని అయోమయ స్థితిలో ప్రజలు గందరగోళానికి గురయ్యారు. ఈ క్రమంలోనే మండల పరిధిలోని చలమప్పుగూడెం గ్రామ సమీపంలో ఒక పామాయిల్ తోటలో భూ ప్రకంపనకు పామాయిల్ చెట్టు నేలకొరిగి రైతుకు నష్టం కలిగించింది. గుట్టలు అంతరించిపోవడం వలన భూమి ప్రకంపనలు జరిగే అవకాశాలు అధికమవుతున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల జాబితాను నోటీసు బోర్డులో ప్రదర్శించాలి

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని రూరల్ గ్రామాలలో డేటా ఎంట్రీ ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా, రిపేర్ ప్రక్రియ పూర్తి అయిన మండలాలు, ఇంకా పూర్తి కానీ మండలాలకు సహాయం అందించాలని అన్నారు. పాల్వంచలో డేటా ఎంట్రీ పూర్తి అయిన వెంటనే ములకలపల్లి డేటా ఎంట్రీ ప్రక్రియకు సహాయం అందించాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.అనంతరం డబల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు. అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తులను నిర్దేశిత ఫార్మేట్ ద్వారా పూర్తి చేయాలని, దరఖాస్తు తో పాటు దరఖాస్తుదారుల ఫోటో, ప్రస్తుతం నివాసముంటున్న గృహం ఫోటో కూడా పొందుపరచాలన్నారు. గురువారం సాయంత్రంలోగా నిర్దేశిత ఏ, బి, సి లబ్ధిదారుల జాబితాను జిల్లాలోని అన్ని తాహసిల్దార్, గ్రామపంచాయతీ కార్యాలయాల నోటీస్ కోర్టులో ప్రదర్శించాలన్నారు. ప్రదర్శించిన జాబితాలో అభ్యంతరాలు స్వీకరించటం కోసం గ్రామసభలు నిర్వహించాలని, గ్రామ సభలు వీలైతే గ్రామపంచాయతీ కార్యాలయం పరిధిలో లేదా గ్రామాల్లోని నిరుపేద అవసాల వద్ద నిర్వహించాలని తెలిపారు. గ్రామసభలో ఎక్కడ నిర్వహించేది తాహసిల్దార్, గ్రామపంచాయతీ కార్యాలయాలు నోటీస్ బోర్డ్ లో ప్రజలకు విధంగా ప్రదర్శించాలన్నారు. గ్రామ సభలలో వచ్చిన అభ్యంతరాలపై సత్వరమే విచారణ చేపట్టి తగిన నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. జిల్లాలో అందుబాటులో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు అందించేందుకు సిద్ధం చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో ఎటువంటి సమస్యలు తలెత్తినా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

## టేకు చెట్లను నరికి మాయం చేస్తున్నారా..?

మొదటి పేజీ తరువాయి



ఇదే అదునుగా భావించిన కొందరు ఫారెస్ట్ వారి అనుమతి లేకుండా టేకు చెట్లను కూడా నరికి ముక్కలుగా కట్ చేసి గుర్తు తెలియని వాహనంలో రాత్రి సమయంలో తరలించినట్టు స్థానికులు తెలుపుతున్నారు. నరికిన చెట్ల వేర్లు(మొట్లు)కనపడకుండా చెత్తాచెదారం పోసి మోట్లపై నిప్పంటించారు. ఇదంతా చూసిన స్థానికులు ఆశ్చర్యానికి గురయ్యారు.ఈ ఘటనపై ఫారెస్ట్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పై పలు అనుమానాలకు తావిస్తోంది. నరికి ఉన్న కలపను తీసుకువెళ్లే దొంగలు అయితే మొట్లకు నిప్పు పెట్టకుండా తీసుకువెళ్లేవారు. మొట్టకు నిప్పు పెట్టి తీసుకువెళ్లడంతో ఇదంతా ఇందులో సంబంధం ఉన్నవారే కావాలనే టేకు చెట్లను నరికి మాయం చేశారని స్థానికంగా చర్చ జరుగుతుంది. ఈ ఘటనపై ఫారెస్ట్ అధికారులు, కాలేజీ యాజమాన్యం స్పందించి కాలేజీలో టేకు కలప నరికి మాయం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలనిప్రజలు కోరుకుంటున్నారు.

# ఇల్లందులో కొణిజేటి రోశయ్య వర్ధంతి వేడుకలు



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** ఆర్యవైశ్యుల ఆణిముత్యం, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,మాజీ గవర్నరు దివంగత కొణిజేటి రోశయ్య 3వ వర్ధంతి వేడుకలకలు బుధవారం ఇల్లందు పట్టణ ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. పట్టణంలోని స్థానిక 18 వ వార్డులో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య కళ్యాణమండపం (సత్రం) లో ఉదయం ఆర్యవైశ్య మహాసభ పట్టణ అధ్యక్షుడు అర్వపల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో రోశయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య గత ఐదు దశాబ్దాలకు పైగా ప్రజా జీవితంలో అనేక పదవులలో కొనసాగి ప్రజలకు ఎన్నో సేవలు అందించారన్నారు. ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా ఎంపీగా,మంత్రిగా, ముఖ్యమంత్రిగా చివరకు తమిళనాడు గవర్నర్గా బాధ్యతలు నిర్వహించారు అన్నారు. ఏ పదవిలో కొనసాగి ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా, నాలుగు పర్యాయాలు ఆర్థిక మంత్రిగా అసెంబ్లీలో 16 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన ఏకైక వ్యక్తి రోశయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి యెలుగూరి నగేష్ కుమార్, యువజన సంఘం అధ్యక్షుడు నరేంద్రుల అను,రామిడి శంకర్, బోనగిరి రమేష్, నాగరాజు, మామిడాల భాస్కర్ పాల్గొన్నారు.

# డ్యూటీలో ఉన్న పోలీస్ కానిస్టేబుల్‌ని కొట్టిన వ్యక్తికి జరిమానా

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్




**కొత్తగూడెం క్రైం, సూర్య (మేజర్‌న్యూస్) -** డ్యూటీలో ఉన్న పోలీస్ కానిస్టేబుల్ కొట్టిన వ్యక్తికి జరిమానా విధిస్తూ కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ తీర్పు చెప్పారు. 2023 జూలై 16 న కొత్తగూడెం త్రి టౌన్ కానిస్టేబుల్ కె.వేణుగోపాల్ అర్ధరాత్రి డ్యూటీలో ఉండగా కొత్తగూడెం రైల్వే స్టేషన్ దగ్గర టీఎస్ - 28-5180 మోటార్ సైకిల్ మీద టేకులపల్లికి చెందిన మాలోక్ అశోక్ రాగా ఆపి బ్రీత్ అనలైజర్‌ను పెట్టి ఊదమనగా అనగా అందుకు నిరాకరించి, కింద పడి వేసి కొట్టగా తలకు బలమైన గాయమై, కుడి చేతి చిటికెన వేలుకు ఫ్రాక్షర్ అయినది. వెంటనే కొత్తగూడెం త్రి టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ ఎమ్.సోమేశ్వర్‌కు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు అనంతరం ఛార్జిషీట్ చేశారు. కోర్టులో ఎనిమిది మంది సాక్షులను విచారించారు. మాలోతు అశోక్‌పై నేరం రుజువు కాగా 4000/- రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్‌ను పిడివిడి లక్ష్మి నిర్వహించగా, కొత్తగూడెం కోర్టు లైజాన్ ఆఫీసర్ ఎస్.కె.ఘని (కోర్టు డ్యూటీ ఆఫీసర్) పిసి బి.రవిలు సహకరించారు.ద

# తెలంగాణ ఉద్యమకారుడు మోరె భాస్కర్ మృతి

### ఘనంగా నివాళులర్పించిన వనమా, రేగా





**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) -** తెలంగాణ ఉద్యమకారుడు మోరె భాస్కర్ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, గ్రంథాల మాజీ కమిటీ చైర్మన్ దిండిగల రాజేందర్‌లు వారి స్వగృహానికి వెళ్లి పార్థివ దేహాన్నికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మోరె భాస్కర్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్‌యాదవ్, కౌన్సిలర్ అంబుల వేణు, మాజీ ఎంపీపీ బాదావత్ శాంతి, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, మాజీ ఉర్దూ కమిటీ చైర్మన్ అన్వర్‌పాషా, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, బొందుగల శ్రీధర్, బొమ్మిడి రమాకాంత్,అహ్మద్, మసీద్, అరుణ్, గౌస్, సురేందర్, కార్యకర్తలు, మహిళా నాయకురాలు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా భట్టి నందినమ్మ పుట్టినరోజు వేడుకలు



**కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) -** తెలంగాణ రాష్ట్రంలోనే అందరూ ప్రేమగా పిలిచే అమ్మ తలైవి నందినమ్మ పుట్టినరోజు వేడుకలను కాంగ్రెస్ నాయకులు బుధవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ముత్తాబాయి మెమోరియల్, శ్రీ జ్యోతి అనాథ వృద్ధుల, వికలాంగుల ఆశ్రమం నందు అన్నదాన కార్యక్రమము, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్, పండ్లు అందచేశారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎం.ఎ.రజాక్, మైనార్టీ రాష్ట్ర పెద్దలు గౌస్, మాజీ కౌన్సిలర్ కాసుల వెంకట్, సామంతుల సత్యనారాయణ, జిల్లా నాయకులు మాదా శ్రీరాములు, కౌన్సిలర్ పల్లపు లక్ష్మణ్, మహిళా నాయకురాలు గాయత్రిలు ప్రసంగిస్తూ మల్లు భట్టి నందిని విద్యాధికులని 2007 సంవత్సరంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలందు భట్టి విక్రమార్క గెలుపుకు కీలక పాత్ర పోషించినరని పేర్కొన్నారు. ఆరోజు నుండి నేటివరకు నియోజకవర్గ, రాష్ట్ర ప్రజలందరి అభిమానాలు పొందినారని, కార్యకర్తలను తన బిడ్డల వల్లే ఆప్యాయంగా చూస్తారని కార్యకర్తకు ఏ కష్టం వచ్చినా నేనున్నాను అని చెప్పే పెద్ద మానవతావాది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సామంతుల శంకర్, ఎంఎరహిమాన్, బీరా రాము, తదితరులు పాల్గొన్నారు.

# బోడులో రోడ్డును పరిశీలించిన ఎమ్మెల్యే కోరం



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-** మండల పరిధిలోని బోడు గ్రామంలో రహదారులను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య బుధవారం పరిశీలించారు. బోడు గ్రామంలోని పోలీస్ స్టేషన్ నుంచి బోడు కొత్తగూడెం క్రాస్ రోడ్డు వరకు ఇరువైపుల డ్రైనేజ, సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టడం కోసం పరిశీలించారు. రోడ్డు పనులు త్వరగా మొదలుపెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ఎమ్మెల్యేని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, సిలివేరు చంద్రశేఖర్, పాయం రత్నం, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# మానసిక వికలాంగులకు కాస్త సమయం వెచ్చించి మనోధైర్యం కల్పించండి

### జమాతే ఇస్లామి హింద్. అబ్దుల్ బాసిత్



**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) -** మానసిక వికలాంగులకు కాస్త సమయం వెచ్చించి మనోధైర్యం కల్పించాలని జమాతే ఇస్లామి హింద్ రామవరం, రుద్రంపూర్ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ బాసిత్ అన్నారు. అంతర్జాతీయ మానసిక వికలాంగుల దినోత్సవం సందర్భంగా స్థానిక శ్రీనగర్ పంచాయతీ సాయినగర్ బస్తీ లో ఉన్న మానసిక వికలాంగుల పాఠశాలను సందర్శించి వారికి ఆట వస్తువులను , బిస్కెట్లు బహుమతిగా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని అవయవాలు సక్రమంగా ఉన్న మనం, మన పిల్లలు చాలా అదృష్టవంతులు అని అలాంటి వరాన్ని సద్వినియోగం చేసుకోవాలి. అలాగే మన చుట్టూ ఉన్న మానసిక వికలాంగుల సంక్షేమం కోసం కృషి చేయాలని కోరారు. పిల్లలను ప్రేమించని వారు, పెద్దలను గౌరవించని వారు దేవుని పట్ల విశ్వాసం లేని వారని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అన్నారని తెలిపారు. చిన్నారుల బాగోగులు చూసే వారు, వారి పట్ల ప్రేమ ఆప్యాయత చూపుతూ, వారి అవసరాలను తీర్చే వారంటే అల్లాహ్‌కు ఎంతో ఇష్టం అని వివరించారు. మన పిల్లలతో ఇలాంటి పాఠశాలను సందర్శించి వారిని మనోధైర్యం కల్పించడానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎంతో ఓపికగా సేవ చేస్తున్న నిర్వాహకులు గౌతమిని అభినందించారు. మనసున్న మారాజులు ఈ పాఠశాలకు తమవంతు సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు అబ్దుల్ రహీం, లాయఖలి భక్ష్, జావిద్, రియాజ్, పాఠశాల నిర్వాహకులు గౌతమి, సల్మా, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గోదావరి పరివాహక ప్రాంతాల్లో వణి కిపోయిన జనం



**భద్రాచలం సూర్య( మేజర్ న్యూస్)-** భద్రాచలంలో పదేళ్లలో రెండవసారి భూకంపం రావడం గమనార్హం. బుధవారం ఉదయం 7.27 నిమిషాలకు దాదాపు మూడు సెకండ్ల పాటు భూమి కంపించిన విషయం తెలిసిందే. స్థానికంగా భూకంపం తీవ్ర చర్చనీయాంశం అయింది. కొందరు తాము తూగినట్లు, ఇంట్లో సామాన్లు కదిలినట్లు తాము చూసిన విషయం తెలుపుతున్నారు. కొంతమంది ఇళ్లలోంచి బయటకు వచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి. సీసీ కెమెరాలు సైతం ఊగటంతో... భూకంపం విషయం ప్రత్యక్షంగా వెలుగు చూసింది. బహుశా 2017 లో కూడా రాత్రి 10 గంటల సమయంలో భూకంపం సంభవించిన విషయం విధితమే. అప్పుడు కూడా భూమి స్వల్పంగా కంపించింది. ఏదేమైనా భూకంపాలు ...ఈ ప్రాంతాన్ని కలవరానికి గురిచేస్తున్నాయి. గోదావరి పరివాక ప్రాంతాల్లో జనం వణికిపోతున్నారు.. రాష్ట్రవ్యాప్తంగా భూకంప ప్రకంపనలు జరిగిన నేపథ్యంలో గోదావరి పరివాహక ప్రాంతాల్లో జనాలు బొబ్బలెత్తిపోయారు. కొత్తగూడెం జిల్లాతో పాటు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో కూడ భూమి ప్రకంపనలు కలకలం రేపగా ఇండ్లలో నుండి ప్రజలు రోడ్ల మీదకి పరుగులు తీశారు. భద్రాచలంలో కూడా బుధవారం ఉదయం ఏడు గంటల సమయంలో 2 నుండి 3 నిమిషాల వరకు భూమి కనిపించడ న్ని పట్టణ ప్రజలు ఎవరి ఇండ్లలో వారు చూడడంతో భవిష్యత్తులో ఏ గోదావరి పరివాహక ప్రాంతాల్లో బలంగా వస్తుందని చెప్పుకుంటున్నారు.ఈ నేపథ్యంలో పట్టణ ప్రజలు ఫోన్ల ద్వారా చర్చించుకున్నారు భూప్రాంకంపనలు కలకలం సృష్టించడంతో ఖమ్మం భద్రాద్రి, మణుగూరు భూపాలపల్లి గోదావరి పరివాహక ప్రాంతాలలో గల గ్రామాలలో కనిపించిందని, భవిష్యత్తులో ఏమి జరగబోతుందో అంటూ చర్చించుకుంటున్న నెలకొన్నాయి.

# వాచ్ టవర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు





**మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్)-** పట్టణ కేంద్రంలో హనుమాన్ టెంపుల్ రథం గుట్ట అర్బన్ పార్కులో ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్మించినటువంటి వాచ్ టవర్ ని శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. అనంతరం మణుగూరు సబ్ డివిజనల్ అధికారి సయ్యద్ ముక్సుద్ ఆధ్వర్యంలో అటవీశాఖ అధికారులు ఎమ్మెల్యేని శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కాలం పూర్తయిన సందర్భంగా అటవీ శాఖ వారు మణుగూరు అర్బన్ పార్క్ లో నూతనంగా నిర్మించిన వాచ్ టవర్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినందుకు తనకు చాలా సంతోషంగా ఉందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి మహిళా సోదరీమణులకు పెద్దపీట వేసిందని తెలంగాణ రాష్ట్రంలో 10 సంవత్సరాలు పరిపాలించిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ప్రజలను ఇబ్బందులకు గురి చేసారన్నారు. మరో ఏడాదిలో అద్భుతమైన అభివృద్ధి దేశం గుర్తించే విధంగా రాష్ట్రపరి పాలన ఉండబోతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు రేంజర్ ఉపేందర్ అశ్వాపురం రేంజర్ సురేష్ డిఆర్ఓ లు, సెక్షన్ ఆఫీసర్స్ , ఎఫ్ బి ఓ లు, అటవీ శాఖ సిబ్బంది మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పిరినకి నవీన్, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ముంచిన నకిలీ విత్తనాలు

### విత్తనాల షాప్ డీలర్ పై కేసు నమోదు చేయాలి..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** మండలంలో నాసిరకం విత్తనాల వ్యవహారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వానాకాలంలో వరి విత్తనాలను కొనుగోలు చేసిన రైతులు లబోదిబోమంటున్నారు. మండల పరిధిలోని రాజాపురం గ్రామానికి చెందిన నలుగురు రైతులు ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలోని విత్తనాల షాపు వద్ద 1224 రకం వరి విత్తనాలను కొనుగోలు చేసి వరి పంట వేశారు. పంట పెరుగుదలకు ఆశించిన మేరకు లేకపోవడం, అన్ని బెరుకులు ఉండటంతో నట్టేయట మునిగామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆ నలుగురు రైతులు బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ వర్షాకాలం పంట కోసం సత్తుపల్లి పట్టణంలోని గల విత్తనాల షాపు నుండి 1224 రకం విత్తనాలు కొనుగోలు చేశామని, ఆ డీలర్ మాకు ఇచ్చిన రసీదులో బ్యాచ్ నెంబర్ మార్చి ఇవ్వడం జరిగిందని పంట పండిన తర్వాత చూడగా బెరుకులు ఎక్కువగా ఉండటంతో వ్యవసాయ శాఖ అధికారులు పంటను పరిశీలన చేసి బెరుకులు ఎక్కువగా ఉంది అని తేల్చారని, ఈ సంఘటనపై డీలర్ తో తెలియపరిచిన రైతుల బాధ పట్టించుకోవట్లేదని, స్థానిక పోలీస్ స్టేషన్లో గత రెండు నెలల క్రితం ఫిర్యాదు చేసిన ఇంతవరకు పోలీస్ అధికారులు కేసు నమోదు చేయలేదన్నారు. ఆరుగాలం కష్టపడి పండించే రైతులకు ఆర్థిక నష్టమే మిగిలిందని ఇప్పటికైనా ఉన్నతాధికారులు పట్టించుకోని రైతులను మోసం చేసిన డీలర్ పై కేసు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పుచ్చకాయల సుధాకర్ రెడ్డి, చిలుకూరి లీలా కుమార్ రెడ్డి, గాదె సుధాకర్ రెడ్డి ఉన్నారు.

## ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి : బండారి ఐలయ్య



**ఇల్లందు టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్) –** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను త్వరితగతిన అమలు చేయాలనీ సిపిఐ(ఎం–ఎల్)న్యూ డెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య,ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం జాతీయ కన్వీనర్ ముక్తి సత్యం, న్యూడెమోక్రసీ ఇల్లెందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.బుధవారం ఇల్లందు మండలం మర్రిగూడెం గ్రామంలో ప్రజాసమస్యలపై ఏర్పాటుచేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు.ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు.ఇల్లు లేని వాళ్ళందరికీ పక్కాగృహాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఏడో గ్యారెంటీ ప్రజాస్వామ్యాన్ని రక్షిస్తామని చెప్తూనే మరోవైపున ప్రజా సమస్యలపై పోరాడుతున్న నాయకులను అరెస్టులను చేసి నిర్బంధాలకు గురి చేస్తున్నారని అందులో భాగంగానే పార్టీ జిల్లా కార్యదర్శి పూణేం రమేష్ ను జైల్లో నిర్బంధించారని విమర్శించారు.ప్రజా సమస్యలు పరిష్కరించకుండా అరెస్టులు,నిర్బంధాల ద్వారా ప్రజా ఉద్యమాలను అణచివేయలేరని అన్నారు. పోడుభూములకు పట్టాలివ్వాలని,సీతారామ ప్రాజెక్టు ద్వారా ఏజెన్సీ ప్రాంతాలకు సాగునీరు అందించాలని, కొమరారం,బోడు లను మండలాలుగా ప్రకటించి ఇల్లెందును రెవిన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని,ఎలాంటి షరతులు లేకుండా బ్యాంకు రుణాలను మాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలు ఐక్యంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.సిపిఐ(ఎం–ఎల్)న్యూ డెమోక్రసీ మండల నాయకులు జోగ కాంతారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం–ఎల్)న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి పొడుగు నరసింహారావు,ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి, ఏఐటీఎఫ్ రాష్ట్ర నాయకులు చింత ఉదయ్, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు ఎట్టి నరసింహారావు, పివైఎల్ జిల్లా అధ్యక్షులు చింతా నరసింహారావు, మర్రిగూడెం,పోలారం మాజీ సర్పంచ్లు చింత రజిత,వంకుడోత్ సరోజన,పార్టీ మండల నాయకులు పూణెం కోటన్న, గొగ్గెల రాజు, ఇర్ప విజయ్,భూక్య మాంగ్య తదితరులు పాల్గొన్నారు.

## యాజమాన్య నిర్లక్ష్య ఫలితమే హెడ్ ఓవర్ మెన్ మృతి



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణికి చెందిన రామగుండం ఏరియాలోని జీడీకే 7 ఎల్ఈపిలో డిసెంబర్ 3న జరిగిన యాజమాన్యనిర్లక్ష్య ఫలితంగానే హెడ్ ఓవర్ మెన్ సత్యనారాయణ మృతి చెందారని జి ఎల్ బి కే ఎస్ నాయకులు బుధవారం టేకులపల్లి లో ఆరోపించారు. ఆయన మృతికి గోదావరి లోయ బొగ్గుగని కార్మిక సంఘంసెంట్రల్ కమిటీ సంతాపాన్ని తెలిపారు .మృతి చెందిన సత్యనారయణ భార్యా,బిడ్డలకు,బంధుమిత్రులకు స్నేహితులకు యూనియన్ ప్రగాఢ సానుభూతిని జనరల్ సెక్రెటరీ జే. సీతారామ య్య, రాష్ట్ర నాయకులు యం. డి. రాసుద్దీన్ తెలిపారు.జీడిపి. 7ఎల్ ఇపి జరిగిన ప్రమాదానికి పూర్తి బాధ్యత సింగరేణి యాజమాన్యం వహించాలని డిమాండ్ చేశారు. సింగరేణి యాజమాన్యం గనుల లో రక్షణ చర్యలను, ఏమాత్రం పరిగణలోకి తీసుకోకుండా నిర్లక్ష్యం వహిస్తూ, ఉత్పత్తి దాహంతో కనీస భద్రతా చర్యలు అమలు చేయకపోవడం వల్ల, ఈ ప్రమాదం జరిగిందన్నారు . ప్రమాదానికి కారకులైన అధికారు లపై సమగ్ర విచారణలో జరిపించాలని అయన డిమాండ్ చేశారు.సత్యనారాయణ కుటుంబానికి ఉద్యోగం, తగిన నష్టపరిహారాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రమాదానికి కారకులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో సింగ రేణిలో ప్రమాదాలు జరగకుండా, కార్మికులు, అధికారుల ప్రాణాలు కోల్పోకుండా చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేశారు.

## అడవుల సంరక్షణ ధ్యేయంగా సిబ్బంది పని చేయాలి





ఫారెస్ట్ కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే

**టేకులపల్లి,సూర్య (మేజర్న్యూస్)–** టేకులపల్లి మండల కేంద్రంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రెసిడెన్షియల్ కోటర్స్ నూతన భవనాన్ని ఎమ్మెల్యే కోరం కనకయ్య, డీఎఫ్ఓ కృష్ణ గౌడ్ బుధవారంప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. జిల్లాలో అధిక విస్తీర్ణంలో పోడు భూములకు పట్టాలి ఇచ్చామన్నారు. ఉన్న అడవిని కాపాడుకోవడమే ప్రతి ఒక్కరి లక్ష్యమని , అడవులు సంరక్షణ ధ్యేయంగా అటవీ సిబ్బంది పనిచేయాలని కోరారు.అనంతరం మానవ జాతికి స్వచ్ఛమైన గాలిని, అందించే మొక్కలని, ఎమ్మెల్యే కోరం కనకయ్య,డీఎఫ్ ఓజి. కృష్ణ గౌడ్, ఎఫ్డిఓ కోటేశ్వరరావు మొక్కలు నాటి మొక్కలకు నీళ్లు పోశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్ఓ ముక్తార్ హుస్సేన్, సెక్షన్ ఆఫీసర్లు శ్రీను, పి దేవ్సింగ్, ఎం హాతీరాం, బీట్ అధికారులు ఎస్ నగేష్, డి రామ్మూర్తి, బి రామ్ సింగ్, బి పవన్ కుమార్, ఏ గాంధీ, బి లక్పతి, జి లక్ష్మణ్, బి రవి, ఎల్ గౌరమ్మ, బి శ్రీలత, సీనియర్ అసిస్టెంట్ అశోక్, కంప్యూటర్ ఆపరేటర్ బలరాం, బేస్ క్యాంప్ నరేష్, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భూక్య దళ్ సింగ్ నాయక్, ఇస్లావత్ రెడ్యా నాయక్, ఈది గణేష్, మూడ్ సంజయ్, బర్లగూడెం మాజీ సర్పంచ్ మోహన్, తేజావత్ నెహ్రు , నాకా, సతీష్, నర్సింగ్గీ సుదీప్, సర్దార్, వెంకన్న, ఇస్లావత్ రాజేందర్ గ్రామస్తులు నాయకులు పాల్గొన్నారు.

## స్వాముల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు



**దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్) –** మండల పరిధిలోని ముష్టిబండ, గ్రామంలో, మండల కేంద్రంలో బుధవారం జరిగిన అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పాల్గొని అయ్యప్ప దీక్షతో శబరిమలై వెళుతున్న స్వాముల ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వాములకు నెయ్యి పోసే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయ్యప్ప మాల ధారణ ధరించిన మాజీ సొసైటీ అధ్యక్షులు రావు జోగేశ్వరరావు, రావూరి వీరయ్య,స్వాములు కార్యక్రమానికి విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావును శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, అయ్యప్ప స్వామి దేవాలయ చైర్మన్ పసుమర్తి రామభద్రం, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 7,8 తేదీల్లో గ్రామ స్థాయి బాలబాలికలకు సిఎం కప్ ఆటల పోటీలు

### ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి

### ఆసక్తి గల క్రీడాకారులు పేర్లను నమోదు చేసుకోవాలి



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** గ్రామస్థాయి బాలబాలికలను క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో సీఎం కప్ ఆటల పోటీలు నిర్వహించబడతాయని ఎంపీడీవో దగ్గుల కరుణాకర్ రెడ్డి ఒక ప్రకటనలో వివరాలను వెల్లడించారు.గ్రామ స్థాయిలో బాలబాలికలకు, యువతీ యువకులకు ఈనెల 7,8 తేదీల్లో నిర్వహించబడతాయని, గ్రామస్థాయిలో నిర్వహించు ఆటలు బాలబాలికలకు, యువతీ యువకులకు కబడ్డీ, కోకో, వాలీబాల్, అథ్లెటిక్స్ ఆటల పోటీలు నిర్వహించబడుతయన్నారు. ప్రతి గ్రామంలోని ఆసక్తి గల క్రీడాకారులంతా సీఎం కప్ ఆటల పోటీల్లో పాల్గొని గ్రామస్థాయిలో జరుగునున్న ఆటల పోటీలు విజయవంతంగా చేయడానికి సహకరించాలని కోరారు. గ్రామస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన క్రీడాకారులను మండల స్థాయి సీఎం కప్పుకు ఎంపిక చేయబడుతుందని,మండల స్థాయి ఆటల పోటీలు ఈనెల 10,11,12 తేదీలలో జూలూరుపాడు మండలంలోని క్రికెట్ గ్రౌండ్ లో నిర్వహించబడతాయని పేర్కొన్నారు.గ్రామ స్థాయి క్రీడాకారులు తమ గ్రామంలోని పంచాయతీ కార్యదర్శి ని సంప్రదించి వారి వద్ద తమ పేర్లను నమోదు చేయించుకోవాలని సూచించారు.ప్రతి క్రీడాకారుడు తమ వెంట ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకురావాలని, చదువుతూ ఉన్న బాలబాలికలు స్టడీ సర్టిఫికేట్, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకురావాలని ఎంపీడీఓ కరుణాకర్ రెడ్డి తెలిపారు.

## బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న అకృత్యాలను ఆపాలి

### సనాతన హిందూధర్మ ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ





**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్న్యూస్) –** బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న అకృత్యాలను తక్షణమే ఆపాలని, ఇస్కాన్ సన్యాసి చిన్మయ కృష్ణదాసును జైలు నుంచి విడుదల చేయించేలా తగు చర్యలు తీసుకోవాలని భారత ప్రభుత్వానికి ఐక్యరాజ్య సమితికి విజ్ఞప్తి చేస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సనాతన హిందూధర్మ ఐక్యవేదిక ఆధ్వర్యం కోరారు. బుధవారం కొత్తగూడెం రైల్వే స్టేషన్ రామాలయం నుండి ఎంజీ రోడ్డు, గణేష్ టెంపుల్,పెద్ద బజార్ మీదుగా రైల్వే స్టేషన్ వరకు పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడి నుండి కలెక్టర్ ఆఫీస్‌కి వెళ్లి కలెక్టర్‌కి ఈ విషయమై ఒక మెమొరాండంను కలక్టరేట్ ఏఓ రమాదేవికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో సనాతన హిందూ ధర్మ ఐక్య వేదిక, ఆర్.ఎస్.ఎస్, విశ్వహిందూపరిషత్, భజరంగదళ్, వికాశతరంగని, బీజేపీ, బీసీ, బింఎస్, వైశ్య, మార్వాది నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుడు మోరె భాస్కర్ మృతి

### దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎంపీ వద్దిరాజు



**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్న్యూస్) –** మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు, కొత్తగూడెం పట్టణ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మోరె భాస్కర్ ఆకస్మిక మరణం పట్ల రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర దిగ్భ్రాంతి చెందారు. పార్లమెంట్ సమావేశాల కోసం ఢిల్లీ వెళ్లిన ఆయన భాస్కర్ మరణ వార్త తెలిసి కలత చెందారు. కొద్ది రోజుల క్రితం కొత్తగూడెంలో జరిగిన దీక్షా దివస్ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్లో భాస్కర్ పాల్గొన్న ఉద్యమ ఘట్టాలను నెమరువేసుకున్న సందర్భాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. ఉద్యమకారులకు సన్మానం సందర్భంగా భాస్కర్‌కు తాను చేసిన సన్మానం ఆఖరుది అవుతుందని అనుకోలేదని ఎంపీ రవిచంద్ర తన సంతాప ప్రకటనలో పేర్కొన్నారు. మోరె భాస్కర్ మృతికి తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ.. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని కోరుకున్నారు.

## కళా ప్రదర్శనలతో ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి

### -ఘనంగా ప్రజపాలన విజయోత్సవాలు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



ప్రజా పాలన విజయోత్సవాల సంబరాలను పెనుబల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. విజయోత్సవాల్లో భాగంగా ఖమ్మం జిల్లా కలెక్టర్ ఆదేశాలతో పెనుబల్లి మండలంలోని ముత్తగూడెం, లంక సాగర్, తుమ్మలపల్లి గ్రామాలలో జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ సాంస్కృతిక సారధి చాపలమడుగు కోటేశ్వరరావు బృందం వారు ప్రజా పాలన గురించి వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు, మహాలక్ష్మి పథకం ద్వారా రూ. 500 లకు వంట గ్యాస్, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, రైతన్నలకు క్వింటా ధాన్యానికి 500 బోనస్ ప్రకటించుట, ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి మాటా, పాట సంగీత ప్రదర్శనలతో ద్వారా ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సెక్రటరీలు గ్రామ ప్రజలు రైతులు మహిళలు, చాపలమడుగు కోటేశ్వరరావు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం మున గాల వెంకటరత్నం, బీరెల్లి రమణ, కొమ్ము రమేష్, బానోతు రవి, మేడ ముత్తయ్య పాల్గొన్నారు.

## వైరాలో దొంగల బీభత్సం





**వైరాసూర్యమేజర్ న్యూస్:-**

ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీ బ్రాహ్మణ పల్లిలో షేక్ అఫ్జల్ అనే ఉపాధ్యాయుని నివా సంలో దొంగలు ఇంటి తాళాలు పగలగొట్టి చో రీకి పాల్పడ్డారు. ఐదు లక్షల రూపాయల నగ దు మూడు తులాల బంగారం చోరీ చేసారు. ఉపాధ్యాయుడు అఫ్జల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేప ట్టారు. క్లూష్ టీం వేలిముద్రలు సేకరించారు.

## రఘునాథపాలెం మండల ప్రెసిడెంట్ (యూత్ కాంగ్రెస్)గా విజయం

### -సాధించిన భూక్యా చిన్నయ్య నాయక్

**రఘునాథ్ పాలెం సూర్య మేజర్ న్యూస్**



బుధవారం వెలువడిన యూత్ కాంగ్రెస్ అంతర్గత ఎన్నికల ఫలితాలలో 537 ఓట్ల భారీ మెజార్టీతో భూక్యా చిన్నయ్య నాయక్ రఘునాథపాలెం మండల అధ్యక్షునిగా (యూత్ కాంగ్రెస్) ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రఘునాథపాలెం మండలంలోని యువతి యువకులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు .వారు తమపై ఉంచిన నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా వారి సమస్యల పట్ల ఎల్లవేళలా తోడుంటానని హామీ ఇచ్చారు.

## మధిర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా పర్సగాని వేణు ఎన్నిక.....

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:-**



ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో మధిర నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా చింతకాని మండలం చిన్న మండవ గ్రామానికి చెందిన పర్సగాని వేణు గెలుపొందారు. బుధవారం ప్రకటించిన ఫలితాల్లో వేణు గెలుపొందాడు ఈ సందర్భంగా వేణును మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు జిల్లా కాంగ్రెస్ నాయకులు మదుపల్లి భాస్కర్ గౌడ్ కన్నెబోయిన గోపి , మండల అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్ కిసాన్ సెల్ మండలాధ్యక్షుడు కొప్పుల గోవిందరావు, పాతర్లపాడు మాజీ ఎంపీటీసీ బొర్రా ప్రసాద్ మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగార్జున, మండల మహిళా అధ్యక్షురాలు తోటకూరి ప్రగతి పలు అనుబంధ సంఘ నాయకులు ప్రత్యేకంగా అభినందించారు ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ తన మీద నమ్మకంతో మధిర నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్ష పదవికి తనను ఎంపిక చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి.భట్టి విక్రమార్క కి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని కి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్ కి కృతజ్ఞతలు తెలిపారు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు విస్తృతంగా చేపడుతానని పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బిజెపి బైక్ ర్యాలీ



**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

తెలంగాణ సర్కార్ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చినా హామీలు అమలు చేయకుండా, ఏడాది పాలన సంబరాలు చేసుకోవటం సిగ్గుచేటు అని, మాయమాటలతో కాలం గడుపుతున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు రైతులు గుణపాఠం చెప్పటానికి సిద్ధంగా ఉన్నారు అంటూ బుధవారం బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆత్కూర్ రింగ్ సెంటర్ నుండి జామలాపురం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి చిలువేరు సాంబశివరావు, జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ నాగేశ్వరావు, అధికార ప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరావు, పట్టణ అధ్యక్షులు పాపట్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం భోజనం అందించాలి

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**





వసతి గృహాల్లో చదివే విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని తహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్, ఎంపీడీవో రురావత్ రమాదేవిలు అన్నారు. బుధవారం స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశాల మేరకు వారు పరిశీలించారు. ఈ సందర ంగా వసతి గృహంలో అందుతున్న వసతుల్ని పరిశీలించారు. అందుకున్న భోజన సౌకర్యాలను గురించి విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులకు మెనూ ప్రకారం భోజనం సక్రమంగా అందేలా చూడాలని, వారి ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వసతి గృహ ప్రిన్సిపల్ పాసంగులపాటి పద్మావతికి సూచించారు. విద్యార్థినులు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. వీరి వెంట మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య, మండల గిర్ధావర్ గుగులోతు లక్ష్మణ్, సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా మల్లు నందని జన్మదిన వేడుకలు



**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

మధిర మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ రంగ హనుమంతరావు ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క జన్మదిన వేడుకలను స్థానిక ఆర్.వి కాంప్లెక్స్ వద్ద కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు కాంగ్రెస్ నాయకులు నిండమూరి వంశి, యూత్ కాంగ్రెస్ నాయకులు అద్దంకి రవి కుమార్ మొండితోక సుధాకర్ సూర్యదేవర కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## ఖమ్మం వైస్ ప్రెసిడెంట్ (యూత్ కాంగ్రెస్)గా విజయం సాధించిన

### -బాణోత్ కోటేష్ నాయక్

**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్**



డిసెంబర్ 4 ఖమ్మం జిల్లాలో ఈరోజు వెలువడిన యూత్ కాంగ్రెస్ అంతర్గత ఎన్నికల ఫలితాలలో 354 ఓట్ల భారీ మెజార్టీతో బానోత్ కోటేష్ నాయక్ ఖమ్మం వైస్ ప్రెసిడెంట్ (యూత్ కాంగ్రెస్) గా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలోని యువతి యువకులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు వారు తమపై ఉంచిన నమ్మకాన్ని ఓమ్ము చేయకుండా వారి సమస్యల పట్ల ఎల్లవేళలా తోడుంటానని హామీ ఇచ్చారు.

## చింతకాని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఆర్కే ఎన్నిక....

### -732 ఓట్ల ఆదిక్యంతో గెలుపు......

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:-**



ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో చింతకాని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పాతర్లపాడు గ్రామానికి చెందిన కంచుమర్తి రామకృష్ణ (ఆర్కే ) 732 ఓట్ల ఆదిక్యంతో గెలుపొందారు. బుధవారం ప్రకటించిన ఫలితాల్లో ఆర్కే భారీ మెజార్టీతో గెలుపొందాడు ఈ సందర్భంగా ఆర్కేను మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు జిల్లా కాంగ్రెస్ నాయకులు మదుపల్లి భాస్కర్ గౌడ్ కన్నెబోయిన గోపి , మండల అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్ కిసాన్ సెల్ మండలాధ్యక్షుడు కొప్పుల గోవిందరావు, పాతర్లపాడు మాజీ ఎంపీటీసీ బొర్రా ప్రసాద్ మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగార్జున, మండల మహిళా అధ్యక్షురాలు తోటకూరి ప్రగతి పలు అనుబంధ సంఘ నాయకులు ప్రత్యేకంగా అభినందించారు ఈ సందర్భంగా ఆర్కే మాట్లాడుతూ తన మీద నమ్మకంతో యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి తనను ఎంపిక చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి.భట్టి విక్రమార్క కి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని కి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్ కి కృతజ్ఞతలు తెలిపారు మండలంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు విస్తృతంగా చేపడుతానని పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు.

## చింతకానిలో ఘనంగా మల్లు నందిని విక్రమార్క జన్మదిన వేడుకలు



చింతకాని సూర్య మెజర్ న్యూస్:-

చింతకాని మండలం నాగుల వంచ గ్రామంలో చింతకాని మండల యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బందెల నాగార్జున ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు.అంబటి వెంకటేశ్వరరావు నివాసం నందు లో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక, విద్యుత్ శాఖ మంత్రివర్యులు గౌరవనీయులైన మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి. కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టి మల్లు నందిని విక్రమార్క కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు &ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడిపల్లి భాస్కర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్,మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు, మాజీ ఎంపిటిసిలు బొర్రా ప్రసాద్, ఓర్సు వీరభద్రం, ఆవుల నాగేశ్వరరావు, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్.కె పాషా, యూత్ కాంగ్రెస్ నాయకులు కంచిమూర్తి. రామకృష్ణ చింతకాని గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్.కె అబ్దుల్ మజీద్,నాయకులు ఆలస్యం బసవయ్య,కిలారు మనోహర్ బాబు, నాగులంచ గ్రామ శాఖ అధ్యక్షులు కంభం వీరభద్రం, ముత్తినేని వెంకటేశ్వర్లు లెనిన్ శ్రీరాముల నాగేశ్వరరావు మడిపల్లి రామ్ ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లునందిని పుట్టినరోజు వేడుకలు

ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-



మండల పరిధిలోని మీన వోలు జడ్పీహెచ్ఎస్ హై స్కూల్ లో బుధవారం వి.ఎస్.కే అధినేత, ఖమ్మం జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు వేజెండ్ల సాయి ఆధ్వర్యంలో అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క పుట్టినరోజు వేడుకలును ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి స్వీట్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మీనవోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమిరెడ్డి. సుధాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ కమిటీ చేతుల మీదుగా పరీక్ష ప్యాడ్లు, పెన్నులను అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బండా నరసింహరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ అనుమోలు. వెంకట కృష్ణారావు, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కే జానీ భాషా, మండల యూత్ నాయకులు నంద్రు బాబురావు, పిల్లి బోస్, విద్యార్థిని,విద్యార్థులు, నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వృద్ధుడికి గాయాలు...

కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)



పల్లిపాడు సెంటర్ వద్ద రోడ్ దాటుతున్న వృద్ధుడిని లారి ఢీ కొట్టడంతో రెండు కాళ్ళు విరిగిన సంఘటన బుదవారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం మం డలంలోని పల్లిపాడు గ్రామానికి చెందిన ఎస్కే.జానిమియ(68) తను జాతీయ రహదారిపై గ్రామం సెంటర్ నుండి రోడ్డు దాటుతున్న క్రమంలో ఖమ్మం నుండి వైరా వైపు వెళ్ళే లారి ఢీ కొట్టింది ఈ ప్రమాదంలో జానిమియ రెండు కాళ్ళు నుజ్జు నుజ్జు గా విరిగాయి.సంఘటన స్థలం వద్దకు వెళ్లిన పోలిస్ పోలీసులు 108 వాహనంలో హాస్పటల్ తరలించారు. జానిమియ కుమారుడు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసు లు దర్యాప్తు చేస్తున్నారు.

## శ్రీ చైతన్య ఒలంపియాడ్ విద్యార్థులచే ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన సదస్సు








సూర్య ప్రతినిధి ఖమ్మం

ట్రాఫిక్ ఆంక్షలు కచ్చితంగా పాటించాలని ట్రాఫిక్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ సాంబ అన్నారు.వాహనదారులు వాహనాలు నడిపే సమయంలో ట్రాఫిక్ కాంక్షను కచ్చితంగా పాటించాలని సూచించారు. బుధవారం స్థానిక మమతా హాస్పిటల్ రోడ్ నందు గల శ్రీ చైతన్య ఒలంపియాడ్ పాఠశాల విద్యార్థులచే జరిగిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు పెరుగుతున్న వాహనాల కారణంగా ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించ రాదన్నారు. సీట్ బెల్టు హెల్మెట్ లేని ప్రయాణం సురక్షితం కాదని అలా నడిపే వాహనదారుల పై చర్యలు తీసుకుంటామన్నారు. పార్కింగ్ చేసేటప్పుడు ఒకే వరుస పద్ధతి పాటించాలని ఆయన సూచించారు. మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు ఉంటాయని సరియైన ధ్రువపత్రాలు, లైసెన్స్ లేకుండా వాహనాలను నడిపినట్లయితే జరిమానా విధించడంతో పాటు వాహనాలను సీజ్ చేయడం కూడా జరుగుతుందని ఆయన వివరించారు.ట్రాఫిక్ నియమాలను గురించి విద్యార్థులు వాహనదారులకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. తరువాత ర్యాలీ నిర్వహించి హెల్మెట్ లేకుండా ప్రయాణించే వాహనదారులకు గులాబీ పువ్వు ఇచ్చి ట్రాఫిక్ నిబంధనలు వివరించారు.

శ్రీ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ మల్లంపాటి శ్రీవిద్య మాట్లాడుతూ విద్యార్థులు ట్రాఫిక్ నియమాల గురించి ఇతరులకు వివరించడం సామాజిక బాధ్యత అని అన్నారు, కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్.ఐ. వెంకన్న పాఠశాల ప్రిన్సిపాల్ టి ఎల్ ఎన్ శర్మ, వైస్ ప్రిన్సిపాల్స్ రామకృష్ణారెడ్డి, ఏడుకొండలు, డీన్స్ రాజశేఖర్ రెడ్డి, కె.వి.ఆర్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల ను సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనం చేసిన తహసీల్దార్

వైరాసూర్యమేజర్ న్యూస్ః-





వైరా సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల/పాఠశాల లో బుధవారం తహసీల్దార్ కె వి శ్రీనివాసరావు తనిఖీలు నిర్వహించారు. మంగళవారం పాఠశాల ప్రిన్సిపల్, మెస్ , సరుకుల నాణ్యత తదితరాల పై సోషల్ వెల్ఫేర్ డిప్యూటి డైరెక్టర్ కస్థాల సత్యనారాయణ విచారణ జరిపారు. బుధవారం తహసీల్దార్ డిప్యూటి తహసీల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, సర్వేయ ర్ ఇతర సిబ్బంది తో వెళ్లి పాఠశాల పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు .విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థుల కోసం తయారు చేసిన భోజనాన్ని విద్యార్థుల తో కలిసి భోజనం చేసారు. బియ్యం, వంట నూనెలు, సరుకులను పరిశీలిం చారు. తరగదులను పాఠశాల పరిసరాలను కూడా పరిశీలించారు. మధ్యాహ్నం విద్యార్థులకు పెట్టే కోడి గ్రుడ్లను నీళ్ళలో వేసి పరిశీలించగా ఎక్కువ గ్రుడ్లు నీళ్ళలో తెలి ఉన్నాయని, అటువంటి వాటిని పక్కన బెట్టి సంబంధిత కాంట్రాక్టర్ తో మాట్లాడి సాయంత్రానికి క్వాలిటీ గ్రుడ్లు తెప్పిస్తున్నట్లు తెలిపారు. ఈ రోజు మధ్యాహ్నం గుడ్డుకు బదులు అరటి పండు పెట్టించారు. బియ్యం క్వాలిటీ లేనందున నిల్వ ఉన్న 36 బస్తాలను ఎం ఎల్ ఓ పాయింట్ కు తరలించి మంచి బియ్యం తెప్పిస్తున్నామని తహసీల్దార్ తెలిపారు. భోజనం విషయం ప్రస్తావించగా విద్యార్థులతో కలిసి భోజనం చేశామని భోజనం బాగున్నట్లు తెలిపారు. విద్యార్థులతో మాట్లాడగా ప్రిన్సిపాల్, స్టాఫ్ మంచిగానే చూస్తారని, ప్రిన్సిపాల్ తల్లి దండ్రుల ను లెక్క చేయటం లేదనే పిర్యాదులు వస్తున్న వి కదా అన్న ప్రశ్నకు కూడా విద్యార్థులు బదులిస్తూ సుమారు 600 మంది ఉన్నారని ,పిల్లలను చూసుకునే తాపత్రయం తో ల్యాబ్ లో ఉన్నా,తరగతి గదిలో పాఠం వింటున్న సమయం లో కూడా వచ్చి పిలిచి నప్పుడు బయటకు పంపక పోతే కోపపడుతున్నారని విద్యార్థులు తెలిపినట్లు ఆయన వివరించారు. అలా క్రమశిక్షణ లేక పోతే స్కూల్ వాతావరణం దెబ్బతింటుందని కూడా విద్యార్థులే చెప్పారన్నారు. విద్యా ర్థుల హాజరు పట్టికను పరిశీలించగా 597 మందికి గాని 542 మంది హాజరు కాగా 55 మంది గైర్హాజరు అయ్యారని తెలిపారు. మెనూ కూడా పరిశీలిం చామని అన్నీ సక్రమంగానే ఉన్నాయని ,తాము సంతృప్తి చెందినట్లు తహసీల్దార్ శ్రీనివాసరావు తెలిపారు. వీరి వెంట ప్రిన్సిపాల్ దేవులపల్లి సమత డిప్యూటి వార్డెన్ లు ఉన్నారు.

## బడుగు బలహీన వర్గాల సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం

### -మండలంలో జోరుగా టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం

### -టిడిపి మండల అధ్యక్షుడు రామారావు

సింగరేణి సూర్య మేజర్ న్యూస్




సింగరేణి(కారేపల్లి డిసెంబర్4) మండలంలోని బడుగు బలహీన వర్గాల సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని టిడిపి సింగరేణి మండల అధ్యక్షుడు పోలూరి రామారావు అన్నారు.బుధవారం సింగరేణి మండల పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్ లో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాలను ఉన్నత స్థితికి తెచ్చేందుకే స్వర్గీయ ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని తెలిపారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని తెలుగు ప్రజలకు రాజకీయాల పట్ల అవగాహన కలిగించి అన్ని వర్గాలకు నేనున్నాను అని భరోసా కల్పించిన మహానుభావుడు స్వర్గీయ ఎన్టీ రామారావు అని కొనియాడారు.టిడిపి సభ్యత్వ నమోదుకు గ్రామాలలో మంచి స్పందన లభిస్తోందన్నారు.జోరుగా సభ్యత నమోదు కార్యక్రమం సాగుతోందని ఉత్సాహంగా పార్టీలో చేరేందుకు కార్యకర్తలు ముందుకు వస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దూళిపాళ్ల భాస్కరరావు,కర్నాటి సీతారాములు,వేములూరి కోటాచారి,ఆవుల అంజయ్య,మల్లెంపాటి శ్రీనివాసరావు,సాల్కి,ద్వాలి తదితరులు పాల్గొన్నారు.

# రాజీ మార్గమే రాజ మార్గం..

**-రాజీ పడడానికి అవకాశం ఉన్న అన్ని కేసులలో రాజీ పడవచ్చు...**

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ టి. రాజగోపాల్**

**-ఈ నెల 14న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి.. జిల్లా ప్రధాన న్యాయమూర్తి**

**-జిల్లా కోర్టు లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహణపై పాత్రికేయుల సమావేశం నిర్వహించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి**








**ఖమ్మం (సూర్య బ్యూరో):**
రాజీ మార్గమే రాజా మార్గమని, రాజీ పడదగ్గ కేసులలో రాజీ పడి సత్వర న్యాయం పొందాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ టి. రాజగోపాల్ అన్నారు. బుధవారం జిల్లా కోర్ట్ లోని న్యాయ సేవాధికార సంస్థ హాల్లో ఈ నెల 14న చేపట్టబోయే జాతీయ లోక్ అదాలత్ నిర్వహణపై పాత్రికేయుల సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ, లోక్ అదాలత్ లను కక్షిదారులు సద్వినియోగం చేసుకోని త్వరితగతిన కేసులను పరిష్కరించుకోవాలని అన్నారు. రాజీ మార్గంలో కక్షిదారులు లోక్ అదాలత్ లను సద్వినియోగం చేసుకొని తమ కేసులను శాంతియ ుతంగా పరిష్కరించుకోవాలన్నారు. సుప్రీంకోర్టు, రాష్ట్ర హైకోర్టు ఆదేశా ల మేరకు ఈ నెల 14న జాతీయ లోక్ అదాలత్ నిర్వ హించనున్నట్లు తెలిపారు. కేసులను రాజీతో ముగించేందుకు ఇలాంటి లోక్ అదాలత్ లు ఉపయోగ పడతాయన్నారు. ఎలాంటి ఫీజు లేకుండా న్యాయ సేవా సంస్థ సహకారంతో కేసులను పూర్తి చేసుకోవచ్చని ఆయన తెలిపారు. కేసులు రాజీ చేసుకోవడం ద్వారా అప్పీలు చేసుకోవడం ఉండదని, కోర్టు చుట్టూ తిరిగితే సమయం, డబ్బు వృధా అవుతుందని, లోక్ అదాలత్ ద్వారా కేసులను త్వరితగతిన పరిష్కరించ ుకోవాలని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. గత లోక్ అదాలత్ ద్వారా జిల్లాలో 10712 కేసులు పరిష్కరించి, రాష్ట్రంలో 7వ స్థానంలో నిలిచామన్నారు. ఇప్పటి వరకు జిల్లాలోని వివిధ కోర్టుల్లో 6277 కేసులు గుర్తించామని, ఇంకా కేసులు గుర్తించి, గత లోక్ అదాలత్ కంటే ఎక్కువ కేసుల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ నెల 14న వివిధ కోర్టుల్లో లోక్ అదాలత్ ప్రత్యేక బెంచ్ లు ఏర్పాటుచేస్తామన్నారు. క్రిమినల్ కాంపౌండ బుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంక్ రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులు, రోడ్డు ప్రమాదం, డ్రంక్ అండ్ డ్రైవ్, పెట్టి కేసులు, ఇతర రాజీపడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు.లోక్ అదాలత్ ద్వారా రాజీ మార్గంలో కేసుల పరిష్కారంతో కక్షిదారుల మధ్య సుహృద్భావ వాతావరణం తో పాటు, గ్రామాల్లో ప్రశాంతత నెలకొంటుందని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి చంద్రశేఖర రావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు నెరేళ్ల శ్రీనివాసరావు, న్యాయమూర్తులు, న్యాయవాదులు, పాల్గొన్నారు.

## పూర్తయిన డబుల్ బెడ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలి..

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-పూర్తికాని ఇండ్లకు సంబంధించి నిధుల ప్రతిపాదనలు సమర్పించాలి.. కలెక్టర్**

**-ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కార్యాచరణ చేపట్టాలి.. కలెక్టర్**

**-డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇందిరమ్మ ఇండ్ల పై అధికారులతో సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
జిల్లాలో నిర్మాణాలు, వసతులు పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో డబుల్ బెడ్ రూం ఇండ్లు, ఇందిరమ్మ ఇళ్ల పై అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 135 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తి స్థాయిలో, సౌకర్యాలతో లబ్ధిదారులకు అందజేతకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఇట్టి ఇండ్లకు గుర్తించిన అర్హుల జాబితా నుండి, దివ్యా%శీ%గులు, వృద్ధులు, ఒంటరి మహిళలు, నిరుపేద వారు ప్రాతిపదికన జాబితా ఎంపిక చేసి శనివారం లోగా అందజేయాలన్నారు. ఖమ్మం అర్బన్ లో నిర్మాణాలు పూర్తయి కేటాయింపుకు సిద్ధంగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో 4 ఇండ్లను ట్రాన్సజెండర్లకు ఇవ్వాలని కలెక్టర్ అన్నారు.నిర్మాణాలు పూర్తయి, లబ్ధిదారులకు అందజేతకు సిద్ధంగా ఉండి, అర్హుల జాబితా సిద్ధం కాని ఇండ్లు 470 ఉన్నట్లు, వీటిలో స్వీకరించిన దరఖాస్తుల విచారణ పూర్తి చేసి, జాబితాను రెండు వారాల్లో సమర్పించాలన్నారు.ఇండ్ల నిర్మాణాలు పూర్తయి, కనీస సౌకర్యాల కల్పన చేయాల్సిన ఇండ్లు జిల్లాలో 635ఉన్నట్లు, ఇట్టి వాటిలో కనీస సౌకర్యాల కల్పనకు కావాల్సిన నిధులకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు.జిల్లాలో నిర్మాణాలు పూర్తికాక, వివిధ స్థాయిల్లో ఉన్న నిర్మాణాలు పూర్తికి చర్యలు తీసుకోవాలని అన్నారు. సంబంధిత నిర్మాణదారులతో మిగులు పనులు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. పనులు గ్రౌండింగ్ అయి, పాక్షికంగా నిర్మాణాలు జరిగిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు జిల్లాలో 702 ఉన్నట్లు, వీటిని పూర్తికి నిధుల వివరాలు సమర్పించాలన్నారు.ఈ సమీక్ష లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, డిఆర్వో రాజేశ్వరి, హౌజింగ్ ఇఇ శ్రీనివాస రావు, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ గా గెలుపొందిన కష్టాల క్రాంతి కుమార్



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**
ఖమ్మం జిల్లా లెనిన్ నగర్ కు చెందిన కష్టాల క్రాంతి కుమార్ తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎలక్షన్స్ లో ఖమ్మం జిల్లా జనరల్ సెక్రెటరీ స్థానంలో అత్యధిక మెజార్టీ 5879 ఓట్లతో విజయం సాధించడం జరిగింది. తను గతంలో కాంగ్రెస్ యూత్ నాయకుడు గా పని చేశారని తెలిపారు. ఈ సందర్భంగా శ్రేయోభిలాషులు, బంధుమిత్రులు, పలువురు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

## ఫారెస్ట్ డివిజన్ మేనేజర్ కార్యాలయాన్ని ప్రారంభించిన

**– ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
తెలంగాణ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమి టెడ్ వారి డివిజన్ మేనేజర్ కార్యాలయాన్ని బుదవా రం సత్తుపల్లి నియోజ కవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించినరు.ఈ కార్యక్రమంలో జిల్లా ఫారెస్ట్ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ ,డివిజనల్ మేనేజర్ అధికారి జి.గణేష్ , డి ఎఫ్ ఓ మంజుల ,ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్,ఫారెస్ట్ అధికారులు ,కల్లూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేషనల్ అచీవ్మెంట్ సర్వే పరీక్ష

**-పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన సత్తుపల్లి ఎంఈఓ ఎన్ రాజేశ్వర్ రావు**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
రాష్ట్రంలో ప్రభుత్వ,ప్రవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యా ర్థుల అభ్యసన సామర్థ్యాలను పరిరక్షించేందుకు కేంద్ర విద్యా శాఖ బుధవారం నేషనల్ అచీవ్మెంట్ సర్వే పరీక్షను సత్తుపల్లి మండలంలో నిర్వహించింది. ఈ ఎన్ ఏ ఎస్ పరీక్ష జరుగుతున్న పరీక్షా కేంద్రాలను టాలెంట్ స్కూల్, వాణి విద్యాలయం, త్రివేణి స్కూల్, వి వి విద్యాలయం, జ్యోతి నిలయం, టి ఎం ఆర్ ఎస్ సత్తుపల్లి బాయ్స్ స్కూల్ ను సత్తుపల్లి ఎంఈఓ ఎన్ రాజేశ్వర్ రావు తనిఖీ చేయడం జరిగింది.లాంగ్వేజ్ లు,సాంఘిక, గణితం సబ్జెక్టులకు సంబంధించిన అంశాలపై విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించడం జరిగింది పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు మరియు అబ్జర్వర్, ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్స్ కు తగిన సలహాలు సూచనలను సత్తుపల్లి ఎంఈఓ రాజేశ్వరావు ఇవ్వడం జరిగింది.

## బంగ్లాదేశ్ హిందువుల రక్షణకై సంఘీబావ ర్యాలీ

**– పెవిలియన్ గ్రౌండ్ నుండి సర్దార్ పటేల్ స్టేడియం వరకు**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఇటీవలే బంగ్లాదేశ్ లో హిందువులపై దాడులు అత్యాచారాలు , హింసాత్మక ఘటనలు ప్రతిరోజూ జరుగుతున్నాయి . గత 50 సంవత్సరాలుగా బంగ్లాదేశ్ లో అనేక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ అన్ని మతాల ప్రజలకు సేవలందిస్తున్నఇస్కాన్ దేవాలయాలపై , హిందువులపై దారుణ మారణ కాండను చేస్తూ ఇస్కాన్ స్వామీజీని అరెస్టు చేసి జైలుకు పంపారు . బంగ్లాదేశ్ లోని హిందువులకు సంఘీభావం తెలుపుతు వారి రక్షణ కోసం , హిందూ ధర్మ రక్షణ సమితి ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన , ర్యాలీ నీ పెవిలియన్ గ్రౌండ్ నుండి సర్దార్ పటేల్ స్టేడియం వరకు నిర్వహించరు . బంగ్లాదేశ్ లోని హిందువులను రక్షించాలని ఖమ్మం లోని హిందూ సంఘాలు విజ్ఞప్తి చేయడం జరిగింది . ఇట్టి నిరసన ప్రదర్శన లో కాటేపల్లి లక్ష్మినారాయణ , బోనాల రామకృష్ణ , కీసర జయపాల్ రెడ్డి , తాంద్ర వినోద్ రావు , శీలం పాపారావు , నేరెళ్ళ శ్రీనివాస్ , సురేఖ , రాజ్యలక్ష్మి , పోతుల చంద్రశేఖర్ , సందీప్ , మోహన్ కృష్ణ మరియు ఇస్కాన్ ప్రతినిధులు , శ్రీ జీవదాసజీ వికాస తరంగిణి ప్రతినిధులు, ధార్మిక, ఆధ్యాత్మిక, భజన సంఘాలు ప్రతినిధులు, అన్ని హిందూ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు .

# ధాన్యం కొనుగోలు కేంద్రన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని





**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్) –**
కొత్తగూడెం ది ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ ద్వార నిర్వహించబడుతున్న చుంచుపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, స్థానిక శాసన సభ్యులు కూనంనేని సాంబశివరరావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడ తూ రైతులకు ప్రభుత్వం సన్నరకం ధాన్యంనకు బోనస్ ఇస్తూందని, ప్రభుత్వం రైతులకు బోనస్ ఇస్తూన్నందుకు ప్రభుత్వానికి ధన్యవాదములు తెలిపారు. కాంగ్రేస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారాంటిల హామీని అమలు పరచడం జరుగు తుందన్నారు. కాంగ్రేస్ ప్రభుత్వం అధిక శాతం నిధులను రైతుల కోసమే ఖర్చు చేస్తూందని, అధికారులు, సొసైటి సిబ్బంది రైతులకు ఇబ్బందిలేకుండా ధాన్యం కొనుగోలు నిర్వహించాలన్నారు. అనంతరం సొసైటి చైర్మన్ మండె వీరహనుమంత రావు మాట్లాడతూ రైతులకు ప్రభుత్వం సన్నరకం ధాన్యం నకు బోనస్ ఇస్తూందని, బోనస్ పోందాలంటే తప్పని సరిగా ప్రభుత్వ నింబందనలను పాటించాలని తేలియజేసారు, రైతులకు అందుబాటులో సహకార సంఘాల ద్వార ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులు ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో పాటు ప్రభుత్వం ఇచ్చే బోనస్ ను పొందాలని తెలియజేసారు. ఇప్పటికే సుజాతనగర్, పెనగడప, రేగళ్ల,చాతకొండ ధాన్యం కొనుగొలు కేంద్రాల లో ధాన్యం అమ్మిన రైతులకు సుమారు రూ 45 లక్షల ను బోనస్ రూపం లో రైతుల ఖాతలలో జమచేయటం జరిగిందన్నారు. రైతులు ధళారుల ప్రమేయం లేకుండా నేరుగా దగ్గరలోని కొనుగొలు కేంద్రాలలో ధాన్యం ను అమ్మి మద్దతు దరను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏయూ. నర్సింహరావు, చుంచుపల్లి మండల ఎంపీడీఓ అశోక్, ఎంఆర్ఓ పి కృష్ణ, చుంచుపల్లి ఏఓబి రాజేశ్వరి, సొసైటి ఉపాద్యక్షులు కూచిపూడి జగన్నాధరావు, సొసైటి డైరెక్టర్ చంద్రగిరి శ్రీనివాస్ రావు, చుంచుపల్లి మండల ఎస్ఐ ఎం రవికూమార్, ఏఈఓ ఎం మమత, మానిటరింగ్ ఆఫీసర్ జయశ్రీ, సంఘ సెక్రటరి పండ్ల సారయ్య, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎస్ కే షాబీర్ పాషా, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న చుంచుపల్లి మండల కార్యదర్శి వాసి రెడ్డి మురళి, చుంచుపల్లి మాజీ ఉప సర్పంచ్ ధర్మరాజుల శ్రీహరి, రైతులు అజ్మీర మంగిలాల్, కునుసోతు కిషన్, ధరావత్ లక్ష్మణ్, భాగం మాహేశ్వర రావు, భాగం మాధవర్ రావు, తదితర రైతులు పాల్గోన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**సుజాతనగర్,సూర్య(మేజర్ న్యూస్)–**
కొత్తగూడెం ది ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ వారి అధ్వర్యంలో నిర్వహించబడుతున్న సుజాతనగర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ బుధవారం ఆకస్మికంగా తనిఖి చేసారు. ఈ సందర్బంగా ధాన్యం కొనుగోలు కేంద్రం లో ధాన్యం ను ఆరబేట్టుకున్న రైతులతో మాట్లాడతూ ధాన్యం బాగఆరబేట్టుకుని తెమ శాతం 17 లొపు వచ్చిన తర్వాతనే తూర్పాల పట్టాలని సూచనలు చేశారు.ధాన్యం కోనుగోలు కేంద్రాలలో ధాన్యం అమ్మీ మద్దతు ధరను పొందాలని, తప్పని సరిగా నిబంధనల ప్రకారం ధాన్యం తేమ శాతం 17%లో ఉండే లా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. వరి ధాన్యం బోనస్ పై ఎటువంటి అపోహలు వద్దని బోనస్ రైతుల ఖాతలో జమ అవుతాయని తెలియజేసారు. సొసైటీ సిబ్బంది రైతులకి ఇబ్బందిలేకుండ ధాన్యం కొనుగోలు నిర్వహించాలని, ఎప్పటి లారిలను అప్పుడె ఆన్ లైన్ చేసి రైతుల ఖాతలో వెంటనే డబ్బులు జమ ఆయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో డివిస్ సిఓ రుక్మిణిదేవి, డిఎం సివిల్ సప్లైస్ యాస్ శ్రీనాధ్ బాబు, మండల వ్యవసాయ అధికరి జి నర్మద, ఎంఆర్ఓ శిరీష, ఎంపీడీఓ బి భారతి, డిటి ఉమామాహేశ్వర రావు, సినయర్ అసిస్టెంట్ తోలెం బాబు, మానిటరింగ్ అధికారి జయశ్రీ సుజాతనగర్ ఎస్ఐ మాలోతు రామాదేవి, వ్యవసాయ విస్తరణ అధీకారులు శరత్,నరసింహ, ప్రనుష, సొసైటీ సిఈఓ సారయ్య, సొసైటీ ఇంచార్జి సైదులు,శివ రైతులు నల్లగోపు పుల్లయ్య, కటికనేని సూధాకర్ రావు, వడుగు శ్రీను, భూక్య రమేష్, లావుడ్య దేవిసింగ్, షేక్ బాడె బాబు, తదితర రైతులు పాల్గొన్నారు.

# ఏ ఆర్ టి మందులు వాడి జీవన కాలాన్ని పెంచుకోవాలి









**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**
ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ఏ ఆర్ టి సెంటర్ లో తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా ప్రతి నిత్యం ఏ ఆర్ టి మందులు వాడుతూ వారి కుటుంబాన్ని చూసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న వారికి ప్రోత్సాహకాలు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ కళావతి బాయి, (జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి), డాక్టర్ పి వెంకటరమణ, అడిషనల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (ఎయిడ్స్ , లెప్రసి), ఖమ్మం, డాక్టర్ కిరణ్ కుమార్, మెడికల్ సూపరింటెండెంట్(జిల్లా ఆస్పత్రి) ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఏ ఆర్ టి మందులు క్రమం తప్పకుండా వాడుతున్న వ్యక్తులకు బహుమతులు అందించడం జరిగింది. అనంతరం డి ఎం హెచ్ ఓ డాక్టర్ బి. కళావతి బాయి మాట్లాడుతూ ఏ ఆర్ టి మందులు వాడుతున్న ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా మందులు వాడి తమ జీవన కాలాన్ని పెంచుకోవాలని తెలియజేశారు. అంతేగాక పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఐవి/ఎయిడ్స్ కి కు సంబంధించిన అవగాహన పత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేందర్, డాక్టర్ మోహన్ రావు డాక్టర్ లక్ష్మణరావు, డాక్టర్ జయ కుమార్, జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సిబ్బంది డి సత్య కుమార్, మహమూద్ అలీ, టి వీరయ్య, ఎస్ రామకృష్ణ ఏ ఆర్ టి సెంటర్ సిబ్బంది, యన్. శంకర్, ప్రెసిడెంట్ ఆశా పాజిటివ్ పీపుల్ అసోసియేషన్, సిబ్బంది జనవాణి స్వచ్ఛంద సేవా సంస్థ మేనేజర్ ఏ సుందర్, జాగృతి స్వచ్ఛంద సేవా సంస్థ మేనేజర్ కొండల్ రావు, వై ఆర్ జి కేర్ లింక్ వర్కర్స్ డిఆర్పి వి. శివయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని జన్మదిన వేడుకలు



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి కారేపల్లి డిసెంబర్4) మండలంలోని కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయంలో గౌరవనీయులు మన రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందినమ్మ జన్మదిన వేడుకలు మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజులటౌన్ ప్రెసిడెంట్ పొలగాని శ్రీను,జిల్లా వాణిజ్య ఉపాధ్యక్షుడు సురేందర్ మనియార్,మైనార్టీ సెల్ అధ్యక్షుడు తాజుద్దీన్,ఎస్సీ సెల్ అధ్యక్షుడు మేదరి టోనీ,మాజీ కో ఆప్షన్ ఎండి హనీఫ్, కిసాన్ సెల్ అధ్యక్షుడు కడియాల సుధాకర్, సొసైటీ డైరెక్టర్లు అడ్డగోడ ఐలయ్య,హిరాలాల్,మైనార్టీ సెల్ నాయకులు మజీద్ పాషా,షబ్బీర్, శంషుద్దీన్, యాకుబ్ అలీ,షఫీ మరియు చందావత్ వినోద్,ఆధర్ల రాములు, చందర్,సాయి,రంజిత్ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# నిత్య అన్నదానాన్ని ప్రారంభిస్తున్న సీఐ తిరుపతిరెడ్డి

**–సాయిబాబా ఆలయంలో అయ్యప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించిన..ఇమ్మడి తిరుపతిరావు**







**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి డిసెంబర్4) మండల కేంద్రంలోని సింగరేణి గ్రామంలో శ్రీ సాయిబాబా ఆలయంలో పీఠం గుడారం వేసి అయ్యప్ప స్వాములకు ఆతిథ్యం అందిస్తున్న గొడుగు శీను స్వామి,జంగా వెంకటేశ్వర్ల స్వామి,కెసగాని బాలకృష్ణ స్వామి,సతీష్ స్వామి, కొమురయ్య స్వామి,అయ్యప్ప మాల ధారణ స్వాములు ఆధ్వర్యంలో బుధవారం నుంచి నిత్య అన్నదానం ప్రారంభించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి సింగరేణి సిఐ తిరుపతిరెడ్డి అయ్యప్ప స్వామికి పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఇమ్మడి తిరుపతిరావు, తొగర శ్రీనివాస్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పెనుబల్లి మండలంలో భూ ప్రకంపణలు

**–భయభ్రాంతులకు గురైన స్థానికులు**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
పెనుబల్లి మండలంలో భూమి కంపించడం స్థానిక ప్రజలు గుర్తించారు. బుధవారం ఉదయం సుమారు గం 7.27 సమయంలో మండలంలోని పలు గ్రామాల్లో ఇళ్ల లోని వస్తువులు మంచాలు, పాత్రలు, ఇళ్ల గోడలు కంపించడం గుర్తించి భూకంపంగా భావించి ఇళ్లలో నుండి బయటికి వచ్చారు. భూకంపం వచ్చిందని గ్రహించడంతో మండల ప్రజలు భయభ్రాంతులకు గురైయ్యారు. మండలపాడు, మర్లకుంట, విఎం బంజర్, పెనుబల్లి, ఇతర గ్రామాల్లో భూ ప్రకంపనలు గుర్తించి భూకంపం గురించి తమ అనుభవాలను చేర్చించుకున్నారు. అతి సూక్ష్మ కాలంలో అతి స్వల్ప భూకంపం సంబవించడంతో ఎటువంటి హనీ జరగక పోవడంతో పెనుబల్లి మండల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

సూర్య www.suryaa.com

గురువారం 05 డిసెంబర్ 2024

# ఘనంగా మల్లు నందిని జన్మదిన వేడుకలు

**– ప్రస్తుత తరానికి నందినమ్మ స్ఫూర్తిదాయక నాయకురాలు**





**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**
తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు మల్లు నందిని పుట్టినరోజు సందర్భంగా బుధవారం మండల కేంద్రమైన బోనకల్ తో పాటు పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. టిపిసిసి సభ్యులుపైడిపల్లి కిషోర్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాలి దుర్గారావు నందినమ్మ పుట్టినరోజు వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పలు చోట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నందినమ్మ జన్మదిన వేడుకల్లో అధిక సంఖ్యలో పాల్గొని ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. మండల కేంద్రంలోని వృద్ధాశ్రమంలో గోవిందాపురం ఏ గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ నాయకులు భాగం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వృదులకు అన్నదానం చేశారు. బోనకల్ బస్టాండ్ సెంటర్ లో మల్లు నందినమ్మ పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువ నేత, ఎన్నారై బీపీ నాయక్, కలకోట సొసైటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు, సిహెచ్ వెంకటేశ్వరరావు ల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం సామాజిక సేవా కార్యక్రమాలు చేసే భట్టి విక్రమార్క సతీమణి నందినమ్మ జన్మదిన వేడుకలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. నిత్యం ప్రజలతో మమేకమవుతూ ప్రజల అవసరాలను తెలుసుకుంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ నియోజకవర్గ ప్రజల అభివృద్ధి, సంక్షేమం మల్లు భట్టి విక్రమార్క, నందిని విక్రమార్క లతోనే సాధ్యమన్నారు. ప్రస్తుత తరానికి ఆమెకు స్ఫూర్తిదాయక నాయకురాలు అన్నారు. రాబోయే రోజుల్లో మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. మల్లు నందినమ్మకు భగవంతుడు సంపూర్ణ ఆరోగ్యాన్ని ఇవ్వాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భూక్య భద్రు నాయక్,భాగం పాపారావు, భాగం రాధాకృష్ణ, మరీదు శ్రీనివాసరావు,విస్రం భాస్కరరావు, మర్సకట్ల సంజీవరావు,పవన్, సురేందర్, మారుపల్లి ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కొమ్మన అరుణను పరామర్శించిన నున్నా నాగేశ్వరరావు



**వైరాసూర్యమేజర్ న్యూస్:-**
ఇటీవల మరణించిన సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు కొమ్మన వెంకట దుర్గా ప్రసాద్ (కొమ్మన చిన్న బాబు) సతీమణి ఐద్వా సీనియర్ నాయకురాలు కొమ్మన అరుణను సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పరామర్శించారు. మంగళవారం వైరాలోని వారి ఇంటికి వచ్చిన నున్నా నాగేశ్వరరావు కొమ్మన చిన్న బాబు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భార్య కొమ్మన అరుణ, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కొమ్మన చిన్న బాబు మరణం పార్టీకి, ప్రజా ఉద్యమాలకు తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు తళ్ళపల్లి కృష్ణ, సుంకర సుధాకర్, మెరుగు సత్యనారాయణ, కొణిజర్ల మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు, వైరా పట్టణ కమిటీ సభ్యులు మచ్చా మణి, పైడిపల్లి సాంబశివరావు, కొంగర సుధాకర్, గుమ్మా నర్సింహారావు, సీనియర్ నాయకులు పారుపల్లి కృష్ణారావు, రూరల్ మండల కమిటీ సభ్యులు తూము సుధాకర్, అమరనేని కృష్ణ, దేశభక్తిని లక్ష్మీతులసి తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఉపాధ్యాయులకు ప్రాన్ నంబర్‌లు కేటాయించాలి

**– పిఆర్టియు జిల్లా అధ్యక్షులు వై.వి**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
ఇటీవల తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీలో ఎంపిక కాబడిన నూతన ఉపాధ్యాయులకు ప్రాన్ నెంబర్లను వెంటనే కేటాయించాలని పిఆర్టియు జిల్లా అధ్యక్షులు వై వి ఎనమద్ది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు . బుధవారం జిల్లా ట్రెజరీ అధికారులను కలిసి ప్రాతి నిత్యం చేశారు ఉద్యోగంలో చేరి మూడు నెలలు గడుస్తున్న నేటికీ ఉపాధ్యాయులకు ప్రాన్ నెంబర్లు కేటాయించక పోవడాన్ని తీవ్రంగా పరిగణిస్తూ వెంటనే జిల్లా ట్రెజరీ అధికారులు నూతన ఉపాధ్యాయులకు ప్రాన్ నెంబర్లు కేటాయించి వారికి వేతనములను త్వరగా ఇప్పించుటకు కృషి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు అర్బన్ మండల అధ్యక్షులు గుడిపూడి శ్రీనివాసరావు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రబ్బా శ్రీనివాసరావు, పి వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అరుదైన వైద్య చికిత్స ను అందించి ప్రాణం కాపాడిన యశోదా హాస్పిటల్స్ బృందం




**ఖమ్మం,సూర్య(మేజర్ న్యూస్ )**
హైదరాబాదులోని సోమాజిగూడ యశోద హాస్పిటల్ లో అరుదైన వైద్య చికిత్స అందించి రోగి ప్రాణాలు కాపాడినట్లు హాస్పిటల్స్ ఎండి.డి.ఎం పల్మనరీ అండ్ క్రిటికల్ కేర్ గోల్డ్ మెడలిస్ట్ డాక్టర్ విశ్వేశ్వర సుబ్రహ్మణ్యం తెలిపారు. బుధవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మహబూబాద్ జిల్లా మరిపెడ బంగ్లా కు చెందిన పేషంట్ శ్రీనివాస్ వెంకటిఇంటర్‌స్టిషియల్ లంగ్ డిసీజ్ అనే తీవ్రమైన ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతు యశోదా హాస్పిటల్ కు వచ్చాడని అతన్ని అబ్జర్వేషన్ లో పెట్టి పర్యవేక్షించామని అన్నారు . యశోదా హాస్పిటల్స్‌లో చేరినప్పుడు రోగి అత్యవసర పరిస్థితిలో ఉండి , ఊపిరితిత్తుల ఆక్సిజన్ సపోర్టును అందక అవస్థ పడుతున్నాడనీ వెంటనే ఐసీయూ లో చేరిన రోగికి డాక్టర్ విశ్వేశ్వరన్ అతని బృందం తీవ్రమైన చికిత్స అందించారన్నారు. వెంటిలేటర్ మద్దతులో ఉన్న రోగి , నిపుణుల పర్యవేక్షణలో మెరుగుపడి , వెంటిలేటర్ నుండి అవలంభించి , చివరకు ఆక్సిజన్ లేకుండా రోజువారీ కార్యకలాపాలను పూర్తి చేయగలిగాడన్నారు ఇంటర్‌స్టిషియల్ లంగ్ డిసీజ్ అనేది తీవ్రమైన , ప్రాణాంతక పరిస్థితి కావడం వల్ల , దీని నిర్వహణ కోసం నిపుణుల వైద్య సంరక్షణ అవసరమన్నారు. గతంలో ఇది మానసికంగా నియంత్రించలేనిది గా భావించబడింది కానీ ఇప్పుడు సమయానికి గుర్తింపు సమర్థవంతమైన వైద్యంతో దీన్ని బాగా నిర్వహించవచ్చు నని పేర్కొన్నారు. బ్రాంకోస్కోపీ , క్రయోలంగ్ బయోప్సీ వంటి ఆధునిక పరికరాలతో ఐ.ఎల్.డి ను సరిగ్గా నిర్ధారించవచ్చు అని అన్నారు ఒకటి , ఆక్సిజన్ అవసరమయ్యే ఐ .ఎల్.డి.రోగుల కోసం ఊపిరితిత్తుల చికిత్స కొత్త జీవితం ఇవ్వగలవనీ,యశోదా హాస్పిటల్స్ వారు రోగులకు ఊపిరితిత్తుల చికిత్స నిర్వహించి నూతన జీవితాన్ని ఇచ్చేందుకు ప్రావీణ్యం కలిగి ఉన్నారని తెలిపారు.

## ఉల్లాసంగా... ఉత్సాహంగా...

**– ఆట పాటలతో ఆర్టీసీ ఉద్యోగుల కోలాహాలం**

**– ఘనంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగుల 2వ రోజు కార్తీకమాస వనబోజన మహోత్సవం**

**– వనభోజన మహోత్సవం డిపో మేనేజర్ గా చిరకాల గుర్తింపు**

**– ఖమ్మం డిపో మేనేజర్ దినేష్ కుమార్**







**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**
అత్యవసర సేవలు అందించే ఆర్టీసీ ఉద్యోగులందరూ కుటుంబ సమేతంగా ఒకచోట చేరి ఉల్లాసంగా.. ఉత్సాహంగా.. సతీసమేతంగా ఆటపాట లతో, సాంస్కృతిక కార్య క్రమాలతో కోలాహాలంగా రెండు రోజులపాటు గడపటం చిరస్మరణీయం .ఆర్టీసీ ఉద్యోగులు పలకరించుకోవడం గమనార్హం. బుధవారం ఖమ్మం డిపోలో డిపో మేనేజర్ దినేష్ కుమార్ అధ్యక్షతన రెండవ రోజు కార్తీకమాస వన మహోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ.. ఖమ్మం డిపో మేనేజర్ గా పనిచేయడం చిరకాలం గుర్తుండిపోయే అనుభూతిని కల్పించిందని అన్నారు. ఆర్టీసీ ఉద్యోగులందరూ ఇదేవిధంగా సుఖ సంతోషాలతో ఉండాలని, వారి సంక్షేమాభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. తమ సంస్థ ఎండి సజ్జనార్ ఉద్యోగులందరికీ వనమహోత్సవ కార్యక్రమానికి అవకాశం ఇవ్వడం చాలా సంతోషకరమని వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఆటలు, పాటలు డాన్స్,సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రతిభ కనబరిచిన వారికి డిపో మేనేజర్ పి.దినేష్ కుమార్ చేతుల మీదుగా బహుమతులు ప్రధాన చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) రామయ్య, అసిస్టెంట్ మేనేజర్ (మెకానికల్) ప్రవీణ్ కుమార్, 300 మంది ఆర్టీసీ ఉద్యోగులు, ఆర్టిసి పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ కంచె భాస్కర్, కానిస్టేబుల్ ఉష తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య వర్ధంతి వేడుకలు

**-నివాళులర్పించిన పసుమర్తి**





**కల్లూరు డిసెంబర్ 4(సూర్య న్యూస్):**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య వర్ధంతి సందర్భంగా జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షులు,జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్ రావు ఆర్యవైశ్య మండపంలో మండల కాంగ్రెస్ నాయకులు, జిల్లా ఆర్యవైశ్య సభ్యుల సమక్షంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉమ్మడి రాష్ట్రంలో ఆయన సేవలను గుర్తు చేశారు. ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేసినప్పుడు ఆయన ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు రాష్ట్ర బడ్జెట్ ను మిగులు బడ్జెట్ గా చేసిందని అన్నారు.ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో అధిష్టానాన్ని, ప్రజల మన్ననలను పొందారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సభ్యులు, కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగినది.

# దేశ చరిత్రలో ప్రధమంగా రూ.2 లక్షలు పంట రుణ మాఫీ

- ప్రజా పాలన విజయోత్సవాల సంబరాలు
- పాల్గొన్న మట్టా రాగమయి, దయానంద్
-పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ అబద్ధ ప్రచారానికి చంపపెట్టుగా దేశ చరిత్రలోనే రైతులకు రెండు లక్షల పంట రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అని సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ అన్నారు. పెనుబల్లి మండలంలోని, ఏరుగట్ల రామచంద్రపురం గ్రామంలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ తో కలిసి ఆమె పాల్గొన్నారు. పెనుబల్లి మండలంలోని ఏరుగట్ల, రామచంద్రపురం, చౌడవరం, పార్థసారథి పురం, లింగగూడెం, వావిళ్ళపాడు గ్రామాల్లో సిసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏరుగట్ల, రామచంద్రాపురం గ్రామ ప్రజలు ఎమ్మెల్యే రాగమయి, దయానంద్ లకు అఖండ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... దేశ చరిత్రలో మొదటిసారిగా రుణమాఫీ చేశామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరం కాలంలో గ్రామాల్లోని అభివృద్ధికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించామని అన్నారు. రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ని గెలిపించాలని కోరారు. ఎన్నికల హామీలు 6 గ్యారంటీ పథకాల్లో 5 గ్యారంటీ పథకాలు అమలు చేశామని అన్నారు. మహిళకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్లు వరకు ఉచిత కరెంటు మరియు 500 రూపాయలు కే గ్యాస్ సిలిండర్ అందుకోవడంతో గ్రామ, పట్టణ మహిళల్లో ఆనందం వెల్లువిరుస్తుందని అన్నారు. రుణమాఫీ, సన్న రకం వరి ధాన్యం కు క్వింటాకు 500 రూపాయలు బోనస్ అందించినందుకు రైతు సోదరులు పండుగ చేసుకుంటున్నారని తెలిపారు. త్వరలో ఇందిరమ్మ ఇల్లు కూడా ప్రారంభించటం జరుగుతుందని ఉమ్మడి ఖమ్మం జిల్లా, సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధి ని అందిస్తున్న ఉప ముఖ్య మంత్రి భట్టి, రాష్ట్ర తుమ్మల, పొంగులేటి ఆధ్వర్యంలో అభివృద్ధి పరుగులు తీస్తుందని అన్నారు. డిసెంబర్ 5 వ తారీకు బుగ్గపాడు ఫుడ్ పార్క్ లో జరగబోయే ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల భారీ బహిరంగ సభ కార్యక్రమాన్ని విజయవంతం చేసి సత్తుపల్లి నియోజకవర్గం లో గ్రామాల్లో, పట్టణాల్లో సంబరాలు చేసుకోవాలి ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అనంతరం రైతులతో కలిసి తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గచిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి %మావీజ% చైర్మన్ బాగం ప్రభాకర్ చౌదరి, తాసిల్దార్ గంట ప్రతాప్, ,ఎంపీడీఓ అన్నపూర్ణ, వివో ప్రసాద్ రాజు, మండల అధికారులు పెనుబల్లి మండల కాంగ్రెస్ నాయకులు చీకటి రామారావు, కీసరి శ్రీనివాస రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పొట్లపల్లి వెంకటేశ్వరరావు, పంది వెంకటేశ్వరరావు, చీకటి చిన్న నరసింహారావు, కాకా వెంకటేశ్వర్లు, గూడూరు మాధవ రెడ్డి, బొర్రా కోటేశ్వరావు, షేక్ కరీముల్లా, అలుగోజు చిన్న స్వామి, బానోతు రాదా క్రిష్ణ రాధాకృష్ణ, గోగినేని రమేష్,ఈడ కమలాకర్, మిట్టపల్లి కిరణ్, మేకతోట్టి కాంతయ్య, దొంతు మాధవరావు, కీర్రి కమలాకర్,సురేష్ నాయక్, మల్లెల రాజ, కావిటి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మల్లు నందిని పుట్టినరోజు వేడుకలు

**ఎర్రుపాలెం,సూర్య మేజర్ న్యూస్ :-**



అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క పుట్టినరోజు వేడుకలను ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి స్వీట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరక్టర్ ఐలూరి వేంకటేశ్వరరెడ్డి, పిసిసి సభ్యులు శీలం ప్రతాపరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొగ్గుల గోవర్ధన్ రెడ్డి,అనుమోలు. వెంకటకృష్ణారావు,కంచర్ల వెంకట నరసయ్య,మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుబండారు నరసింహారావు,శీలం శ్రీనివాస రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు తల్లపురెడ్డి నాగిరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు గంటా తిరుపతమ్మ, జిల్లా మహిళ నాయకురాలు శీలం ఉమామహేశ్వరి,వేమిరెడ్డి త్రివేణి, దేవరకొండ శిరీష, మీడియా ఇన్చార్జి మల్లెల. లక్ష్మణరావు, ఎర్రుపాలెం కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జానీ భాషా, మండల నాయకులు శీలం వెంకటరామిరెడ్డి, జి బాబురావు.యన్నం పిచ్చిరెడ్డి,వేమిరెడ్డి వెంకటరెడ్డి,పిల్లి బోస్,తల్లపురెడ్డి రామిరెడ్డి, మాజీ సర్పంచులు జంగా పుల్లారెడ్డి, మొగిలి అప్పారావు, పురుషోత్తం రాజు, హనుమంతరావు, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,కార్యదర్శులు,బట్టి అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# తప్పుడు నివేదిక ఇచ్చిన అధికారిపై చర్యలు తీసుకోవాలి


-కల్లూరు సంఘం నందు 51 ఎంక్వయిరీ జరిపించాలి


-ఆర్ సి ఎస్ లో ఫిర్యాదు..., -కిష్టంశెట్టి నరసింహారావు సొసైటీ డైరెక్టర్



డైరెక్టర్ కృష్ణంశెట్టి నరసింహారావు







**కల్లూరు డిసెంబర్04(సూర్య న్యూస్)::**

కల్లూరు సొసైటీ లో జరుగుతున్న అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని, 18 డిసెంబర్ 2023 ఫిర్యాదు చేయగా విచారణలో భాగంగా తప్పుడు నివేదిక సమర్పించిన అధికారులపై పటిష్టమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సొసైటీ డైరెక్టర్ కిష్టం శెట్టి నరసింహారావు రిజిస్ట్రార్ ఆఫ్ కోపరేటివ్ సొసైటీ హైదరాబాద్ ఉన్నత అధికారులకు పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ సొసైటీలో జరిగిన పలు అవినీతి అక్రమాల అవకతవకలపై విచారణ తప్పుడు నివేదికలపై చర్యలు చేపట్టాలని,వెంటనే 51 ఎంక్వైరీ వేయాలని ,22 నవంబర్ 2024 న రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీ హైదరాబాద్ వారికి ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. ఎల్ ఎస్ సి ఎస్ కల్లూరు పై చేసిన ఫిర్యాదులో భాగంగా కే సందీప్ కుమార్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ 5 ఫిబ్రవరి 2024 సంఘం నందు విచారణ చేపట్టారని తెలిపారు. సహకార ఎన్నికల్లో భాగంగా ఫిబ్రవరి 2020 నందు ఎన్నికలు జరిగినవని అట్టి ఎన్నికలలో ఎన్నికై చైర్మన్గా ఉన్న బోబోల్ లక్ష్మణరావు అక్రమ మార్గంలో గెలిచారని ఆయన గెలిచిన 5 వార్డు నందు ఓటరు జాబితాలో ఉన్న ఓటర్ల యొక్క కమ్యూనిటీ ఓపెన్ క్యాటగిరిగా వచ్చేలాగా చేంజ్ చేశారని ఆరోపణ నేపథ్యంలో ఎంక్వయిరీ ఆఫీసర్ కు అట్ లిస్టు నందు ఎవరెవరు కులాలు తారుమారు చేశారని, స్వయానా నా తండ్రి ఓపెన్ క్యాటగిరి వ్యక్తిగా అందులో చూపించారని కానీ, మేము బీసీ వర్గం చెందిన వారిని తెలిపారు. అయినప్పటికీ ఓటర్ లిస్ట్ నందు కులములలో మార్పులపై సాక్షాధారాలు ఉన్నప్పటికీ అది ఎవరు చేశారు? ఎందుకు చేశారు? అనే దాన్ని విచారించకుండానే అభియోగం ముగించారని అన్నారు. ఎంక్వైరీ ఆఫీసర్ విచారణ సమర్పించిన నివేదికలు ఎన్నికలు జరిగిన ఆరు నెలల తరువాత ఏ విధమైన లావాదేవీలు లేనిచో వాటిని తగలబెట్టడం లేదా స్క్రాప్ చేయడం జరుగునని తెలిపారు. ఇందులో అంతుచిక్కని విషయం ఏమిటంటే ఖమ్మం సహకార శాఖ పరిధిలో అంటే సుమారుగా 100 సంఘాలు ఉంటాయా? వారు చేశారంటే సభమే కానీ పాలకవర్గం యొక్క పదవీకాలం పూర్తి అవ్వకుండానే ఎల్ ఎస్ సి ఎస్ కల్లూరు వారు అలా ఎలా చేశారు. దీనిపై మాకు స్పష్టత ఇవ్వగలరని కోరినట్లు తెలిపారు. చైర్మన్ అక్రమాలలో భాగంగా ఆయన చెప్పినవి మాత్రం విని ఆయనకు ఎదురు చెప్పకుండా ఉండి సంఘ సీఈవోగా పనిచేసేలా స్టాప్ అసిస్టెంట్ గా ఉన్న పీ పుల్లారావు అనే వ్యక్తిని కాకుండా సబ్ స్టాప్ గా ఉన్న వ్యక్తికి సంఘ సీఈవోగా బాధ్యతలు అప్పగించినారు. సంఘ సీఈవోగా స్టాప్ అసిస్టెంట్ ను కాదని, సబ్ స్టాప్ కు ఏ విధంగా బాధ్యతలు అప్పగించారనే అభియోగంపై, అభియోగం మోపబడిన సంఘ సీఈఓ అయిన వ్యక్తి ఇచ్చిన లిఖితపూర్వక సాక్షములో అతను 2006లో సంఘమునందు క్లర్కుగా మాత్రమే జాయిన్ అయ్యాను అని సబ్ స్టాప్ గా పని చేయలేదని చెప్పారు. కానీ ఇటీవల కాలంలో సంఘమునందు కంప్యూటర్ ఆపరేటర్ గా పని చేసిన వ్యక్తి ఫిర్యాదులో భాగంగా 5 నవంబర్ 2024 చేపట్టిన విచారణలో పత్రికా ముఖంగా వారికి ఇచ్చిన వివరణలో తాను 2009లో సబ్ స్టాప్ నుండి స్టాఫ్ అసిస్టెంట్గా ప్రమోషన్ పొందిననని తెలిపి ఉన్నారు.ఇట్టి విషయమై తగిన సాక్షాదారముతో ఉన్నతాధికారి ఆదేశాలతో అందించడం జరుగుతుందని అన్నారు. ఫిర్యాదు పై విచారణ అధికారి 2021 వరకు సీఈఓ గా ఉన్న వ్యక్తి యొక్క వాంగ్మూలము తీసుకోకుండా, సంఘం నందు విధుల్లో చేరినప్పుడు పాలకవర్గం వారు చేసిన తీర్మానం, దాని ఆధారంగా జిల్లా సహకార అధికారి ఇచ్చిన ఉత్తర్వులు ఏమీ చూడకుండానే ప్రతి ఆర్థిక సంవత్సరం అనంతరం చేసే సంఘము యొక్క ఆడిట్ రిపోర్ట్ నందు పొందుపరిచే ఉద్యోగస్తులకు వివరములు, ప్రతి మూడు నెలలలో బ్యాంక్ వారు చేసే ఆడిట్ రిపోర్ట్స్ ఏవి కూడా పరిగణలోకి తీసుకోకుండా ఇన్ని సాక్షాధారాలు ఉన్నప్పటికిని తూతూ మంత్రంగా ఈ అభియోగంపై సరిగా సాక్షాదారములు లేవని విచారణ ముగించడం పై పిర్యాదు చేశానని సొసైటీ డైరెక్టర్ కిష్టం శెట్టి నరసింహారావు తెలిపారు.10 సంవత్సరాల కాలంలో చూపని సబ్ స్టాప్ వేకంట్ 2022- 23లో చూపించటంలో గల ఆంతర్యం ఏమిటి, ఇందులో ఉన్న ఇంకొక విషయం ఏమిటంటే 2019-20 ఆర్థిక సంవత్సరంలో సంఘం యొక్క ఆడిట్ చేసింది సాక్షాత్తు ఈ ఎంక్వయిరీ ఆఫీసర్ అని లిఖితపూర్వ కంగా ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు.సంఘం ప్రతి ఆర్థిక సంవత్సరంలో ప్యాడి బిజినెస్ చేస్తుంది అటు బిజినెస్ ద్వారా వచ్చే కమిషన్ రూపంలో సంఘమునకు వచ్చిన ఆదాయం కూడా ఆయన మాత్రమే తీసుకొని అక్కడ వెట్టి చాకిరి చేసి సంఘము యొక్క వ్యాపార ఎదుగుదలకు దోహద పడిన ఉద్యోగస్తులు ఎవరికిని కమిషన్ తాలూకు డబ్బులు ఇవ్వకుండా సంఘం యొక్క రికార్డు నందు ఇచ్చినట్లు నమోదు చేస్తున్నారని అభియోగం పై విచారణ అధికారి అక్కడ ఉన్న వెంకటేష్ అనే వ్యక్తిని ప్యాడి కమిషన్ అమౌంట్ ఇచ్చారని అడుగుగా ఇచ్చారని బదులు తెలిపారు. కానీ 2019-20 లో చేసిన వ్యాపారము వచ్చిన కమిషన్ ఆరోజు విధులు నిర్వహించిన వారికి కాకుండా, ఆ సమయ ంలో సంఘం నందు పనిచేయని వెంకటేష్ ఇచ్చినట్లుగా చూపించారు. సీఈఓ ఇచ్చిన వాంగ్మూలము ప్రకారము ఎవరెవరికి ఇచ్చారు అనేది ఇప్పటివరకు వెల్లడించలేదని అన్నారు. ఇన్ని సాక్షాధారాలు ఉన్నప్పటికీ కూడా వేటిని పరిగణలోకి తీసుకోకుండా ఉద్దేశపూర్వకంగా తప్పుడు నివేదిక ఇచ్చిన అధికారిపై చర్యలు తీసుకొని, అసలు తప్పుడు నివేదిక ఇవ్వటానికి ఆయనను ప్రలోపెట్టిన వ్యక్తులు ఎవరనేది గుర్తించి వారిపై కూడా చర్యలు తీసుకోవాలని ఇవన్నీ బట్టబయలు కావాలంటే సంఘంపై 51 ఎంక్వయిరీ జరిపించి ఎల్ ఎస్ సి ఎస్ కల్లూరు నందు అవకతవకులకు పాల్పడిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని రిజిస్ట్రార్ ఆఫ్ కోపరేటివ్ సొసైటీ హైదరాబాదు వారితో పాటు వ్యవసాయ శాఖ మంత్రి, జిల్లా కలెక్టర్, డి సి ఓ ఖమ్మం వారికి ఇచ్చిన పిర్యాదు లో కోరినట్లు ఆయన వెల్లడించారు.

# విజయోత్సవ సభను విజయవంతం చేయండి

**-కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చిన పసుమర్తి**

**- హాజరకానున్న రాష్ట్ర మంత్రులు**





**కల్లూరు డిసెంబర్04(సూర్య న్యూస్):** ప్రజా పాలన విజయోత్సవ సభకు మండల ప్రజలు భారీగా తరలి రావాలని సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్ రావు కాంగ్రెస్ పార్టీశ్రేణులకు పిలుపునిచ్చారు.సత్తుపల్లి మండలం బుగ్గపాడులోని ఫుడ్ పార్క్ లో జరిగే ప్రజా పాలన విజయోత్సవ సభకు ముఖ్య అతిథులుగా తెలంగాణా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాజరు కానున్నారని సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి దయానంద్ పిలుపు మేరకు మండలం నుండి భారీఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సభకు తరలి రావాలని పసుమర్తి పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు నోటి కృష్ణారెడ్డి, దామల రాజు ,బైర్ల కాంతారావు,పెద్దబోయిన శ్రీనివాసరావు, ఉబ్బన బాబూరావు, యాసా శ్రీకాంత్, ఆయూబ్, తురాబలి, పాపబత్తిన నగేష్, కుంచాల గురవయ్య, కనకపూడి జయరాజు, ఉబ్బన కరుణాకర్ రావు, బాలయ్య, తోట సుబ్బారావు, పొన్నూరు వెంకటేశ్వరావు,కంచపోగు ఉపేందర్, కొత్తపల్లి వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# మాలలపై విషం చిమ్మటం మంద కృష్ణ మాదిగ మానుకోవాలి

**-యూనిటీ ఆఫ్ మాల డిమాండ్**



**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**

డిసెంబర్4 ఖమ్మం జిల్లా తెలంగాణ రాష్ట్రం లో డిసెంబర్ 1న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో జరిగిన మాలల సింహగర్జన సభ విజయవంతం కావడంతో మందకృష్ణ మాదిగ జీవించుకోలేక మాలపై విషం చిమ్ముతున్నాడని యూనిటీ ఆఫ్ మాల ఖమ్మం జిల్లా సమితి అధ్యక్ష కార్యదర్శులు కందుల ఉపేందర్, అవుల మధు లు ఆరోపించారు. బుధవారం ఖమ్మం పట్టణం లోని అంబేద్కర్ భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.ఈ సందర్భంగా కందుల ఉపేందర్ మాట్లాడుతూ..మాలలు కొద్దిమంది మాత్రమే ఉన్నారని ఇన్ని సంవత్సరాలు అసత్యాలను ప్రచారం చేసిన మందకృష్ణ మాదిగ కు సింహ గర్జనకు జన ప్రవాహం తరలివచ్చిన లక్షలాదిమంది మాలలను చూసే సరికి ఏమి చేయాలో అర్థం కాక మతిభ్రమించి నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని, ఇప్పటికైనా వాస్తవాలు గ్రహించాలని సూచించారు. 30 సంవత్సరాలు ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని నడిపిన నాయకుడిగా చలామణి అవుతున్న మందకృష్ణ మాదిగకు కనీసం ఏమి మాట్లాడాలో సోయిలేక మీ తాతలు మీ ముత్తాతలు మీ అయ్యలు వచ్చిన వర్గీకరణ అడ్డుకోలేరని నోటికి ఇష్టం వచ్చినట్టు మాట్లాడి మాలలను రెచ్చగొడుతున్నారని ఇది సమంజసం కాదని ఈ వైఖరి మార్చుకోవాలని అన్నారు. ఇన్నేళ్లుగా కలిసి ఉన్న దళితుల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం మానుకొని దళితుల ఐక్యత కోసం కృషి చేయాలని హితవు పలికారు. కార్యదర్శి అవుల మధు మాట్లాడుతూ.. మాకంటే మాలలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందారంటూ దుష్ప్రచారం చేస్తున్న మందకృష్ణ మాదిగ ను మేము తక్షణమే డిమాండ్ చేస్తున్నాం.రాజకీయ పదవులలో ప్రభుత్వ ఉదోగాలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలలో మీ వాటా ఎంత? మా వాటా ఎంత? ఎస్సీ కార్పొరేషన్ ద్వారా లబ్ది పొందిన వారిలో మీరెంత మంది? మేము ఎంత మంది? జిల్లాల వారీగా లెక్కలన్ని తేల్చి యావత్తు తెలంగాణ సమాజం ముందు ఉంచినట్లయితే వాస్తవాలు ప్రజల గ్రహిస్తారని అప్పుడు ఎవరి వాదన న్యాయబద్ధమో ఎవరు ఎక్కువ ప్రయోజనం పొందారో ప్రజా కోర్టులో ప్రజలలే నిర్ణయిస్తారని తెలిపారు.

ఇకనైనా రెచ్చ గొట్టే వైఖరి మార్చుకొని అన్ని పార్టీల మద్దతుతో పార్లమెంట్లో వర్గీకరణ బిల్లు పెట్టె విధంగా చర్యలు చేపట్టి రాష్ట్రల మద్దతుతో న్యాయ బద్దంగా వర్గీకరణ ను సాధించుకోవాలి తప్పా ఇలా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని కౌగిలించుకొని రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమైన వర్గీకరణ అంశంలో సుప్రీం కోర్టు ద్వారా తీర్పు పొందటం సమంజసం కాదని ఈ అంశం లో తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని మందకృష్ణ మాదిగకు సవాల్ విసిరారు.మీ రాజకీయ ప్రయోజనం కోసం ఇకనైనా మాలల ను రెచ్చగొట్టడం మానుకోవాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమం లో స్టీరింగ్ కమిటీ పెద్దలు జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఉపాధ్యాయులకు ప్రాన్ నంబర్ లు కేటాయించాలి

**- పిఆర్టియు జిల్లా అధ్యక్షులు వై.వి**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** ఇటీవల తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీలో ఎంపిక కాబడిన నూతన ఉపాధ్యాయులకు ప్రాన్ నెంబర్లను వెంటనే కేటాయించాలని పిఆర్టియు జిల్లా అధ్యక్షులు వై వి ఎనమద్ది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు . బుధవారం జిల్లా ట్రెజరీ అధికారులను కలిసి ప్రాతి నిత్యం చేశారు ఉద్యోగంలో చేరి మూడు నెలలు గడుస్తున్న నేటికీ ఉపాధ్యాయులకు ప్రాన్ నెంబర్లు కేటాయించక పోవడాన్ని తీవ్రంగా పరిగణిస్తూ వెంటనే జిల్లా ట్రెజరీ అధికారులు నూతన ఉపాధ్యాయులకు ప్రాన్ నెంబర్లు కేటాయించి వారికి వేతనములను త్వరగా ఇప్పించుటకు కృషి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు అర్బన్ మండల అధ్యక్షులు గుడిపూడి శ్రీనివాసరావు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రబ్బా శ్రీనివాసరావు, పి వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని జన్మదిన వేడుకలు




**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి కారేపల్లి డిసెంబర్4) మండలంలోని కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయంలో గౌరవనీయులు మన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందినమ్మ జన్మదిన వేడుకలు మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజులటౌన్ ప్రెసిడెంట్ పొలగాని శ్రీను,జిల్లా వాణిజ్య ఉపాధ్యక్షుడు సురేందర్ మనియార్,మైనార్టీ సెల్ అధ్యక్షుడు తాజుద్దీన్,ఎస్సీ సెల్ అధ్యక్షుడు మేదరి టోనీ,మాజీ కో ఆప్షన్ ఎండి హనీఫ్, కిసాన్ సెల్ అధ్యక్షుడు కడియాల సుధాకర్, సొసైటీ డైరెక్టర్లు అడ్డగోడ ఐలయ్య ,హిరాలాల్,మైనార్టీ సెల్ నాయకులు మజీద్ పాషా,షబ్బీర్, శంషుద్దీన్, యాకుబ్ అలీ,షఫీ మరియు చందావత్ వినోద్,ఆధర్ల రాములు, చందర్,సాయి,రంజిత్ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# నేషనల్ అచీవ్మెంట్ సర్వే పరీక్ష

**-పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన సత్తుపల్లి ఎంఈఓ ఎన్ రాజేశ్వర్ రావు**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:** రాష్ట్రంలో ప్రభుత్వ,ప్రవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల అభ్యసన సామర్ధ్యాలను పరిరక్షించేందుకు కేంద్ర విద్యా శాఖ బుధవారం నేషనల్ అచీవ్మెంట్ సర్వే పరీక్షను సత్తుపల్లి మండలంలో నిర్వహించింది. ఈ ఎన్ ఏ ఎస్ పరీక్ష జరుగుతున్న పరీక్షా కేంద్రాలను టాలెంట్ స్కూల్, వాణి విద్యాలయం, త్రివేణి స్కూల్, వి వి విద్యాలయం, జ్యోతి నిలయం, టి ఎం ఆర్ ఎస్ సత్తుపల్లి బాయ్స్ స్కూల్ ను సత్తుపల్లి ఎంఈఓ ఎన్ రాజేశ్వర్ రావు తనిఖీ చేయడం జరిగింది.లాంగ్వేజ్ లు,సాంఘిక, గణితం సబ్జెక్టులకు సంబంధించిన అంశాలపై విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించడం జరిగింది. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు మరియు అబ్జర్వర్, ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్స్ కు తగిన సలహాలు సూచనలను సత్తుపల్లి ఎంఈఓ రాజేశ్వరావు ఇవ్వడం జరిగింది.

# కామేపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా దొడ్డ వేణు!



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడుగా పండితాపురం గ్రామానికి చెందిన దొడ్డ వేణు ఎన్నికయ్యారు. ఇటీవల జరిగిన ఆ సంఘం అంతర్గత ఎన్నికల్లో వెయ్యి ఓట్ల మెజార్టీతో గెలుపొందినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి విలేకరులకు బుధవారం తెలిపారు. యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులుగా పండితాపురం గ్రామానికి చెందిన బత్తుల వీరబాబు గోవిందాల గ్రామానికి చెందిన ఆలోత్ ప్రేమ కుమార్ ఎన్నికయ్యారు. వేణు ను ఈ సందర్భంగా పాతలింగాల లో రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, కామేపల్లి సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోత్ బావ్ సింగ్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవండ్ల నాగేశ్వరావు, వరి కోళ్ళ సైదులు,మాలోత్ ప్రేమ్ కుమార్, బత్తుల నాగరాజు తదితరులు అభినందించారు.

# పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలి



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....** గిరిజన, ఇతర పేదల సాగులో ఉన్న పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం వి ఎం బంజర్ లో చలమాల సూర్యనారాయణ భవనంలో వ్యవసాయ కార్మిక సంఘం పెనుబల్లి మండల కమిటీ సమావేశం గాయం తిరుపతిరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జాజిరి శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలో 10 గ్రామాల్లో గిరిజనులు, ఇతర పేదలు గత 30 సంవత్సరాల నుండి పోడు వ్యవసాయం చేస్తున్నారని, వారిపై ఫారెస్ట్ అధికారులు అక్రమ కేసులు పెట్టి కోర్టుల చుట్టూ తిప్పుతున్నారన్నారని ఆరోపించారు. వ్యవసాయ కార్మిక సంఘం, ప్రజాసంఘాల పోరాట ఫలితంగా పాలకవర్గాలు గిరిజనులకు కొంతమందికి హక్కు పత్రాలు ఇచ్చారన్నారు. గిరిజనులతో పాటు, ఎస్సీ, ఇతర పేద కులాలకు చెందినవారు పోడు సాగు చేసుకుంటున్న వారందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి చిమటా విశ్వనాథం, తడికమళ్ళ చిరంజీవి, కుంజా రాములు, రాజనేని మంగమ్మ, జొన్నలగడ్డ రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం 05 డిసెంబర్ 2024

# పాలేరు యువజన కాంగ్రెస్ ఉప అధ్యక్షుడుగా.జి.విజయ్ ఎన్నిక

**- నేలకొండపల్లి మండల అధ్యక్షుడిగా ఎడవల్లి ఎన్నిక**
**-అభినందనలు తెలిపిన పలువురు నాయకులు**
**-కాంగ్రెస్ పార్టీ యూత్ ఆశలకు అనుగుణంగా నడుస్తాం**
**-యూత్ కాంగ్రెస్ పార్టీ యువసేన నాయకుల వెల్లడి**




**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల పరిధిలోని నాచేపల్లి గ్రామానికి చెందిన విజయ్ యువజన కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గం ఉపాధ్యక్షుడిగా,పైనంపల్లి గ్రామానికి చెందిన ఎడవల్లి నాగరాజు మండలం యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా విజయం సాధించారు.యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో గెలుపు కు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞత ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...నా గెలుపుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు,యువజన నాయకులు సహకరించి సహాయం చేశారని వెల్లడించారు.మా గెలుపుకు వార్త వినగానే సంతోషాన్ని కలిగించిందని అన్నారు.మా విజయం పట్ల పలువురు నాయకులు, కార్యకర్తలు,అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.భవిష్యత్ కాలంలో కాంగ్రెస్ పార్టీకి, యువజన కాంగ్రెస్ కి సహాయ సహకారాలు అందిస్తూ నడుస్తామని వెల్లడించారు.సహకరించి సాయం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞత ధన్యవాదాలు తెలియజేశారు.

# కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల కోసం కృషి చేస్తా

## -యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దూదిమెట్ల వెంకట్



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
తిరుమలాయపాలెం మండలంలో కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలకు కృషి చేస్తానని నూతనంగా మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన దూదిమెట్ల వెంకట్ అన్నారు. ఇటీవల ఆలిండియా యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆన్ లైన్ లో ఎన్నికల్లో 9 మంది యువజన పార్టీ అధ్యక్షుల కు పోటీ పడగా 348 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామానికి చెందిన దూదిమెట్ల వెంకట్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఇందిరామ రాజ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు వివరిస్తూ సోషల్ మీడియా ద్వారా పథకాలను చేరవేస్తూ పార్టీ ఎదుగుదలకు అహర్నిశలు చేస్తానని ఆయన తెలిపారు ఎంతో నమ్మకంతో మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల ఎన్నికకు పరోక్షంగా ప్రత్యక్షంగా సహకరించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు చావా శివరామకృష్ణ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు పాలేరులో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ ఎదుగుదలకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఎంతో నమ్మకంతో నాపై 348 ఓట్ల మెజార్టీతో గెలిపించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కాంగ్రెస్ సిద్ధాంతాలే శ్వాసగా పనిచేసారు.!

**-రాజకీయ విలువలకు నిలువెత్తు నిదర్శనం.!**
**-ఊడుగు రామయ్య కు. రాయల నాగేశ్వరరావు నివాళి !**



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
మండల పరిధిలోని కోక్కిరేణి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, మాజీ ఎంపీపీ ఊడుగు రామయ్య 90 సంవత్సరాలు. కాంగ్రెస్ పార్టీ కురువృద్ధ నాయకుడు, ఊడుగు రామయ్య మరణం పట్ల కాంగ్రెస్ నాయకులు దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు. జీవించినంత కాలం కాంగ్రెస్ సిద్ధాంతాలే శ్వాసగా, ధ్యాసగా పని చేసిన ఊడుగు రామయ్య మరణం తనను తీవ్రంగా కలచివేసిందని, రాజకీయాలలో విలువలు, నిబద్ధతకు ఆయ ఎన మారుపేరని, రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వరరావు గుర్తుచేసుకున్నారు. అలాంటి మంచి నాయకుడు మన మధ్య లేకపోవడం కాంగ్రెస్ పార్టీకి, సమాజానికి కూడా తీరని లోటని, వ్యక్తిగతంగా కూడా ఆయన లేని లోటు తీర్చలేనిదని అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నానని రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వరరావు పేర్కొన్నారు. రాయల నాగేశ్వరావు తో పాటు నివాళు లర్పించిన వారిలో సిపిఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు రేపాకుల శివలింగం బండి జగదీష్ బోడ పట్ల వెంకన్న ఉన్నం రాజశేఖర్ పత్తి నాగేశ్వరరావు ఊడుగు ఉపేందర్ తదితరులు ఊడుగు రామయ్య భౌతికాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు

# విజయవంతమైన న్యాస్ పరీక్ష



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యా లను గుర్తించేందుకు కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ నిర్వహించిన జాతీయ సాధన సర్వే పరీక్షలు విజయవతంమైంది. మండలం లోని కోనాయిగూడెం ప్రభుత్వ పాఠశాల,మండల కేంద్రంలోని ఓ ప్రవేట్ పాఠశాల లో విద్యార్థులకు న్యాస్ పరీక్షలు నిర్వహించారు.ఈ పరీక్షలను మండల విద్యాశాఖాధికారి. బీ.చలపతిరావు పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో ఇన్విజిలేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్లగూడెంలో ఇళ్ల కోసం పోటేత్తిన ఆర్జీలు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
మండల పరిధి లోని ఆచార్లగూడెం లో నిర్మించిన డబుల్ ఇళ్ల ఎంపిక కోసం అధికారులు ధరఖాస్తులు స్వీకరించారు.రాష్ట్ర రెవిన్యూ,గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు గత వారం రోజుల నుంచి గ్రామంలో అర్హత కలిగిన వారి నుంచి ధరఖాస్తులను అహ్వానించారు. దరఖాస్తులు అఖరి రోజు బుధవారం నాటికి మొత్తం 18 ఇళ్ల కు గ్రామంలోని 114 మంది దరఖాస్తు చేసుకున్నారు.ఈ దరఖాస్తులను జిల్లా కలెక్టర్ కు పంపించారు.ఎంపిక అధికారులకు తలనొప్పిగా మారింది.కాగా తొలుత ఖాళీ స్థలం ఉండాలి... ఇల్లు లేకుండా ఉండాలి.ఎలాంటి ఆస్తులు లేకుండా ఉన్న వారిని తొలి విడతలో ఎంపిక చేసేందుకు కసరత్తు చేయనున్నారు.రెవిన్యూ అధికారులు క్షేత్ర స్థాయి లో దరఖాస్తులు పరిశీలించిన -తరువాత అర్హత ఉన్న వారిని ఎంపిక చేయాల్సి ఉంది.కానీ పెద్ద మొతంలో దరఖాస్తులు రావటంతో లాటరీ పద్ధతిలో ఎంపిక చేసే అవకాశం ఉంది. దరఖాస్తుల సేకరణ కార్యక్రమంలో తహసిల్దార్ జె మాణిక్ రావు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవి, సిబ్బంది బోయిన.ఆది,కే వీరబాబు పాల్గొన్నారు.

# దళారులకు రైతులు వరి ధాన్యం అమ్ముకోవవద్దు

## -రాష్ట్ర అగ్రికల్చర్ కమీషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్ రెడ్డి



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**
రైతంగం ఆరు కాలం కష్టపడి పండించిన వరి ధాన్యం పంటను దళారులకు అమ్ముకొని నష్టపోవద్దని రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్ రెడ్డి రైతులకు సూచించారు. బుధవారం మండలంలోని కామేపల్లిలో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్న రకం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. రైతులు ఈ కేంద్రం తీసుకొచ్చిన వరి ధాన్యానికి ఎప్పటికప్పుడు కాటాలు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి మాజీ సర్పంచులు అజ్మీర రాందాస్ ,అర్జున్, యువజన కాంగ్రెస్ ఇల్లందు నియోజక వర్గ నాయకులు ముక్తి సాంబశివరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్యా సీతారాములు, శివ, కృష్ణ కామేపల్లి సోసైటి సిఈఓ నాగయ్య మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు మాజీ వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి కి కృతజ్ఞతలు తెలిపిన లింగాల రవి



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన లింగాల రవికుమార్ పాలేరు జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజీ నూతన భవన నిర్మాణానికి 108.60 కోట్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధులు విడుదల చేయించిన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం సమాచార శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జేఎన్టీయూ పేరెంట్స్ కమిటీ నాయకులు లింగాల రవికుమార్ కృతజ్ఞతలు తెలియజేస్తూ హర్షం ప్రకటించారు నూతన భవన నిర్మాణంతో అధునాతన సౌకర్యాలతో విద్యార్థులకు విద్యాబోధన జరుగుతుందని లింగాల ఆశాభావం వ్యక్తం చేశారు పొంగులేటి ప్రత్యేక చొరవతో నూతన భవన నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని రవికుమార్ విన్నవించారు.

# పరఖ్ – రాష్ట్రీయ సర్వేక్షణ –2024 విజయవంతం

**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) –** పరక్ రాష్ట్రీయ సర్వేక్షన్‌లో భాగంగా జిల్లాలోని 95 పాఠశాలల్లో 111 సెక్షన్లకు సంబంధించి 3, 6, 9 తరగతుల విద్యార్థులకు బుధవారం సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో 92.55% మంది విద్యార్థులు పాల్గొన్నారు. మొత్తం 2807 మంది విద్యార్థులకు గాను 2598 మంది పరీక్షకు హాజరయ్యారు. వీరిలో మూడవ తరగతికి సంబంధించి 815 మందికి గాను 767 మంది, ఆరవ తరగతికి సంబంధించి 869 మందికి గాను 792 మంది, 9వ తరగతికి సంబంధించి 1123 మందికి గాను 1039 మంది విద్యార్థులు హాజరు కాగా 372 మంది ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కూడా వారికి సంబంధించిన ప్రశ్న పత్రాలను పూరించి సర్వేలో పాల్గొన్నారు. ఈ సర్వే కోసం %ఎువ% నుండి 95 మంది పరిశీలకులు, ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లుగా 165 మంది జిల్లాలోని వివిధ బిఈడి కళాశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.వెంకటేశ్వర చారి పాల్వంచ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొమ్ముగూడెం కేంద్రాన్ని సందర్శించి ఏర్పాట్ల పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ.నాగరాజ్ శేఖర్




పాల్వంచ మండలంలో ని రెజీనా కాన్వెంట్, కేజీబీవీ పాఠశాల, సరస్వతీ శిశు మందిర్, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల, కొత్తగూడెం మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల పాత కొత్తగూడెం పరీక్షా కేంద్రాలను సందర్శించి సర్వే బృందానికి విద్యార్థిని విద్యార్థులకు తగు సూచనలు అందజేశారు. సర్వే అనంతరం పరీక్ష సామాగ్రి మొత్తాన్ని పాల్వంచలోని నవభారత్ పబ్లిక్ హై స్కూల్లో సీబీఎస్ఈ తరపున జిల్లా కోఆర్డినేటర్ గా ఎన్నికైన నవభారత పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ ఎంవిఎస్.రెడ్డికి అందజేశారు. పరీక్ష విజయవంతం అవటం పట్ల జిల్లా కోఆర్డినేటర్లు ఎం. వెంకటేశ్వరచారి, ఎస్.మాధవరావు, అలాగే సిబిఎస్ఈ బోర్డు రిప్రజెంటేటివ్ దేవేంద్రశర్మ సంతృప్తిని వ్యక్తం చేస్తూ సిబ్బందికి అభినందనలు తెలిపారు.

# మాజీ కౌన్సిలర్ మోరే భాస్కర్ మృతి బాధకరం

### నివాళులర్పించిన డాక్టర్ మద్దెల శివకుమార్



**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) –** తెలంగాణ ఉద్యమ నాయకుడు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్, సీనియర్ దళిత నాయకుడు మోరే భాస్కర్ హఠాత్ మరణానికి భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు, అభ్యుదయ కళా సేవా సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు, కవి సినీగీత రచయిత గాయకులు సమాజసేవకులు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హెూల్డర్ ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బుధవారం రామవరంలోని మోరే భాస్కర్ స్వగృహంలో వారి పార్థివ దేహాన్ని సందర్శించి, పూలమాలలతో ఘనంగా నివాళు లర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చి, ఆదరించి, తమ ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ ప్రప్రథమ నాయకుడు తొగరు రాజశేఖర్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ కాసుల ఉమారాణి, ప్రముఖ న్యాయవాది, నిర్భయ ఆర్గనైజేషన్ కన్వీనర్ మల్లెల ఉషారాణి, మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి, నవ యువ నాయకుడు కొప్పరి నవతన్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

### అదనపు కలెక్టర్ విద్యా చందన



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)–** దివ్యాంగులు వికలత్వ భావనతో ఉండరాదని, ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని అదనపు కలెక్టర్ విద్యా చందన అన్నారు.బుధవారం ఐడిఓసి కార్యాలయంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దివ్యాంగులు వికలత్వ భావనతో ఉండరాదని, పట్టుదల, ప్రతిభతో రాణించాలని ఆమె అన్నారు. దివ్యాంగులు తమ ప్రతిభతో వివిధ రంగాల్లో రాణించి ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తున్నారని ఆమె తెలిపారు. దివ్యాంగుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలో దివ్యాంగుల సంక్షేమానికి ఉపాధి హామీ పథకం ద్వారా దివ్యాంగుల అభివృద్ధి కోసం ప్రత్యేకమైన జాబ్ కార్డు ద్వారా పని దినాలు కల్పిస్తున్నామన్నారు. దివ్యాంగులకు తేలికపాటి పనులు కేటాయించడం, గ్రామానికి దగ్గరగా అత్యధికంగా పని దినాలు కల్పించడం జరుగుతుందన్నారు. 2023 – 24 సంవత్సరానికి గాను జిల్లాలో సుమారు 3000 మందికి 35 వేల పని దినాలు దివ్యాంగులకు ఉపాధి హామీ పథకం ద్వారా కల్పించడం జరిగిందని ఆమె తెలిపారు. క్రైస్తవ సంబంధం లేకుండా అర్హులైన అందరికీ సదరం సర్టిఫికెట్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. మహిళా, శిశు , వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి లేనినా మాట్లాడుతూ సమాజంలో దివ్యాంగులకు ఉన్నతమైన హెూదా కల్పించేందుకు వారిని వివాహం చేసుకునేలాగా అవగాహన కార్యక్రమంలో నిర్వహించాలన్నారు. దివ్యాంగుల అభివృద్ధి కోసం ప్రభుత్వం వినికిడి యంత్రాలు, లాప్టాప్ లు, ఫోన్లు అందజేస్తుందని తెలిపారు.అర్హులైన దివ్యాంగులు ఓబి ఎంఎంఎస్ ద్వారా దరఖాస్తు చేసుకుంటే వారికి అవసరమైన యంత్ర పరికరాలు ప్రభుత్వం మంజూరు చేస్తుందని తెలిపారు. ఎకనామికల్ రిహాబిటేషన్ పథకం క్రింద 2022 –23, 2023 – 24 సంవత్సరానికి గాను జిల్లాలో 56 మందికి ఒక్కొక్కరికి రూ 50 వేలు ఆర్థిక సహాయం చెక్కులను స్థానిక శాసనసభ్యుల మీదుగా అందించడం జరిగిందని ఆమె తెలిపారు. అనంతరం దివ్యాంగులకు నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి మెడల్స్, సర్టిఫికెట్లు బహుకరణతో పాటు దివ్యాంగుల అభివృద్ధికి కృషి చేసిన అసోసియేషన్ సభ్యులు, ఉద్యోగస్తులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ సంజీవరావు, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరచారి, జిల్లా పౌర సంబంధాల అధికారి అజ్గర్ హుస్సేన్, దివ్యాంగుల అసోసియేషన్ సభ్యులు, ఉద్యోగస్తులు, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

## మండల యువజన కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షుడి ఆన్లైన్ ఎన్నిక

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** టేకులపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా మూడ్ పవన్ చౌహన్, ఉపాధ్యక్షుడిగా చిలువేరు చంద్రశేఖర్ ను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన మండలాల యువజన కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల్లో ఆన్లైన్ ఓటింగ్ పద్ధతి ద్వారా పోటీల్లో ఎన్నికైనట్లు తెలిపారు. ఎన్నిక పట్ల పలువురు మండల కాంగ్రెస్ నాయకులు అభినందనలు తెలిపారు.





# దాకా నగేష్ ఆధ్వర్యంలో మాజీ సిఎం రోశయ్య వర్ధంతి



**కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) –** ఆర్యవైశ్య పితామహుడు మరియు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య మూడవ వర్ధంతి ఆర్యవైశ్య మహాసభ కొత్తగూడెం పట్టణ అధ్యక్షుడు దారా నగేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం కొత్తగూడెం ఆర్యవైశ్య అన్నదాన సత్రంలో రోశయ్య చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మిట్టపల్లి పాండురంగారావు, పల్లపోతు శ్రీనివాసు (రైస్), చుంచుపల్లి ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు వారణాసి సురేష్, కొదుమూరి సురేష్, నరేంద్రుల రుషికుమార్, కొయ్యడ నగేష్, కూరా ప్రసాద్, దారా కిరణ్కుమార్, పసుమర్తి అనంతం, డి.ఎస్.ఎస్.వి.ఎం.కె.బాబు (దారా శ్రీనివాస్), కొదుమూరి సత్యనారాయణ (సూర్య ప్యాలెసు), తమ్మిశెట్టి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎం ఈ ఓ ఆధ్వర్యంలో బాలబాలికలకు నిర్వహించిన జాతీయ సాధన పరీక్ష





**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** విద్యార్థుల సామర్థ్యాలను దేశస్థాయిలో ఏ విధంగా ఉందో తెలుసుకోవడం కోసం నిర్వహించే జాతీయ సాధన పరీక్షకు ఎంపిక కాబడిన ఇల్లందు లోని మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, ఎమ్మార్జీ నారాయణ హై స్కూల్, కొమరారం హైస్కూల్, ఎంపి యుపిఎస్ సత్యనారాయణపురం, సింగరేణి హై స్కూల్ ,ఇల్లందు ట్రైబల్ సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ హై స్కూల్ సుదిమల్ల ( కారేపల్లి) ఆరు పాఠశాలలో నేషనల్ అచీవ్మెంట్ సర్వే టెస్ట్ 2024 , 6 పాఠశాలలో ఇల్లందు ఎంఈఓ టీవీఆర్ఎన్ స్వామి ఆధ్వర్యంలో బుధవారం పరీక్షలు నిర్వహించబడ్డాయి. ఈ పరీక్ష నిర్వహణకు బయట నుంచి వచ్చిన ప్రభుత్వ పరిశీలకులు, ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్స్ పరీక్షలను కండక్ట్ చేశారనీ ఎం ఈ ఓ స్వామి తెలిపారు. గతంలో ఈ నేషనల్ ఎచీవ్మెంట్ సర్వే టెస్ట్ కోసం మూడు ప్రాక్టీస్ టెస్టులు మండలంలోని అన్ని పాఠశాల బాలబాలికలకు అందరికీ నిర్వహించబడ్డాయని, నేడు ఎంపిక కాబడిన ఆరు పాఠశాలలకు ఈ రోజున బుధవారం అసలైన టెస్ట్ జరిగిందని తెలిపారు. బయట నుంచి వచ్చిన పరిశీలకులకు ఇన్వెస్టిగేటర్లకు ఆయా పాఠశాలల యాజమాన్యాలు భోజన వసతులను కల్పించినట్లు ఎంఈఓ స్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాంటిస్సోరి హై స్కూల్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్, పాఠశాల హెడ్మాస్టర్ బిజ్జు, ఎమ్మార్జీ నారాయణ కరస్పాండెంట్ ఓంగోరి శ్రీనివాస్, సింగరేణి హై స్కూల్ ఉపాధ్యాయులు బొద్దుల శ్రీను, ఉపాధ్యాయులు అధ్యాపకులు పాల్గొన్నారు.

## సింగరేణి జీఎంను మర్యాద పూర్వకంగా కలిసిన హథిరామ్ నాయక్



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు సింగరేణి జిఎం ఆఫీస్ లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన జనరల్ మేనేజర్ వీసం కృష్ణయ్యను బిజెపి నాయకులు హాథిరాం నాయక్ వారి ప్రతినిధి బృందం బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకే ఇచ్చి శాలువా తో సత్కరించారు. ఈ సందర్భంగా జిఎం వీసం కిష్టయ్య తో మాట్లాడుతూ సింగరేణి ఓపెన్ కాస్ట్లో గిరిజన నిరుద్యోగ యువతకు కాంట్రాక్టు ఉద్యోగాలు కల్పించాలని, సేఫ్ నిధులతో గిరిజన గ్రామాలకు మౌలిక వసతుల కల్పించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు రూరల్ బీజేపీ అధ్యక్షులు జరుపుల రామచందర్ నాయక్, కోదండరాం నాయక్ ,చరణ్ ప్రశాంత్ అనిల్ పాల్గొన్నారు.

## విద్యాశాఖ అధికారికి సమ్మె నోటీస్ అందజేత



**కరకగూడెం సూర్య ( మేజర్ న్యూస్ )-** కరకగూడెం మండల సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం తరపున డిసెంబర్ 6, 7 తేదీలలో జిల్లా కేంద్రాలలో రిలే నిరాహార దీక్షలు, ప్రభుత్వం చర్చలకు దిగిరాకపోతే డిసెంబర్9 నుండి సమ్మెకు వెళ్తున్నామని సమ్మె నోటీస్ ను ఎంఇఓకి అందించటం జరిగింది. దీనిలో భాగంగానే సమగ్ర శిక్ష జిల్లా ఉపాధ్యక్షులు జయబాబు గారు మాట్లాడుతూరాష్ట్ర సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం పిలుపుమేరకు రాష్ట్రంలోనే అన్ని జిల్లా కేంద్రాలలో 6,7 తేదీల్లో జిల్లా కేంద్రాల లో రెండు రోజులు నిరాహార దీక్షలు చేస్తూ చర్చలకు ప్రభుత్వం దిగిరాకపోతే డిసెంబర్ 9 నుండి రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల అందరూ సమ్మెకు వెళ్తున్నామని ఉద్యోగులందరూ కదిలి రావాలని పిలుపునివ్వడం జరిగింది. ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి లేదా తక్షణమే పే స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు డి గురవయ్య , ప్రధాన కార్యదర్శి విష్ణుమూర్తి, మండల మహిళా వర్కింక్ ప్రెసిడెంట్ వసుధ, కోశాధికారి విజయ కుమారి, టీచర్స్ సంధ్య, ప్రవీణ సీఆర్పీలు సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే జారె



**అశ్వారావుపేట సూర్య, మేజర్‌న్యూస్)-** స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోడ్డు ప్రమాద బాధితులను స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పరామర్శించారు. బుధవారం ఉదయం వ్యవసాయ కూలీలతో వెళు తున్న ఆటో మండలంలోని ఆసుపాక నుండి అశ్వారావుపేట వైపు వస్తుండగా తిమ్మాపురం ప్రాంతంలో కుక్క అడ్డు రావడంతో ఆటో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో గాయపడిన వారిని క్షతగాత్రులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ వైద్యశాలకు వెళ్ళి వారిని పరామర్శించి మెరుగైన వైద్యం అందించాల్సిందిగా వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్, సుంకవల్లి వీరభద్రం, రాంబాబు తదితరులు ఉన్నారు.

## పేటలో రోశయ్య వర్ధంతి కార్యక్రమం



**అశ్వారావుపేట సూర్య, మేజర్‌న్యూస్)-** మాజీ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య వర్ధంతి కార్యక్రమాన్ని అశ్వారావుపేట మండల, పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక భద్రాచలం రోడ్‌లోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆర్థికమంత్రిగా, ముఖ్యమంత్రిగా, గవర్నర్‌గా రోశయ్య చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు శీమకుర్తి వెంకటేశ్వరావు, కొణిజర్ల ఉమామమేశ్వరరావు, జల్లిపల్లి దేవరాజ్, శీమకుర్తి సుబ్బారావు, సత్యవరపు బాలగంగాధర్, సంకా ప్రసాదరావు, గుప్త తదితరులు పాల్గొన్నారు.

## మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా చంద్రశేఖర్



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** టేకులపల్లి మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా చిలువేరు చంద్రశేఖర్ ను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన మండలాల యువజన కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల్లో ఆన్లైన్ ఓటింగ్ పద్ధతి ద్వారా పోటీల్లో ఎన్నికైనట్లు తెలిపారు. ఎన్నిక పట్ల పలువురు మండల కాంగ్రెస్ నాయకులు అభినందనలు తెలిపారు.

## పలు అభివృద్ధి పనుల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జారె







**అశ్వారావుపేట సూర్య, మేజర్‌న్యూస్)-** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మొదటి సంవత్సరం పూర్తయిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రజా విజయోత్సవాలు నియోజకవర్గాల వ్యాప్తంగా అభివృద్ధి పనుల జాతరలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ బుధవారం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలో పాల్గొన్నారు. అశ్వారావుపేట మండలంలోని నారవారిగూడెం, నారవారిగూడెం కాలనీ, అశ్వారావుపేట, ఊట్లపల్లి, వినాయకపురం, మల్లాయిగూడెం, కావడిగుండ్ల, పెంచికలపాడు, గాండ్లగూడెం, బచ్చువారిగూడెం, గుమ్మడవల్లి, కోయరంగాపురం, నారాయణపురం, ఆసుపాక, కొత్తమామిళ్లవారిగూడెం, తిరుమలకుంట గ్రామాలలో నూతనంగా రూ. 6. 80కోట్లతో నిర్మించిన సిసి రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన కళ్యాణలక్ష్మీ, షాదీముభారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు 85 పలువురు లబ్ధిదారులకు అందించారు. అదే విధంగా రూ. 40 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామపంచాయతీ నూతన భవనాలు రామన్నగూడెం, మల్లాయిగూడెం గ్రామాలలో ప్రారంభోత్సవం చేశారు. తిమ్మాపురం వద్ద ఫారెస్ట్ అటవీశాఖ ద్వారా నాటిన 50 హెక్టర్లలో నూతన ప్లాంటేషన్‌ను, కావడిగుండ్ల గ్రామంలో పూర్తి వసతులతో నిర్మించిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్స్ రెసిడెన్షియల్ క్వార్టర్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అక్కడ నుండి ఎమ్మెల్యే దత్తత గ్రామం చెన్నాపురం సందర్శించి రూ. 1. 06కోట్లతో నిర్మిస్తున్న సీసీ రోడ్లు డ్రైనేజీలు మంచినీటి వసతుల పనులను పరిశీలించారు. గ్రామానికి త్వరలోనే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అదే గ్రామంలో రోడ్డు నిర్మాణంలో స్థలం కోల్పోతున్న సోడెం దుర్గారావుకి ఇంటిస్థలం కోసం స్వయంగా ఆర్థిక సహాయం అందిస్తానని అన్నారు. పెద్దవాగు ప్రాజెక్ట్ రింగుబండ పనులు పరిశీలన: మండల పర్యటనలో ఉన్న ఎమ్మెల్యే జారె మండలంలోని పెద్దవాగు ప్రాజెక్టును పరిశీలించారు. స్థానిక రైతులు అధైర్య పడొద్దు ఏ ఒక్కరికీ నష్టం జరగదని రైతులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్, సుంకవల్లి వీరభద్రరావు, తుమ్మ రాంబాబు, జూపల్లి ప్రమోద్ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు పక్కా గృహాలు మంజూరు చేయాలి

**గత ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇళ్లలో అవకతవకలకు పాల్పడింది**

**సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథ డిమాండ్**



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) –** మండలంలోని అన్నారు పాడు గ్రామంలో బుధవారం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా జూలూరుపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో అర్హులైన పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం పక్కా గృహాలు మంజూరు చేయాలని పేదలతో సమావేశం నిర్వహించారు. సమావేశాన్ని ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా సంయుక్త మండల కార్యదర్శి బానోతు ధర్మ మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల్లో ఇంటి స్థలాలు లేని పేదలు,ఇంటి స్థలాలు ఉన్నా..పక్క గృహాలు లేని పేదలు అనేకమంది ఉన్నారని తెలిపారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపకాల్లో అవకతవకలకు పాల్పడిందన్నారు.పేదలకు ఇళ్ల మంజూరులో పూర్తిగా విఫలం చెందిందని,అందుకే ప్రజాగ్రహానికి గురైందని తెలిపారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరం కాలం పూర్తయినా పేదలకు ఇళ్లు మంజూరు చేయలేదని,ఇళ్ల స్థలాలు కేటాయించ లేదని తెలిపారు.గత ప్రభుత్వం అవలంబించిన విధానాన్నే కాంగ్రెస్ ప్రభుత్వ కొనసాగిస్తోందని,పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేయడంలో విఫలమయ్యారని ఆరోపించారు. మండలంలోని అన్ని గ్రామాలలో అనేకమంది పేదలు ఇల్లు లేక వర్షానికి,చలికి అనేక ఇబ్బందులు పడుతున్నారని,పేదలను గుర్తించి ఇళ్లస్థలాలు కేటాయించి పక్కా గృహాలు మంజూరు చేయాలని డిమాండ్ చేసారు.గత ప్రభుత్వం 10 సంవత్సరాలుగా రేషన్ కార్డులు మంజూరు చేస్తామని చెప్పి ఇవ్వలేదని,తక్షణమే పేదలను గుర్తించి రేషన్ కార్డు,అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ప్రతి ఒక్కరికి రూ 10 లక్షలు ఇచ్చి పక్కా గృహాలు నిర్మాణం చేపట్టాలని ధర్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బానోతు ధనమంతరావు,బి జవహర్లాల్,బానోతు ఈరు,బోడా కంసలి, హారతి,బి రాము, హనుమ, పుటాని, దేవి, బలరాం, నరసింహా తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గ్యారంటీల గారడి మీద ఛార్జి షీట్ విడదల చేసిన ..పానిశెట్టి వెంకటేశ్వర్లు



**పాల్వంచ , సూర్య(మేజర్ న్యూస్) :**బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు లో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణం లో కాంగ్రెస్ పార్టీ గ్యారింటీల మీద 6 అబద్దాలు ..66 మోసాలు మీద బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఛార్జి షీట్ విడదల చెయ్యడం జరిగినది. ఛార్జి షీట్ విడుదల అనంతరం బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి, సభ్యత్వ జిల్లా కన్వీనర్ పొనిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతు సంవత్సరం క్రితం తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అనేక హామీలు ఇచ్చి వందరోజుల్లో ఇచ్చిన హామీలు తీరుస్తాం అని ప్రజలను మభ్య పెట్టి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ చేసిన వాగ్దానాలను తుంగలోకి తొక్కి ప్రజలను మోసం చేసినదన్నారు.ఇల్లు లేని పేదలకు ఇండ్ల స్థలాలు ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన తరువాత పేదల భూములు లాక్కునే పనిలో ఉందన్నారు.విద్యార్థుల కు నిరుద్యోగులకు పరీక్షా విషయం లో ఉద్యోగ కల్పన విషయంలో పూర్తిగా విఫలం అయినదన్నారు.మహాలక్ష్మి అని మహిళలను ఈ ప్రభుత్వం మోసం చేసిందని మహిళలకు ప్రతి నెల ఇస్తానన్న రూ 2500 జాడే లేదనన్నారు.వృద్దులకు ప్రతి నెల రూ 4000 వేల పెన్షన్ ఇస్తానని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పిందన్నారు..ఆస్పత్రులకు బకాయిలు చెల్లించలేని ప్రభుత్వం తద్వారా పేదలకు అందని ఉచిత వైద్య సహాయం అని అన్నారు.కెసిఆర్ హాయంలో దోపిడీకి కిటికీలు తెరిస్తే రేవంత్ ప్రభుత్వం తలుపులు తెరిచిందన్నారు.కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతో జరిగే అభివృద్ధి తప్ప ఈ రాష్ట్ర ప్రభుత్వం చేసేది శూన్యం అని అన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారు అని సంవత్సరం లోనే ఈ ప్రభుత్వం మీద ప్రజలకు విశ్వాసం పోయినది అని అందుకే బీజేపీ పార్టీ నరేంద్ర మోడీ నాయకత్వాన్ని ప్రజలు బలంగా కోరుకుంటున్నారని అందుకే ప్రజలు బీజేపీ పార్టీ సభ్యత్వాలు స్వచ్చందంగా తీసుకుంటున్నారని అన్నారు. బీజేపీ పార్టీ ప్రజా సమస్యల మీద నిత్యం పోరాటం చేస్తుందని ఇప్పడికైనా ప్రభుత్వం కళ్ళు తెరచి ప్రజలకు సకాలం లో సంక్షేమ పథకాలు అందించాలని అభివృద్ధి అందించాలన్నారు ఈ కార్యక్రమం లో బీజేపీ పాల్వంచ పట్టణ మాజీ అధ్యక్షులు గంధం ప్రసాద్ గౌడ్,ఎస్సి మోర్చ నాయకులు కటికల రంజిత్, పట్టణ ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు ,పట్టణ ప్రధాన కార్యదర్శి మాదారపు లక్ష్మణ్ ,గిరిజన మోర్చ జిల్లా కార్యదర్శి మాలోత్ ప్రశాంత్ నాయక్ ,కిషన్ మోర్చ మండల అధ్యక్షులు దాసరి రమేష్,మాజీ మండల ప్రధాన కార్యదర్శి ధరావత్ నరేష్ ,మల్లెల శ్రీను,%ం౨% జలీల్,మాలోత్ మురళి,తోట శ్రీను,గార్లపాటి కిరణ్,తంబళ్ళ వెంకన్న,కాంద్రతి శ్రీను,వరక సత్యం,అఖిల్ లు పాల్గొన్నారు

# ఘనంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం




శరణు ఘోష తో మార్మోగిన మర్కోడు గ్రామం

**ఆళ్ళపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** మండల పరిధిలోని మర్కోడు గ్రామంలో అయ్యప్ప దీక్షదారుల పడిపూజ కార్యక్రమం అలాగే ఇరుముడి కార్యక్రమం మర్కోడు గురు స్వాములు రణం మల్లికార్జున్ శ్రీను సుబ్బారావు రమేష్ స్వాముల ఆధ్వర్యంలో గురుస్వామి నటరాజు స్వామి శాస్త్రోత్రంగా వేదమంత్రాలు నడుమ వైభవోపేతంగా నిర్వహించారు. ఈ మేరకు మంగళవారం రాత్రి శ్రీ హరిహరసత అయ్యప్ప స్వామి పదినెట్టాంబడి పూజ కార్యక్రమం నిర్వహించి అయ్యప్ప స్వామికి వివిధ రకాల పువ్వులతో వివిధ రకాల సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామి భజన సంకీర్తనలతో మర్కోడు గ్రామం మారుమోగిపోయింది. బుధవారం ఉదయం 6 గంటలకు అయ్యప్ప దీక్ష దారులకు నటరాజు గురు స్వామి సుప్రభాత సేవ అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి ఇరుముడి ఇరుముడిలు కట్టడం జరిగింది. అనంతరం ఈ ఇరుముడి కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు మర్కోడు అఖిలభారత అయ్యప్ప సేవా సమితి అలాగే దాతల సహకారంతో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అయ్యప్ప దీక్ష దారులను గ్రామ పొలిమేర వరకు డప్పు వాయిద్యాల నడుమ ఊరేగింపుగా శబరిమలైకి సాగనంపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప దీక్ష దారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## విసంపల్లిపై ఆరోపణలు అవాస్తవం

### వెంకటేశ్వర్లు, నవీన్

**చర్ల, సూర్య (మేజర్ న్యూస్)–** నిస్వార్ధ రాజకీయానికి మారుపేరుగా 30 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో ఎన్నో ఒడిదుడుకులను అధిగమించి బహుజన సమాజ్ పార్టీ అభివృద్ధికై అహర్నిశలు పాటుపడుతున్న బిఎస్పీ సీనియర్ నాయకులు విసంపల్లి నరసింహారావు పై కొందరు వ్యక్తులు చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని ఆ పార్టీ సీనియర్ నాయకులు గోడేటి వెంకటేశ్వర్లు, వల్లెపోగు నవీన్ అన్నారు. ఈ మేరకు బుధవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. నిరంతరం బహుజన రాజ్యం కోసం తపిస్తూ 30 సంవత్సరాలుగా పార్టీకి సేవలందిస్తూ జీవితాన్ని పార్టీకి అంకితం చేసిన నాయకుడిపై నిందలు మోపడం తగదని హితవు పలికారు. భద్రాచలం నియోజకవర్గంలో కొందరు స్వార్ధపరులు నాయకులుగా చెలామణి అయ్యేందుకు ఎంతో నిజాయితీ కలిగిన విసంపల్లి నరసింహారావు పై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. తానే పైచేయిగా ఉండాలనే ఆలోచనతో ఒక వ్యక్తి పార్టీలో చిచ్చు పెడుతూ పార్టీ కార్యకర్తలనం అవమానాలకు గురి చేస్తూ ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నాడన్నారు. దేశవ్యాప్తంగా పార్టీ కమిటీలు రద్దయ్యాయని కానీ ఆ వ్యక్తి మాత్రం మరొక పార్టీనుంచి వచ్చిన వ్యక్తిని హడావుడిగా పార్టీలోకి చేర్చుకుని వెంటనే పదవి కట్టబెట్టడం పార్టీ శ్రేణులను ఎంతో విస్మయానికి గురి చేసిందని అన్నారు. నిస్వార్ధంగా పనిచేసే నాయకులపై కేవలం తమ స్వలాభం కోసం అవాస్తవ ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో విసంపల్లి నరసింహారావు కుటుంబ సమేతంగా ప్రచారం చేశారని, గత అసెంబ్లీ ఎన్నికలలో బీఎస్పీ అభ్యర్థి గెలుపు కోసం అలుపెరగక ప్రచారం చేశామని గుర్తు చేశారు. పార్టీ శ్రేణుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఆరోపణలు చేసిన వ్యక్తులపై రాష్ట్ర నాయకత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. లేకుంటే భద్రాచలం నియోజకవర్గం లో బిఎస్పి సంక్షోభాన్ని చవిచూడవలసి వస్తుందన్నారు.

## కిన్నెరసాని క్షేత్రాధికారి రెసిడెన్షియల్ బిల్డింగ్ ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) –** కిన్నెరసాని క్షేత్రాధికారి రెసిడెన్షియల్ బిల్డింగ్ ను కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు బుధవారం ప్రారంభించారు. తొలుత ప్రపంచ వన్యప్రాణి సంరక్షణా దినోత్సవం సందర్భంగా పాల్వంచ వన్యప్రాణి డివిజన్ నుంచి వన్యప్రాణులను, అటవీ అగ్ని ప్రమాదాలను నివారించాలని తెలియజేస్తూ మోటార్ సైకిల్ ర్యాలీ కిన్నెరసాని జింకల పార్కు వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అటవీ సంరక్షణ చర్యలు పటిష్టంగా అమలు పరచాలని అదేవిధంగా ఆర్ ఓ ఎఫ్ ఆర్ టైటిల్ హక్కు పత్రాలు గల రైతులకు తగిన సదుపాయాలు కల్పించాలన్నారు. గ్రామీణ నిరుపేద గిరిజన కుటుంబాలకు సహాయ సహకారాలు అందించాలన్నారు.అటవీ ప్రాంతంలో సంభవించే అగ్ని ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వ ప్రజాపాలన విజోత్సవంలో భాగంగా కిన్నెరసాని డీర్ పార్క్ లో జిల్లా అటవీ అధికారి , ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్, వైల్డ్ లైఫ్ కిన్నెరసాని, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్స్ సిబ్బంది హాజరయ్యారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అటవీశాఖ అధికారి జి. కిష్టగౌడ్ ఐఎఫ్ఎస్ ప్రపంచ వన్యప్రాణి సంరక్షణ దినోత్సవం సందర్భంగా వన్యప్రాణులను సంరక్షించుకోవడం, అక్రమ అటవి పోడు వ్యవసాయం జరగకుండా నివారణ చర్యలు తీసుకోవడం, అడవిలో అగ్ని ప్రమాదాల నివారణా చర్యలు చేపట్టడం గురించి అధికారులకు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో బి.బాబు, డి.సి.ఎఫ్ వైల్డ్ లైఫ్ మేనేజ్మెంట్ కిన్నెరసాని విభాగం పాల్వంచ, కవిత మాధురి, కిరణ్ కుమార్, జస్వంత్ ప్రసాద్, కనకమ్మ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్స్, డివిజన్ సిబ్బంది పాల్గొన్నారు.

## మోరే భాస్కర్‌కు నివాళి అర్పించిన ఇల్లందు బీ ఆర్ఎస్ నాయకులు



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** బీఆర్ఎస్ పార్టీ ఫౌండర్ మెంబర్, కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ మోరే భాస్కరరావు ఆకస్మిక మృతి పట్ల ఇల్లందు టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ ఫౌండర్ సభ్యులు దిండిగల రాజేందర్, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఇల్లందు ఏరియా మహమ్మద్ జాఫర్ హుస్సేన్, పార్టీ సీనియర్ నాయకులు లకావత్ దేవులాల్ నాయక్, టేకులపల్లి మండల అధ్యక్షులు బొమ్మెర వరప్రసాద్ ఉద్యమ నాయకులు తీగలపల్లి మండల నాయకులు కిరణ్ కుమార్ ఇల్లందు ఉపాధ్యక్షులు అబ్దుల్ నబీ పట్టణ నాయకులు జిన్నారపు రాజేష్ మండల కో ఆప్షన్ మాజీ మెంబర్ ఎస్కే ఘాజీ మునిగంటి శివ తదితరులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అనంతరం వారు కొత్తగూడెంకు వెళ్లి బొమ్మల ప్రసాద్ పార్థివ దేహం పై పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉద్యమ సీనియర్ నాయకుడు లకావత్ దెవిలాల్ నాయక్, ఇల్లందు ఏరియా వైస్ ప్రెసిడెంట్ జాఫర్ హుస్సేన్, టేకులపల్లి మండల అధ్యక్షుడు బొమ్మెర వరప్రసాద్, ఉద్యమ నాయకుడు, టేకులపల్లి మండల నాయకుడు కుమారి కిరణ్ కుమార్, ఇల్లందు ఉపాధ్యక్షుడు అబ్దుల్ నబీ గిన్నారపు రాజేష్, మండల కో ఆప్షన్ మాజీ మెంబర్ ఎస్ కే ఘాజీ, మునిగంటి.శివ స్థానికులు పాల్గొన్నారు.

## సింగరేణి జిఎంను మర్యాద పూర్వకంగా కలిసిన బిజెపి నాయకులు



**టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) –** ఇల్లందు ఏరియా సింగరేణి జిఎంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వీసం కృష్ణయ్యను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి, శాలువాతో సత్కరించారు. సింగరేణి ఓపెన్ కాస్ట్ తో గిరిజన నిరుద్యోగ యువతకు కాంట్రాక్టు ఉద్యోగాలు కల్పించాలని, సేఫ్ నిధులతో గిరిజన గ్రామాలకు మౌలిక వసతుల కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిటిఈడబ్ల్యూఏ రాష్ట్ర అధ్యక్షులు, టీఎస్ పిటిఎఫ్ రాష్ట్ర సహాయ అధ్యక్షులు వి.హతిరామ్‌నాయక్, ఇల్లందు రూరల్ బీజేపీ అధ్యక్షులు జరుపుల రామచందర్ నాయక్, కోదండరాం నాయక్, చరణ్, ప్రశాంత్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ..




**దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) –** మండల కేంద్రంలోని పెద్దబజారులో స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయంలో నిర్వహించిన అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమంలో అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ పాల్గొని స్వాముల ప్రత్యేక పూజా కార్యక్రమాలు మరియు నెయ్యి పోసే కార్యక్రమాలను నిర్వహించారు ఈ సందర్భంగా స్వాములతో ముచ్చటించి శబరిమలై వెళుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు ఈ క్రమంలోనే ప్రయాణంలో జాగ్రత్తలు వహించాలని సూచించారు అనంతరం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కు శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి దేవాలయ చైర్మన్ పసుమర్తి రామభద్రం, పట్టణ కాంగ్రెస్ నాయకులు చిన్నశెట్టి యుగంధర్, పర్వతనేని ప్రసాద్, ఉద్యమనేత ముళ్ళపూడి వెంకటేశ్వరరావు, పగడాల రాంబాబు, రొయ్యల కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దివ్యాంగుల ప్రపంచ దినోత్సవం

### ఆధునిక పరికరాలతో దివ్యాంగులకు శిక్షణ

### బుధ, శనివారం ఆధునిక పరికరాల విద్యా విధాన కార్యక్రమం

### ఐఈఆర్పి విద్య కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు




**ఆళ్ళపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) –** మండల కేంద్రంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవిన్ని బుదవారం ఘనంగా నిర్వహించడం జరిగిందని, ఐఈఆర్పి సమ్మిళిత విద్య కోఆర్డినేటర్ టీచర్ పుట్ట వెంకటేశ్వర్లు తెలిపారు. దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి కొమరం శాంతారావు, ఎంపీపీఎస్ ఎచ్ఎం శ్రీనివాసరావు పాల్గొన్నారు. దివ్యాంగులకు ప్రతి బుధవారం ఫిజియోథెరపీ కార్యక్రమం నిర్వహించడం, ప్రతి శనివారం ఇంటికే పరిమితమైన పిల్లలకు ప్రత్యేక విద్యా విధానం నిర్వహించడం శుభ పరిణామం అన్నారు. అలాగే 0–18 సంవత్సరాలలోపు చిన్నారి దివ్యాంగులకు ప్రభుత్వం ఆధ్వర్యంలో అందిస్తున్న కార్యక్రమాలు ఏ విధంగా, ఏమేమి అందుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. ఐఈఆర్పి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 0–18 సంవత్సరాలలోపు దివ్యాంగులకు పాఠశాలలో అడ్మీషన్లను ఇప్పించి, వారి శ్రేయస్సు అభివృద్ధికి కృషిచేయడం, అదేవిధంగా పిల్లలకు. పాస్పోర్ట్ అలవెన్స్, ఎక్స్ కార్ట్, రీడర్ అలవెన్స్, స్కాలర్షిప్ తదితర విధాలుగా లబ్ధిచేకూరిలా అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలకు రాలేక మంచానికి పరిమితం అయిన పిల్లలకు ప్రతి శనివారము ఇంటి నమూనా విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. దివ్యాంగులకు ప్రత్యేక ఆధునిక పరికరాలతో శిక్షణ ఇస్తూ, వారిని చైతన్యవంతం చేసేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల హెచ్ఎం శ్రీనివాసరావు, సిబ్బంది హైమవతి, ఐఈఆర్పి పుట్ట వెంకటేశ్వర్లు, సర్వేశ్వరరావు, ఎంఐఎస్, ఎంఆర్సి సిబ్బంది, సీసీఓలు, తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగ దినోత్సవం



**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్ న్యూస్)–** అంతర్జాతీయ దివ్యాంగ దినోత్సవం సందర్భంగా మంగళవారం రాత్రి మెప్మా ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ శేషాంజనేయ స్వామి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. దివ్యాంగ పిల్లలు సాధారణ పిల్లలతో పాటు సమానంగా రాణించాలన్నారు. అనంతరం దివ్యాంగ పిల్లల కొరకు ఏర్పాటు చేసిన సాంస్కృతిక పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే సెంట్రల్ కమిటీ సభ్యులు వైశ్రీనివాస్ రెడ్డి, మెప్మా సభ్యులు ,దివ్యాంగ పిల్లలు, తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## జాతీయ లోకదాలత్ లో కాంపౌండబుల్ కేసులు అధిక సంఖ్యలో పరిష్కరించాలి

**న్యాయమూర్తి కే.సాయి శ్రీ**



**కొత్తగూడెం టౌన్, సూర్య(మేజర్న్యూస్) –** ఈనెల 14వ తేదీన జరగబోయే జాతీయ గిన్నెలు కాంపౌండ్ కేసులు అధిక సంఖ్యలో పరిష్కరించాలని న్యాయమూర్తి కే శిరీష పోలీస్ అధికారులను కోరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టులోని రెండవ అదనపు జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్ట్ లో పోలీస్ స్టేషన్ల వారీగా వివిధపెండింగ్ కేసులు ఎన్ని ఉన్నాయని ఎన్ని కాంపౌండబుల్ కేసులు, రాజీకి అనుకూలమైన ఎక్కువ కేసులు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్నో లావణ్య,ది విశ్వశాంతి, కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రహమాన్,టూ టౌన్ ఎస్ హెచ్ ఓ టి.రమేష్ కుమార్,3 టౌన్ ఎస్హెచ్ఓ కే. శివ ప్రసాద్, చుంచుపల్లి ఎస్ హెచ్ ఓ ఆర్. వెంకటేశ్వర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు ఎం.రవి కుమార్, ఎం.రమాదేవి, పి. ప్రసాద్, కే. సుమన్ కోర్టు డ్యూటీ కానిస్టేబుళ్లు తదితరులు హాజరయ్యారు.

## ఈనెల 10 ,11 ,12 తేదీలలో యువకులకు మండల సీఎం కప్ పోటీలు



**ఎంపీడీవో ధన్సి సింగ్.**

**ఇల్లందు టౌన్, సూర్య( మేజర్ న్యూస్)–** ఈనెల 10, 11 ,12 తేదీలలో ఇల్లందు మండల కేంద్రంలో జెకె సింగరేణి హై స్కూల్ గ్రౌండ్లో యువకులకు సీఎం కప్ ఆటల పోటీలు నిర్వహించబడుతున్నాయని ఇందుకుగాను ఆన్లైన్లో తమ తమ పేర్లు నమోదు చేసుకోవాలని ఇల్లందు ఎంపీడీవో ధన్సింగ్, ఎమ్మార్వో కోటా రవికుమార్, మండల ఎంఈఓ టివిఆర్ఎన్ స్వామి తెలిపారు. బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎంపిడిఓ దన్సింగ్ మాట్లాడుతూ ఇంటి పేరుతో యువతీ యువకుల పేర్లు డేట్ అఫ్ బర్త్ వయస్సు, మొబైల్ నెంబరు, ఆధార్ నెంబరు, ఈమెయిల్ ఐడి, డిస్టిక్ జిల్లా, మండలం ,గ్రామం, అప్లోడ్ ఆధార్ ఫోటో ఉండాలని కోరారు. పాఠశాల పుట్టిన తేదీ సర్టిఫికెట్ లేదా స్కూల్ బోనఫైడ్ కావాలన్నారు. మండల క్రీడా పోటీలలో పాల్గొనే యువకులు ఆన్లైన్లో పేరు నమోదు చేసుకునుటకు ఆన్లైన్ కేంద్రాలకు వెళ్లి వివరాలు తెలుసుకోవాలని నమోదు చేసుకోవాలని అధికారులు కోరారు. ఈ సమావేశంలో ఎంఈఓ టీవీ ఆర్ఎన్ స్వామి, ఎమ్మార్వో కోటా రవికుమార్ ఎంపీడీవో దన్ సింగ్,ఎస్ఐ నాగుల మీరా ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలకు సిద్ధం కండి







**ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి**

**మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల, ఆళ్ళ మురళి**

**చుంచుపల్లి మండల ముఖ్య కార్యకర్తల సమావేశం**

**చుంచుపల్లి,సూర్య(మేజర్ న్యూస్)–** కాంగ్రెస్ కార్యకర్తలను ప్రభుత్వంలో భాగస్వాములను చేయాల్సిన సమయం ఆసన్నమైందని మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, అన్నారు. బుధవారం మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో చుంచుపల్లి మండల కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన వారు మాట్లాడుతు 2023 అసెంబ్లీ ఎన్నికలు మొదలు సింగరేణి ఎన్నికలు, లోక్ సభ ఎన్నికలు, ఎమ్మెల్సీ ఎన్నికల్లో కొత్తగూడెం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సత్తా ఏమిటనేది బీఆర్ఎస్, బీజేపీ లకు రుచి చూపించి నియోజకవర్గంలో కాంగ్రెస్ కు తిరుగులేదని చాటి చెప్పామన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో అదే జోష్ చూపించాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలకు అందుతున్న సంక్షేమ ఫలాలను ప్రతి ఒక్కరికి తెలియ చెప్పి స్థానిక ఎన్నికల్లో క్లిన్ స్విప్ చేయాలనీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ కు ప్రజలు ఓటు ద్వారా బుద్ధి చెబుతున్నా కూడ గులాబీ పార్టీ నేతల బుద్ధి మాత్రం మారలేదని, ప్రజలకు అందుతున్న పథకాలపై పిచ్చి కూతలు కూస్తున్నారని, వారికి పంచాయతీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించి బుద్ధి చెబుతామన్నారు. తెలంగాణ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం వైపు మొగ్గు చూపుతున్నారని, గత 4 ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు మొదలుకుని ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికల వరకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు చాలా కష్టపడ్డారని, ఇప్పుడు రానున్న స్థానిక ఎన్నికల్లో వాళ్ళను గెలిపించుకునే బాధ్యత తమపై ఉందని దాన్ని సమిష్టిగా పంచి మిమ్మల్ని గెలిపిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను గ్రామీణ ప్రాంతాల్లో ప్రచారం చేయాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మహిళలకు ఉచిత బస్సు సదుపాయం, ప్రత్యేకంగా మహిళల కోసం ఉచిత విద్యుత్, రూ.500 కే సిలిండర్, రైతుల విషయానికి వస్తే దేశంలో ఎక్కడా లేనివిధంగా రుణమాఫీ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. అదేవిధంగా వరి ధాన్యానికి రూ.500 బోనస్, పేద ప్రజల కోసం వైద్య సేవలను ఉద్దేశించి ఆరోగ్యశ్రీని మెరుగుపరచడం, కళ్యాణ లక్ష్మి, సీఎం సహాయ అనేది కార్యక్రమాలను పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి అందిస్తున్నామని వీటిని క్షేత్ర స్థాయిలో తెలియచేయాల్సిన భాద్యత కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే సెంట్రల్ కమిటీ సభ్యులు వైశ్రీనివాస్ రెడ్డి, పెద్దబాబు, చుంచుపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంతోటి పాల్, పూనెం శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ పరంజ్యోతి, మాజీ ఎంపిటీసీ రుక్మిణి, మాజీ ఎంపీపీ బానోత్ కెస్లీ, గొల్ల శ్రీను, పెనగడప నాగరాజు, కనకరాజు, సునీల్, లక్ష్మణ్ నాయక్, మంగీలాల్ నాయక్, వెంకన్న, మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా హరీష్ గెలుపు

**అభినందించిన కాంగ్రెస్ నేత వెంకటరెడ్డి**

**బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్న యువకులు**



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండల కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్ష ఆన్లైన్ ఎన్నికల బరిలో కంచర్ల హరీష్ అత్యధిక ఓట్ల సాధించి భారీ మెజారిటీతో గెలిచారు. ఆన్ లైన్ ఓటింగ్ ప్రారంభమైన నాటి నుంచి మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో యువకులను కలుస్తూ వారిని ఓట్లను అభ్యర్థిస్తూ హరీష్ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. తద్వారా 815 ఆన్లైన్ ఓటింగ్ ద్వారా ఓట్లను సాధించారు. ఎన్నికల లో విజయంసాధించిన కంచర్ల హరీష్ ను జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కంచర్ల హరీష్ తనని అన్ని విధాలుగా ప్రోత్సహించిన ముందుకు నడిపిన వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే జూలూరుపాడు మండల పర్యటించేందుకు కృషిచేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, యువకుల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలందరి విజయమని, తనపై నమ్మకంతో విజయానికి కృషి చేసిన ప్రతీ ఒక్క కాంగ్రెస్ కార్యకర్తకి, నాయకులకు పేరు పేరునా హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు,సొసైటీ డైరెక్టర్ కళ్యాణపు నరేష్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నున్న రంగారావు,ఉమ్మడి జిల్లా యువజన నాయకులు దుద్దుకూరి సుమంత్,వేల్పుల నరసింహారావు,కంచర్ల సూర్య ప్రకాష్ రావు,మాచినేని సత్యనారాయణ,సాయిల కృష్ణయ్య,పోతురాజు నాగరాజు, షేక్ మహబూబ్,మాడుగుల నాగరాజు,మందా దేవేందర్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## బొలెరో,ద్విచక్ర వాహనం ఢీ ఇద్దరికీ తీవ్ర గాయాలు

**గాయపడిన వారిని అంబులెన్స్ ద్వారా ఆసుపత్రికి తరలింపు**



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండల పరిధిలోని రామచంద్రపురం,అనంతారం గ్రామాల మధ్య బొలెరో,ద్విచక్ర వాహనం ఢీకొని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో పోకలగూడెం గ్రామానికి చెందిన రవి,రత్నం అనే ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. పోకల గూడెం నుంచి ఇరుముడి వేడుకలో పాల్గొని డి జె సిస్టంతో జూలూరుపాడు కు వస్తున్న బొలెరో వాహనం,ఖమ్మంలో పురుగు మందులు తీసుకుని టూ వీలర్ బైక్ పై జూలూరుపాడు నుంచి పోకల గూడెం వెళ్లే క్రమంలో ప్రమాదం సంభవించినట్లు స్థానికులు తెలిపారు. ప్రమాదంలో టూ వీలర్ పై ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తుల తల,కాళ్లకు తీవ్ర గాయాలై తీవ్ర రక్తస్రావం అయింది. 108 అంబులెన్స్ ద్వారా కొత్తగూడెం ఆసుపత్రికి తరలించారు. వారి ఆరోగ్య పరిస్థితిపై పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# మందకృష్ణ నోరు అదుపులో పెట్టుకో మతి భ్రమించి మాట్లాడకు పేరం మల్లయ్య

**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**

డిసెంబర్ 4 ఖమ్మం జిల్లా తెలంగాణ రాష్ట్ర రాజధాని సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్లో మాల సింహగర్జన విజయవంతం కావడం తట్టుకోలేక మతి భ్రమించి మాట్లాడుతున్న మంద కృష్ణ మాలలపై విషం చిమ్ముతే మీ అంత చూస్తాము ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కోకన్వీనర్ పేరం మల్లయ్య హెచ్చరించారు బుధవారం ఆయన పత్రిక విలేకరులతో మాట్లాడుతూ మంద కృష్ణ ఉపయోగించే భాష మాలలను రెచ్చకొట్టే విధంగా మాట్లాడుతున్నారు మందకృష్ణ 30 సంవత్సరాలుగా వర్గీకరణ ఉద్యమం జరిపిస్తున్నారని అహంకారం జరిగింది నీ అహంకారం చూసి సంఘస్థాపకులు ఎవరు నీ వెంట లేరు నీ నిజాయితీ ఏమిటో తెలుస్తుంది 30 సంవత్సరాలుగా ఉద్యమం పేరుతో టిడిపి,కాంగ్రెస్, బిజెపి,టిఆర్ఎస్ పార్టీలతో దళిత వ్యతిరేక నాయకులతో ఆటపాటలు పాడి మాలల మీద విషం చెపుతున్నావు దళితుల ఐక్యతను దెబ్బతీస్తున్నారు మోదీ ఉన్నాడు కదా పార్లమెంటులో ఫుల్ మెజార్టీ ఉంది దాదాపు 20 రాష్ట్రాల్లో అధికారం ఉన్న బిజెపి రాజ్యాంగ బద్ధంగా వర్గీకరణ చేయొచ్చు కదా రాజ్యాంగబద్ధంగా వ్యతిరేకరణ చేస్తే మాలలు వ్యతిరేకించరు నిత్యం మాలల మీద విషం కట్టడం బిజెపి ఆర్ఎస్ఎస్ కుట్రల భాగమేనని పేరం మల్లయ్య పేర్కొన్నారు తలారి రాధాకృష్ణ మాట్లాడుతూ మీ స్వార్థ ప్రయోజనాల కోసం మాదిగ జాతి చేస్తున్న ద్రోహం క్షమించదానికి ఆయన పేర్కొన్నారు 58 కులాలు మీ వెంట ఉన్నాయని చెప్పుకుంట



న్నావు గత ఎన్నికల్లో మాదిగ ఉపకులమైన బైండ్లకు చెందిన కడియం శ్రీహరి కుమార్తెను కడియం కావ్య కు టికెట్ ఇస్తే ఈమె మాదిగ కాదు అని వ్యతిరేకంగా పనిచేయడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు కరాటే వేణు గారు మాట్లాడుతూ గడ్డం వివేక్ వెంకటస్వామి పై అనుచిత వాక్యాలు చేయటం సహించేది లేదని మందకృష్ణకు చేతనైతే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో ఎస్సీ ఉద్యోగాల కోసం ఉద్యమం చెయ్యి మాల మాదిగలంతా వర్గీకరణ కోసం ఉద్యమిస్తుంటే ప్రభుత్వాలు మాత్రం చట్టపరంగా మనకు రావాల్సిన ఉద్యోగాలు రాకుండా చేస్తున్నారు అని వేణు విమర్శించారు ఈ కార్యక్రమంలో జిల్లా యువజన నాయకుడు కొప్పుల ఉపేందర్, కాశీమల్ల వెంకటేశ్వర్లు(మున్నా భాయ్ )పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ తో సామాజిక న్యాయానికి సరితూగిరాని మాల మేధావులు సమిష్టిగా ఐక్యతతో ఉందామనడానికి అర్హులు ఎలా అవుతారు

## -వంగూరి ఆనందరావు మాదిగ ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి

**ఖమ్మం రూరల్ , సూర్య మేజర్ న్యూస్ :-**

ఖమ్మం రూరల్ మండల పరిధిలోని చింతపల్లి గ్రామంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ గ్రామ సభ నిర్వహించడం జరిగినది. ఈ సభలో ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి వంగూరి ఆనందరావు మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడినారు ఈ సందర్భంగా ఆనందరావు మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ప్రధాన లక్ష్యం ఎస్సీ వర్గీకరణ అమల్లో భాగంగా ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 1994 జులై 7వ తేదీన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపధ్యక్షులు మందకృష్ణ మాదిగ గారు సామాజిక న్యాయ సిద్ధాంతానికి కట్టుబడి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఆనాటి నుండి ఈనాటి వరకు దేశంలో ఆయా రాష్ట్రాల్లో ఎస్సీ వర్గీకరణ అమలు కోసం మూడు దశాబ్దాలుగా పోరాడి ఈ భారత దేశ అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టు ద్వారా వర్గీకరణను చేసుకోవచ్చని ఒక స్పష్టమైన తీర్పును పొందినప్పటికీ ఈనాడు మాల మేధావులని చెప్పుకుంటున్న అనేకమంది మాల నాయకులు ప్రజాప్రతినిధులు ఏసీ వర్గీకరణ వద్దు ఐక్యతతో అందరూ ముందుకు కొనసాగుదామని మాట్లాడటంలో ఏమాత్రం అర్థం లేదని స్పష్టం చేసినారు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లోనూ భారతదేశ వ్యాప్తంగా కొనసాగిస్తున్న ఎస్సీ వర్గీకరణ అమలు పోరాటం సామాజిక న్యాయానికి సరి అయినదని సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు ప్రజాస్వామ్యవాదులు పార్టీలు కుల సంఘాలు ప్రజా సంఘాలు నూటికి నూరు శాతం గత మూడు దశాబ్దాలుగా సమర్ధించుకుంటూ ఇది త్వరగా జరగాలని నూటికి నూరు శాతం కోరుకుంటున్న సందర్భం ఉన్న ఈ పరిస్థితుల్లో నేడు మాల ప్రజాప్రతినిధులు గాని మాల మేధావులు గాని మేము దీనిని వ్యతిరేకిస్తున్నాము సుప్రీంకోర్టు తీర్పును కూడా బేకాత



రుచేస్తాం అని సామాజిక న్యాయ సూత్ర అమలుకు విరుద్ధంగా ప్రవర్తిస్తూ పైగ తిరిగి మాల మాదిగలు ఐక్యతతో ముందుకు వెళ్లామని చెప్పటం అంటే మాల మాదిగల్లోని అన్ని వర్గాల ప్రజల హక్కులను మేమే భుజిస్తామని చెప్పటం కాదా అని ప్రశ్నించారు ఎస్సీ వర్గీకరణ అమలను వ్యతిరేకిస్తూ మాల మేధావులు ఎన్ని ప్రయత్నాలు చేసినా సరే ఈ ధర్మ పోరాటంలో చివరకు విజయాన్ని వరించేది సామాజిక న్యాయమేనని అది అంబేద్కర్ ఆలోచన విధానానికి పదును పెడుతూ మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో నడుస్తున్న పోరాటం ఎస్సీ వర్గీకరణ జీవో అమలు సాధించటం ఖాయమని స్పష్టం చేసినారు ఈ సభలో మహాజన సోషలిస్ట్ పార్టీ ఖమ్మం రూరల్ మండలం ఇంచార్జ్ సిరిపురపు బొందయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీ అధ్యక్షులు సిరా నరేంద్ర మాదిగ గ్రామ కమిటీ గౌరవ పెద్దలు ఆరింపుల ఉపేందర్ మాదిగలక్ష్మీనారాయణ మాదిగ ఆరంపల రామయ్య మాదిగ ఉప్పలయ్య మాదిగ రామ్మూర్తి మాదిగ బుచ్చి రాములు మాదిగ గ్రామ కమిటీ నాయకులు ఆరంపల గణేష్ మాదిగ ఆరంపల ఉప్పలయ్య ఆరంపల నాగరాజు ప్రవీణ్ వినయ్ శ్రీకాంత్ శ్రీనివాస్ రవి తేజ భరత్ మాదిగ మహిళలు ఆరంపల అచ్చమ్మ మాదిగ ఆరంపల నాగమణి మాదిగ ఆరంపల ముత్తమ్మ మాదిగ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మల్లు నందిని పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు పండ్లు, నిత్యవసర సరుకులు పంపిణీ

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**





డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క పుట్టినరోజు వేడుకలను బుధ వారం ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సంద ర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కమిటీతో కలిసి పెద్ద ఎత్తున పాల్గొన్నారు .జిల్లా నాయకులు యరమల పూర్ణచంద్రారెడ్డి వితరణ తో ఎర్రుపాలెం కరుణ నివాసవృద్ధుల ఆశ్రమంలో కేక్ కట్ చేసి స్వీట్ పంపిణీ చేసి, వృద్ధులకు బియ్యం,నిత్యవసర సరుకులు,పండ్లను అందజేశారు. జమలాపురంలోని బాలాజీ భవన్ వృద్ధాశ్రమంలో యరమల పూర్ణ చంద్రారెడ్డి వితరణతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ కమిటీ నాయకులతో కలిసి ప్రారంభించారు . భీమవరంలో పేదలకు చీరలు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ ఐలూరి వేంకటేశ్వరరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బండారం నరసింహారావు శీలం శ్రీనివాసరెడ్డి ,పిసిసి సభ్యులు శీలం ప్రతాపరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనుమోలు వెంకట కృష్ణారావు, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు తల్లపురెడ్డి నాగిరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు గంటా తిరుపతమ్మ, జిల్లా మహిళా నాయకురాలు,శీలం ఉమామహేశ్వరి, వేమిరెడ్డి త్రివేణి, ఎస్.కె సల్మా,దేవరకొండ శిరీష,ఎర్రుపాలెం కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జానీ భాషా,నాయకులు గంటా వెంకటేశ్వరరావు,యన్నం పిచ్చిరెడ్డి,ఎస్కే సాబాషా, జి బాబురావు, వెంకట్ రెడ్డి, జనార్దన్, వెంకటేశ్వర్ రెడ్డి, రామిరెడ్డి,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ గా గెలుపొందిన అంజని

## -యూత్ కాంగ్రెస్ పార్టీ ఆశలకు అనుగుణంగా నడుస్తా

## -రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ జెర్రిపోతుల అంజని

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



రాష్ట్ర యూత్ కాంగ్రెస్ పార్టీ ఆశలకు అనుగుణంగా నడుస్తానని రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీగా గెలుపొందిన నేలకొండపల్లి గ్రామ నివాసి జర్రిపోతుల అంజని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీగా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞత ధన్యవాదాలు తెలియజేశారు.నా గెలుపుకు సహకరించి సాయం చేసిన నాయకులను కార్యకర్తలను అభిమానులను ఎన్నడూ మరవనని అన్నారు. మొన్నటి వరకు ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా కొనసాగిన నన్ను రాష్ట్ర జనరల్ సెక్రటరీగా ఎన్నుకోవడం ఆనందం కలిగించిందని అన్నారు.నా గెలుపుకు సహకరించిన నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు కృతజ్ఞత ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ కట్టుబాట్లకు,యువజన కాంగ్రెస్ పార్టీ ఆలోచన విధానానికి కట్టుబడి పని చేస్తానని చెప్పారు.


# ఇ.ఎస్.ఐ. డిస్పెన్సరీ కమ్ బ్రాంచ్ ఆఫీస్ ను ప్రారంభించిన తెలంగాణ ఇ.ఎస్.ఐ. ప్రాంతీయ డైరెక్టర్ గౌమింతంగ్ గాంగ్టే



**ఖమ్మం (సూర్య బ్యూరో):** ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇ.ఎస్.ఐ. కవరేజి కార్మికుల సౌకర్యార్థం ఖమ్మం వెజిటబుల్ మార్కెట్ రోడ్ లోని రాపర్తినగర్ ప్రాంతంలో గల బిఎస్ఎన్ఎల్ భవన ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఇ.ఎస్.ఐ. డిస్పెన్సరీ కమ్ బ్రాంచ్ కార్యాలయాన్ని తెలంగాణ ఇ.ఎస్.ఐ. ప్రాంతీయ డైరెక్టర్ గౌమింతంగ్ గాంగ్టే బుధవారం ప్రారంభించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్మికులు వైద్య, అనారోగ్య, ప్రసూతి, వృత్తిపరమైన ప్రమాదాలు, శాశ్వత వైకల్యం, డిపెండెంట్ ప్రయోజనాలు పొందవచ్చని ప్రాంతీయ డైరెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎన్ఎల్ డిజిఎం డి. శ్రీనివాసరావు, ఇ.ఎస్.ఐ. డిప్యూటీ డైరెక్టర్లు మహేష్ నాదల, మారేంరెడ్డి వినయ్, వేద ప్రకాష్, సూపరింటెండెంట్ డి. రఘునాథ, బ్రాంచ్ మేనేజర్ జి. సాయి కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# స్నేహితుడు కుటుంబం కు రూ. 40 వేల ఆర్థిక సహాయం

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



స్నేహితుడు ఆకాల మరణం ను పూర్వ విద్యార్థులు తట్టుకోలే కపోయారు... ఆ కుటుంబం కు అండగా నిలవాలని స్నేహితులు నడుం బిగించారు.ఆర్థిక సహాయం చేశారు.నేలకొండపల్లి మండల కేంద్రంకు చెందిన 2007 పదో తరగతి బ్యాచ్ కు చెందిన కె.నరేష్ ఇటీవల మృతి చెందాడు. స్నేహితులు.పూర్వ విద్యార్థులు ఆ కుటుంబం కు అండగా ఉండేందుకు స్పందించారు. మొత్తం రూ. 40 వేల వరకు నగదు ను వసూలు చేశారు. బుధవారం మృతుడు పిల్లల పేర్లు మీద ఫిక్సిడ్ డిపాజిట్ చేశారు.తమ మధ్య స్నేహితుడు లేకపోవటం చాలా బాధకరమని పేర్కొన్నారు. అండగా ఉంటామని పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 6న జాబ్ మేళా నిర్వహణ

### – జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం అయిన మెడ్ ప్లస్ మెడికల్ షాప్, హైదరాబాద్ నందు ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల 6న శుక్రవారం ఉదయం 10.00 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.మెడ్ ప్లస్ మెడికల్ షాపులో ఫార్మసిస్ట్ (40) ఉద్యోగ ఖాళీలు, సి.ఎస్.ఏ. (50) ఖాళీలు, జూనియర్ అసిస్టెంట్ (100) ఖాళీలు, ఆడిట్ అసిస్టెంట్ (30) ఖాళీలలో ఉద్యోగాలు భర్తీ చేయుటకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంపిక కాబడిన వారికి 12 వేల నుండి 25 వేల రూపాయల వరకు వేతనం, ఉచిత వసతి, సేల్స్ ఇన్సెంటివ్స్ ఉంటాయని, 18 నుండి 30 సంవత్సరాల వయస్సు గల డిప్లొమా ఫార్మసీ, బ్యాచిలర్ ఫార్మసీ, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ అర్హత గల జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులు విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని, మరిన్ని వివరాలకు 9346991009 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## టీ.పీ.సీ.సీ(TPCC) మీడియా &కమ్యూనికేషన్ ఖమ్మం జిల్లా కన్వీనర్ గా షేక్. యాసిన్ నియామకం



**ఖమ్మం (సూర్య బ్యూరో):** బుధవారం నాడు టీపీసీసీ మీడియా &కమ్యూనికేషన్ ఖమ్మం జిల్లా కన్వీనర్ గా షేక్. యాసిన్ నియామకం లితనని నియమించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు కి టిపిసిసి రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి, మంత్రులు తుమ్మల నాగేశ్వరావు కి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి మరియు టీపీసీసీ మీడియా &కమ్యూనికేషన్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి కి మీడియా అండ్ కమ్యూనికేషన్ రాష్ట్ర కన్వీనర్ గీత కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు

## తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో చేనేత కార్మికులకు ఘనంగా సన్మానం




**ఖమ్మం (సూర్య బ్యూరో):** తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలను పురస్కరించుకొని చేనేత కార్మికులతో ఘనంగా స్థానిక పటేల్ స్టేడియం నందు నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి తెలంగాణ పద్మశాలి సంఘ రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి హాజరయ్యారు . ఆయన చేతుల మీదుగా చేనేత కార్మికులను సన్మానించినారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాల నిండిన చేనేత కార్మికులకు ప్రమాదవశాత్తు మరణించిన వారికి 5 లక్షల బీమా వర్తిస్తుందని తెలియజేశారు . ఈ కార్యక్రమాన్ని శ్రీ విజయలక్ష్మి ఏడి ధ్వర్యంలో నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి సొసైటీ చైర్మన్ కుసుమ హనుమంతరావు , ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘ ప్రధాన కార్యదర్శి చిలకమర్రి శ్రీనివాస్ బాబు , ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు పెండెం జనార్దన్ , బండారు శీను , రిటైర్డ్ ఉద్యోగ విభాగ ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి కొండలరావు , యువజన విభాగ అధ్యక్షులు పులిపాటి సంపత్ కుమార్ , గూడూరు శ్రీను , సమల కోటేశ్వరరావు , పారుపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు .

## వైభవంగా అయ్యప్పల ఇరుముడి కార్యక్రమం

### –అన్న ప్రసాద వితరణ చేసిన దయానంద్



**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:–**
మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో గల హరిహర సుత అయ్యప్ప దేవాలయంలో వైభవంగా అయ్యప్ప మాలధారణ ఇరుముడి కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు మట్టా దయానంద్ పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్త అన్నెం కోటారెడ్డి వేదమంత్రాల నడుమ పూర్ణకుంభంతో దయానందుకు స్వాగతం పలికారు.దయనంద్ మణికంఠ అయ్యప్ప స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇరుముడి మహొత్సవ కార్యక్రమములో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి దయానంద్ మాట్లాడుతూ.. 41 రోజులు కటోర దీక్షతో పూజలు నిర్వహించి శబరికి బయల్దేరిన స్వాములకు వారి రాకపోకల యందు అయ్యప్ప స్వామి తోడుగా ఉండాలని, స్వామి దయ,కృపతో ఏటువంటి ఆటంకాలు లేకుండా దర్శన భాగ్యం లభించాలని



భగవంతుని ప్రార్థించారు.అందరూ కూడా ప్రయాణంలో ఆ మణికంఠ నామము, భజనలతో స్మరించుకుంటు వెళ్లాలని ఆయన తెలిపారు.అనంతరం స్వాములు,గ్రామస్తుల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని దయానంద ప్రారంభించాడు.ఈ కార్యక్రమములో ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు భక్తులు ఉన్నారు.

## ప్రయాణికుల సంఖ్యఅనుగొనంగా బస్సు పెంచాలని ధర్నా

### –సిపిఐ (ఎం ఎల్) మాస్ లైన్

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
మహిళలకు ఉచిత ప్రయాణం పేరిట ప్రభుత్వం ప్రకటించిన పథకము నీరుగారి పోతుందని సరైన బస్సులు లేకపోవడం కారణంగా మహిళలు విద్యార్థినిలు నిరుద్యోగులు ఆ పథకాన్ని సరిగా వినియోగించుకునే పరిస్థితి లేదని ప్రయాణికుల సంఖ్య కనుగుణంగా బస్సులు పెంచాలని,రద్దయిన గ్రామీణ రూటులో బస్సులో పునరుద్ధరించాలని, కాలం చెల్లిన బస్సులోను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో ఖమ్మం బస్ డిపో ముందు బుధవారం నాడు ధర్నా నిర్వహించడం జరిగింది ఈ ధర్నాను ఉద్దేశించి సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాలం చెల్లిన బస్సులతో ప్రయాణికులు అనే అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని గ్రామీణ ప్రాంతాల నుంచి విద్య ఉపాధి హాస్పిటల్స్ వచ్చేందుకు సరైనటువంటి బస్సు సర్వీసులు లేవని వారుఆవేదన వ్యక్తం చేశారు.ఫ్రీ టికెట్ మహిళా లపై కండక్టర్లు దురుసు ప్రవర్తన కూడా అక్కడక్కడ జరుగుతున్నాయాన్నే వీటన్నిటిని నిరోధించలని ఆయన



కోరారు బస్సుల సంఖ్య పెరగకపోవడం వల్ల ఓవర్ లోడ్ అవుతుందని దీని కారణంగా స్టేజీలలో బస్సులు ఆపడానికి వీలు కావడం లేదని తక్షణమే అధిక బస్సులు కొనుగోలు చేసి ప్రజా రవాణాన్ని మెరుగు చేయాలని డిమాండ్ చేశారు.ఆర్టీసీలో ఖాళీగా ఉన్న డ్రైవర్ కండక్టర్ తదితర పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని కోరారు.సూపర్ లగ్జరీలు కూడా వర్షం వస్తే కారుతున్నాయి చలిగాలు లోనికి ప్రవేశిస్తున్నాయని ఆయన విమర్శించారు.ప్రయాణికుల సౌకర్యార్థం రద్దయిన అన్ని రూట్లలో బస్సులు నడపాలని ఆయన పిలుపునిచ్చారు ఈ సమస్యల పరిష్కారానికి ఈనెల తొమ్మిదో తారీఖు నాడు బస్సు భవనం ముట్టడి కార్యక్రమాన్ని కూడా జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్ర మంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల వెంకటేశ్వర్లు రామయ్య ఆవుల అశోక్ బందెల వెంకయ్య శిరోమణి మంగతాయ్ ఝాన్సీ శోభ కే శ్రీను హనుమంతరావుకి కే లక్ష్మణ్ పిడిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆజాద్ వెంకటేష్ సత్తార్ మియా భరత్ లక్ష్మీనారాయణ లక్ష్మణ్ నరసన్న చైతన్య శంకర్ రాము జాస్మిన్ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా

**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్**




ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కారం చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది.సమస్యలు పరిష్కారం చేయకపోతే పోరుబాట తప్పదు.సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ %జ×ుఖ% ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా.తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం రూ.18,000/–లు ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా, రిటైర్మెంట్ బెనిఫిట్స్ తదితర సమస్యలు పరిష్కరించాలని వీటితో పాటు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు వేతనాలు పెంచుతామని హామీనిచ్చింది. హామీలను అమలు చేయాలని కోరుతూ తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆశ వర్కర్లు ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు తుమ్మ విష్ణువర్ధన్ మాట్లాడుతూ 2023 సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 9 వరకు రాష్ట్రవ్యాప్తంగా 15 రోజులు ఆశా వర్కర్లు నిరవధిక సమ్మె చేశారని సమ్మె సందర్భంగా ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఐఏఎస్ ఆఫీసర్ ఆధ్వర్యంలో కమిటీ వేస్తామని వేసిన కమిటీ ఆశాల సమస్యలను పరిశీలించి ప్రభుత్వానికి తగిన ప్రతిపాదనలు పంపే విధంగా చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. ఈ కమిటీ ఆశాల డిమాండ్స్ అన్నింటినీ పరిగణలోకి తీసుకుంటుందని, యూనియన్ ప్రతినిధులతో ముఖాముఖి చర్చలు కూడా జరుపుతామని, అన్ని అంశాలు అధ్యయనం చేసి ప్రభుత్వానికి ఆశా వర్కర్ల సమస్యలపైన నివేదికను అందజేస్తామని తెలియజేశారు. వీటితోపాటు పెండింగ్ పిఆర్సి ఎరియర్స్, కరోనా రిస్క్ అలవెన్స్ ఇచ్చే విధంగా చూస్తామని, సమ్మె కాలం వేతనాలు చెల్లిస్తామని, ఇతర పెండింగ్ బిల్లులు కూడా చెల్లిస్తామని హామీనిచ్చారు. డైరెక్టర్ గారి హామీ ప్రకారం అక్టోబర్ 9న ఆశా వర్కర్లు నిరవధిక సమ్మెను విరమించారు. వీటితో పాటు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు వేతనాలు పెంచుతామని హామీనిచ్చింది. 2024 ఫిబ్రవరి 9న ఆరోగ్య శాఖ కమీషనర్ ఆఫీస్ ముందు జరిగిన ఆశాల ధర్నా, చర్చల సందర్భంగా కమీషనర్ గారు స్పందిస్తూ రూ.50 లక్షల ఇన్సూరెన్స్ ఇస్తామని, మట్టి ఖర్చులు రూ.50 వేలు ఇస్తామని, రిజిస్టర్స్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తామని నిర్ధిష్టమైన హామీలు ఇచ్చారు.పై అంశాల్లో ఒక్క సమ్మెకాలం వేతనాలు మాత్రమే ప్రభత్వం చెల్లించింది. ఇతర సమస్యలు నేటికీ పరిష్కారం చేయలేదు. ఈ సమస్యలు పరిష్కారం చేయాలని అసెంబ్లీ ఎన్నికల నాటి నుండి ఇప్పటివరకు అనేకసార్లు ఆరోగ్య శాఖామంత్రి, ఆరోగ్య శాఖ రాష్ట్ర అధికారులకు అనేక విజ్ఞప్తులు తెలియజేశామని రాష్ట్రవ్యాప్తంగా అనేక ఆందోళనా–పోరాటాలు నిర్వహించాము. అయినా మా సమస్యలు నేటికీ పరిష్కారం కాలేదు. దీనివల్ల రాష్ట్రవ్యాప్తంగా ఆశా వర్కర్లు తీవ్రంగా నష్టపోతున్నారని వారు పేర్కొన్నారు. ఖమ్మం డిఎం%డ% హెచ్ ఓ ఆశా కార్యకర్తలతో మాట్లాడి సమస్యలను వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పెరుమాళ్లపల్లి మోహన్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు పి.రమ్య,యూనియన్ జిల్లా అధ్యక్షులు జై మంగమ్మ,జిల్లానాయకులు నాగమణి,రాణి,రాధా,కళ్యాణి,జ్యోతి, కమల, విజయ తదితరులు పాల్గొన్నారు.